


మా కలం - సామాన్యుడి బలం

# నంది

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

పత్రిక

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 49 | బుధవారం 18 - 02 -2026 | పేజీలు : 12 | వెల-3


## కోవూరు సమస్యలు పరిష్కరించండి

సిఎం చంద్రబాబును కోరిన వేమిరెడ్డి దంపతులు



2లో

## కూటమి నేతలు కల్తీ రాజకీయాలు మానాలి

### మాజీ ఎంపి వంగాగీత డిమాండ్

కూటమి నేతలు కల్తీ రాజకీయాలు చేస్తే సహించేది లేదని పిఠాపురం వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ వంగా గీత హెచ్చరించారు . మహా శివరాత్రి సందర్భంగా పిఠాపురం పాదగయ సాక్షిగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తిరుమల పవిత్రతను రోడ్డెక్కించారని ధ్వజమెత్తారు.



2లో

## అధికారుల తీరుపై రేవంత్ అసంతృప్తి..

పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖపై రేవంత్ సమీక్ష

కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచి ఫీల్డ్‌లో ఉండాలని ఆదేశం

అడ్వర్టైజింగ్ బోర్డుల నియంత్రణపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచన



2లో

## పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి..

### 11 మంది సైనికుల మృతి

పాకిస్థాన్‌లో భద్రతా సిబ్బంది లక్ష్యంగా ఆత్మాహుతి దాడి

ఖైబర్ పఖ్తుంఖ్వాలో జరిగిన ఘటనలో 11 మంది సైనికులు మృతి

పేలుడు ధాటికి చెక్‌పోస్ట్ ధ్వంసం.. ఒక చిన్నారి కూడా మరణం

2లో



## విశాఖలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలికిన గవర్నర్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



విశాఖపట్నం చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష-2026లో ముఖ్య అతిథిగా హాజరు

నగరంలో కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు

మిలన్ పరేడ్‌తో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న రాష్ట్రపతి

2లో

# కాంగ్రెస్‌లో జోష్..!



2లో

- వరుస ఎన్నికల్లో విజయంతో పార్టీ కేడర్‌లో ఉత్సాహం
- పట్టణాల్లోనూ గతంలో లేనంతగా సత్తా చాటిన అభ్యర్థులు
- బీఆర్ఎస్‌లోనూ ఉత్సాహం, 'అసెంబ్లీ'పై పెరుగుతున్న ధీమా
- పుంజుకున్న కమలం... ఓట్లు, సీట్లు పెరగడంతో సంతోషం
- లోపాలను సరిదిద్దుకుంటే భవిష్యత్ ఉంటుందనే హెచ్చరిక

ఉమ్మడి పాలమూరు జిల్లాలో మునిసిపాలిటీ ఎన్నికల సంరంభం ముగిసింది. కార్పొరేషన్ సహా, 18 మునిసిపాలిటీలకు ఎన్నికలు జరిగాయి. కార్పొరేషన్ పీఠంతో పాటు 14 మునిసిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకున్న విషయం తెలిసిందే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న అలంపూర్ నియోజకవర్గంలోని రెండు మునిసిపాలిటీల్లో గులాబీ గుబాళించగా.. ఎంపీ డీకే అరుణ పుట్టిన ప్రాంతమైన నారాయణపేటలో కమలం వికసించింది. దీంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నిండింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత నుంచి ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే పడవ అని ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ ఆరోపణలు చేసుకుంటూ వస్తున్నాయి. ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని విమర్శిస్తున్నాయి. అయితే వరుస ఎన్నికల్లో గెలుపు ద్వారా కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో వ్యతిరేకత లేదని, బలం ఉందని ఆ పార్టీ శ్రేణులు ఇప్పుడు కౌంటర్ చేస్తున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు ఏ ఎన్నిక నిర్వహించినా, విజయం సాధిస్తుందని సవాల్ చేస్తున్నాయి. పరిషత్ ఎన్నికల్లోనూ తమ పార్టీ సత్తా చాటుతుందని, అదే ధీమాతో మూడేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లోనూ విజయ దుందుభి మోగిస్తామని స్పష్టం చేస్తున్నాయి. వాస్తవానికి ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో అనేక విభేదాలు ఉన్నాయి.

## వైసీపీ నేతల్లారా.. సిగ్గుపడండి..!



### మండలిలో అచ్చెన్నాయుడు ఫైర్

తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో వైసీపీ నేతలపై ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ.. లడ్డూలో కల్తీ జరిగిందని నాటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డే స్వయంగా ఒప్పుకున్నాక కూడా, వైసీపీ నేతలు సిగ్గులేకుండా ఎదురుదాడి చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. “తప్పు ఒప్పుకున్నాక కూడా బుకాయిస్తారా? వైసీపీ నేతల్లారా సిగ్గుపడండి“ అని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. కోట్ల మంది హిందువుల మనోభావాలను దెబ్బతీసి, పవిత్ర ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వైసీపీకి ధర్మం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు.

లడ్డూ కల్తీని నాటి టీటీడీ చైర్మనే ఒప్పుకున్నారన్న అచ్చెన్న

వైసీపీ నేతలు సిగ్గులేకుండా ఎదురుదాడి చేస్తున్నారని విమర్శ

హెరిటేజ్‌పై ఆరోపణలకు దమ్ముంటే సభలో ఆధారాలు చూపాలని సవాల్

జగన్ డిక్లరేషన్ ఇవ్వకపోవడాన్ని ప్రశ్నించిన మంత్రి

తప్పు చేసిన వారు శిక్ష అనుభవిస్తారని హెచ్చరిక

2లో

## తెలంగాణ భవన్‌లో కెసిఆర్ జన్మదిన వేడుకలు



72 కిలోల కేక్ కట్ చేసిన పార్టీ నేతలు

తెలంగాణ ఉద్యమ నేపథ్య పాటలు, డాక్యుమెంటరీ విడుదల

కెసిఆర్ మళ్లీ సిఎం అవుతారన్న మాజీమంత్రి తలసాని

ముమ్మాటికీ కెసిఆర్ మాత్రమే తెలంగాణ జాతిపిత అన్న కెటిఆర్

2లో

## రాజకీయాల్లో ఉండాలా..వద్దా

2లో

తొర్రూర్ మున్సిపాలిటీని బీఆర్ఎస్ కోల్పోవడంతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కన్నీళ్లు పెట్టుకున్నారు. తొర్రూర్ మున్సిపల్ ఎన్నికల ఉద్రిక్తత నేపథ్యంలో దయాకర్ రావును నర్సింహుల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ..



## మున్సిపల్ చైర్మన్ల ఎన్నికలో అక్రమాలు

ఎన్నికల సంఘానికి బిఆర్ఎస్ ఫిర్యాదు



2లో



## - గ్రూపు విభేదాలే కొంపముంచాయి

# నైరాశ్యంలో కాంగ్రెస్ శ్రేణులు

2లో

ఆసిఫాబాద్ మున్సిపల్ పీఠాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకోవడంతో పాటు చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను దక్కించుకోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు నైరాశ్యంలో ఉన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పీఠాన్ని దక్కించుకోకపోవడంతో ఈ అంశంపై విస్తృత చర్చ జరుగుతోంది. కాంగ్రెస్‌లో నెలకొన్న గ్రూపు విభేదాలే వారి కొంప ముంచాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎవరికి వారే గ్రూపులుగా వార్డుల్లో అభ్యర్థులను బరిలో దించడంతో పార్టీకి అనుకూలమైన సీట్లు చేజిక్కించుకోలేదని అభిప్రాయాలు వ్యకమవుతున్నాయి.

## శివుడి ప్రసాదంగా మాదకద్రవ్యాలు..



2లో

శివుడికి గంజాయితో నైవేద్యం పెడుతూ రీల్ చేసిన యువకులు

సోషల్ మీడియాలో వీడియో వైరల్ కావడంతో తీవ్ర ఆగ్రహం

స్పందించిన సీపీ సజ్జనార్, కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

రంగంలోకి దిగిన పోలీసులు

ముగ్గురు యువకుల అరెస్ట్

మహాశివరాత్రి పర్వదినాన శివుడికి మాదకద్రవ్యాలను నైవేద్యంగా పెడుతున్నట్లు చిత్రీకరించి, సోషల్ మీడియాలో రీల్ చేసిన

## ఐఏఎస్ శ్రీలక్ష్మికి భారీ షాక్ ఇచ్చిన సుప్రీం



ఓఎంసీ కేసులో విచారణకు గ్రీన్ సిగ్నల్!

2లో

డిశ్చార్జ్ పిటిషన్‌ను తోసిపుచ్చిన కోర్టు

పొరపాటును సవరిస్తున్నామంటూ కోర్టు వ్యాఖ్య

# తెలంగాణ భవన్‌లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ , యువ నాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అతిథులుగా హాజరయ్యారు.కేసీఆర్ 72 వ జన్మదినాన్ని పురస్కరించుకుని 72 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణ ఉద్యమం నేపథ్యంతో రూపొందించిన పాటలు, డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి గా కేసీఆర్‌చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ దక్కుతుందని పేర్కొన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రచారం చేయలేదని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించిన, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడిన చెప్పుకోదగ్గ ఫలితాలు కాంగ్రెస్ పార్టీ సాధించలేదని విమర్శించారు. మూడేళ్ళ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, తెలంగాణ భవన్ ఇంచార్జి రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమ కారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత అని అడిగిన సన్నాసికి ఇవన్నీ చెప్తా ఉన్నా. తెలంగాణలో రెండే జాతులు ఉన్నాయి. ఒకటి తెలంగాణ వాదుల జాతి, రెండవది తెలంగాణ ద్రోహుల జాతి. మాది ఫైటెర్ల జాతి, మీది ట్రెయిటర్ల (ద్రోహుల) జాతి. మాది కేసీఆర్ లాంటి ÷టైర్ల జాతి, నీది మరి ట్రెయిటర్ల జాతి'గుర్తుపెట్టుకో.. కేసీఆర్ ఎన్నడూ చెప్పుకోలేదు నేను జాతిపితనని. ప్రజలు పిలుచుకున్నారు. ఎవరైతే స్వాతంత్ర్యం తెచ్చిండో తమ జాతికి, ఆయనను జాతిపితగా ప్రజలు పిలుచుకుంటున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు.

పెద్దమనిషి, మా తెలంగాణకు బాపు లాంటి పెద్దమనిషి కాబట్టే ఇవాళ మేము గర్వంగా చెప్తున్నాం సర్వసాధారణంగా ఏ తండ్రి అయినా ఆ కొడుకుకు, ఆ పిల్లలకు హీరోగా ఉంటారు. కానీ నా తండ్రి ఇవాళ తెలంగాణకు హీరో, అది తెలంగాణ జాతికి మొత్తానికి హీరో. ఇది వాస్తవం. కొంతమంది మాట్లాడుతున్నారు ఆనవాళ్లు చెరిపేస్తామని. కేసీఆర్ జన్మదిన సందర్భంగా నేను చెప్తా ఉన్నా తెలంగాణనే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! తెలంగాణ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! దాన్ని ఎట్లా చెరిపేస్తావురా సన్నాసి..? నువ్వు మమ్మల్ని ఎన్ని తిట్టినా, ఎన్ని బూతులు మాట్లాడినా ఒకటి మాత్రం వాస్తవం.. ఆయన ఒక శిఖరం, నువ్వు ఒక శునకం. నీ స్థాయి గదే, నీ బతుకు గదే. అందుకే నీకంటే ఇవాళ తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు తెలుసనన్నారు.

## ఎన్నికల సంఘానికి బిఆర్ఎస్ ఫిర్యాదు

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దౌర్జన్యాలపై మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు, కౌన్సిలర్ల దౌర్జన్యం, ఇబ్రహీం పట్నం ఎన్నిక స్టే అంశం పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..116 మున్సిపాలిటీ ,7 కార్పొరేషన్లలో ఎన్నికలు జరిగాయి. విచ్చలవిడిగా డబ్బు పంపిణీ చేసి, దాడులు చేశారని మండిపడ్డారు. ఎన్నికలు సజావుగా జరగలేదు. ఇవాళ చైర్మన్ ఎన్నికలో సైతం దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. జనగామలో మహిళా కౌన్సిలర్ చేయి పట్టి లాగారు. వాళ్లకు అనుకూలంగా ఉంటే అనౌన్స్ చేస్తున్నారు. లేదంటే దాడులు, వాయిదాలు వేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సంఘం పనితీరు నామ్ కే వాస్తేగా ఉంది. ఇబ్రహీంపట్నంలో ఎన్నిక అయ్యాక కోర్టు స్టే అని ఆపారు. దీనిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. 30 మున్సిపాలిటీ లో హంగ్ వచ్చినా ఇష్టానుసారంగా ప్రవర్తించారు. పోలీసులను ఉపయోగించి వాళ్లకు అనుకూలంగా ఓట్లు వేయించుకున్నారని ఆరోపించారు. గవర్నమెంట్ సంస్థలాగా ఎన్నికల సంఘం మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్‌లో జోష్..!

ఈ విభేదాల వల్లనే అనేక మునిసిపాలిటీల్లో అభ్యర్థులను మార్చడం, డమ్మీ అభ్యర్థులకు టిక్కెట్లు ఇవ్వడంతో చాలామంది ఓటమి చెందారు. పకడ్బందీగా టిక్కెట్ల కేటాయింపు జరిగి ఉంటే మరిన్ని వార్డులు దక్కేవని ఆ పార్టీలోని కొందరు ముఖ్య నాయకులు అభిప్రాయపడుతున్నారు.

**కీలెరిగి వాత** ఉమ్మడి పాలమూరు జిల్లా ఓటరు ప్రతీసారి భిన్నంగా ఆలోచిస్తారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా అటువైపు మొగ్గు చూపినప్పటికీ అవసరమైనప్పుడు కీలెరిగి వాతపెట్టడం అలవాటు.. ఆయా పార్టీల నాయకత్వానికి ఒంటెత్తు పోకడ ఎక్కువైప్పుడు.. కేడర్‌ను లెక్క చేయనప్పుడు.. తనకు తానే గొప్ప అనుకున్నప్పుడు.. ప్రజలను చిన్నచూపు చూసినప్పుడు ఓట్ల రూపంలో వాత పెడతారు. అలా వాత పెడుతున్నారనే విషయం గ్రహించిన నేతలు తమ పద్ధతి మార్చుకుంటారు.. గ్రహించలేని వారు ప్రతీ ఎన్నికలోనూ అదే దుందుడుకు స్వభావంతో చేదు ఫలితాలను అనుభవిస్తారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి విజయం అనుకూలంగా కనిపిస్తున్నప్పటికీ.. చాలాచోట్ల ఏకపక్షంగా గెలుపును అందివ్వలేదు. కార్పొరేషన్ సహా అయిదు మునిసిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. ఒక మునిసిపాలిటీని బీఆర్ఎస్ ఏకపక్షంగా గెలవగా.. ప్రజలతో నిత్యం ఉండి.. దగ్గరగా వారి సమస్యలు పరిశీలిస్తుండే వారికి ఎలాంటి విజయం దక్కుతుందో ఏఐఎఫ్‌బీ నుంచి అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులను ఓడించిన వడ్డేపల్లి శ్రీనివాసులు విజయం నిదర్శనంగా చెప్పవచ్చు. ఇక్కడ అసెంబ్లీ ఫలితాలే రిపీట్ అయ్యాయి. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే ఉండి మూడు మునిసిపాలిటీల్లో రెండు దక్కించుకోగా.. ఒక్క మునిసిపాలిటీని కూడా కాంగ్రెస్ దక్కించుకోలేకపోయింది. ఎక్కడ కేడర్‌కు ప్రజలకు దూరం అవుతున్నారు... ఏఏ పనులు హామీ ఇచ్చి చేయలేదు... తమ వద్దకు వివిధ వినతులతో వచ్చిన వారికి ఎంత సమయం కేటాయిస్తున్నాం.. నియోజకవర్గంలో హాజరు శాతం ఎంత ఉంటుంది అనే విషయాలను చాలా బాగా ఓటర్లు గమనిస్తున్నారని చెప్పవచ్చు. అందుకే ఎక్కడా ఏకపక్ష విజయాన్ని అందించలేదు. కేవలం కోస్గి మునిసిపాలిటీ మాత్రమే క్లీన్ స్వీప్ అయ్యింది. మంత్రులిద్దరూ 100 శాతం మునిసిపాలిటీలను కైవసం చేసుకోగా, దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి కూడా తమ మునిసిపాలిటీలను కైవసం చేసుకోవడంలో కీలకపాత్ర పోషించారు.

**పుంజుకున్న ఇతర పార్టీలు** సాధారణంగానే స్థానిక సంస్థల ఎన్నికలు అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. సీట్ల సంఖ్యలో పెద్దగా తేడా తెలియకపోయినప్పటికీ ఓట్ల శాతంలో మాత్రం తేడాను కచ్చితంగా గమనించవచ్చు. ఉదాహరణకు పాలమూరు కార్పొరేషన్‌ను తీసుకుంటే.. కాంగ్రెస్‌కు 35.54 శాతం ఓట్లు రాగా.. బీఆర్ఎస్‌కు 26.64 శాతం ఓట్లు, బీజేపీకి 17.95 శాతం, ఇతర పార్టీలు, స్వతంత్రులకు కలిపి 19.86 శాతం ఓట్లు వచ్చాయి. ప్రధాన ప్రతిపక్షానికి అధికార పార్టీ సీట్ల పరంగా చూసుకుంటే సగం బలం తక్కువగా ఉండగా.. ఓట్ల శాతం చూసుకుంటే కేవలం 9.30 శాతం మాత్రమే అధికార పార్టీకి ఎక్కువ ఓట్లు పడ్డాయి. గతంతో పోల్చితే బీఆర్ఎస్ చాలా పుంజుకుందని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో ఆ శ్రేణుల్లో కూడా సంబరం నెలకొంది. అసెంబ్లీ ఎన్నికల నాటికి మరింత పుంజుకుని అధికారంలోకి వస్తామని నాయకత్వం ధీమా వ్యక్తం చేస్తోంది. ఇక బీజేపీ కూడా ఉమ్మడి జిల్లాలో ఒక మునిసిపాలిటీని దక్కించుకోగా.. అన్నింటిలో ప్రభావం చూపింది. అలంపూర్, అయిజ, వడ్డేపల్లి, కోస్గి, నాగర్‌కర్నూలు, కొల్లాపూర్, కొత్తకోట మినహా అన్నిచోట్ల ఖాతా తెరిచింది. గతంలో కంటే ఓటు బ్యాంకును కూడా పెంచుకుంది. ఒకవేళ 2029లో జమిలి ఎన్నికలు జరిగితే మోదీ చరిష్మా, పెరుగుతున్న ఓటు బ్యాంకుతో అధికారంలోకి వస్తామని బీజేపీ శ్రేణులు చెబుతున్నాయి.

## క్యాతన్‌పల్లిలో స్వల్ప ఉద్రిక్తత

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లిలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలో ఉద్రిక్తత నెలకొంది. క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయానికి బీఆర్ఎస్, సీపీఐ అభ్యర్థులు భారీ బందోబస్తుతో చేరుకున్నారు. ఎంపీ వంశీకృష్ణ, మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి కాంగ్రెస్ అభ్యర్థులు వచ్చారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. అది కాస్త ముదరడంతో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు లాఠీ చార్జి చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో పలువురు స్వల్పంగా గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయానికి బిఆర్ఎస్, సిపిఐ అభ్యర్థులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఎంపి వంశీకృష్ణ, మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి కాంగ్రెస్ అభ్యర్థులు వచ్చారు. ఈ క్రమంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. ఘర్షణ రాజుకొని ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు లాఠీ చార్జి చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో పలువురు స్వల్పంగా గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బిఆర్ఎస్ కౌన్సిలర్లను చైర్మన్ ఎన్నికలో పాల్గొననివ్వకుండా పోలీసులు అక్రమ కేసులు పెట్టి అడ్డుకున్నారు. చైర్మన్, వైఎస్ చైర్మన్ ఎన్నికలో పాల్గొనేందుకు వెళుతున్న క్యాతనపల్లి మున్సిపాలిటీ 21వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ స్వర్ణలతను మంగళవారం పోలీసులు అడ్డుకున్నారు.

## గ్రామపంచాయతీల నిర్వహణకు 500 కోట్ల నిధులు మంజూరు

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.





**ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17,(నంది పత్రిక ):** గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని,గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకంగా ఉంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళవారం ములుగు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నూతనంగా ఎన్నికైనములుగు,వెంకటాపూర్,మల్లంపల్లి,గోవిందరావుపేట 4 మండలాల సర్పంచ్ లకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమ ప్రారంభానికి మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో ఏర్పాటు చేసిన వర్మీ కంపోస్ట్ తయారీ ,తడి చెత్త పొడి చెత్త నిర్వహణ స్టాల్ లను మంత్రి పరిశీలించారు.అనంతరం ములుగు,మల్లంపల్లి మండలకు చెందిన 75 మంది లబ్ధిదారులకు మంత్రి సీతక్క కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారుఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సర్పంచుల పాత్ర కీలకంగా ఉంటుందని, నూతనంగా ఎన్నికైన సర్పంచులకు పంచాయతీ రాజ్ చట్టం పై తప్పనిసరిగా అవగాహన ఉండాలని, పాలకులుగా ఉంటూ సేవకులుగా ప్రజలకు సేవ చేయాలని అన్నారు. గ్రామాల లో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులకు అందరికీ ఉపయోగపడే పనులకు ఖర్చు చేయాలని,గ్రామ అభివృద్ధి పై పాలక మండలి ఆధ్వర్యం లో గ్రామ సభలు నిర్వహించాలని, ఉపాధి హామీ పథకం లో కార్మికుల సంఖ్య పెంచేలా చూడాలని అన్నారు.సుమారు 500 కోట్ల రూపాయల నిధులను గ్రామ పంచాయతీ లకు అందించడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలకు ఎలాంటి మౌలిక వసతులు కల్పించాలి అనే అంశాల పై ప్రత్యేక బృందాలతో సర్వే నిర్వహించడం జరుగుతుందని, సర్పంచులకు మరిన్ని అదనపు బాధ్యతలు కల్పించి బాల్యవివాహాల నిర్మూలన, గ్రామాలలోని అత్యంత పేదరిక లో ఉన్న వారిని గుర్తించడం,మహిళ సంఘాలను ప్రోత్సహించడం, అభివృద్ధి పై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని అన్నారు.శిక్షణ తరగతులకు విచ్చేసిన నూతన సర్పంచులకు పంచాయతీ రాజ్ చట్టంగూర్చి,అదేవిధంగా సర్పంచుల విధులు వారి బాధ్యతలపై ఐదు రోజులపాటు స్పష్టమైన అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి జిల్లా పంచాయతీ అధికారి, ఆత్మ కమిటీ చైర్మన్ , ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి పౌరుడు తమ బాధ్యతలను, హక్కులను తెలుసుకోవాలి



**ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17,(నంది పత్రిక)** ప్రతి పౌరుడు తమ బాధ్యతలను, హక్కులను తెలుసుకోవాలని, వాటి పట్ల అవగాహన కలిగి గొప్ప సమాజం కోసం కృషి చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య అన్నారు వెంకటాపురం మండల అధ్యక్షులు రాయుడు జయరాజు అధ్యక్షతన మండల కేంద్రంలో జరిగిన వాజేడు, వెంకటాపురం రెండు మండలాల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో అవినీతి అక్రమాలు పెరిగిపోతున్నాయని వాటినీ నిరోధించడానికి ప్రతి ఒక్కరు చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉపయోగించుకొని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం లీగల్ ప్రొసీజర్ తో తమ జాతీయ మానవ హక్కుల కమిటీ తీవ్రంగా కృషి చేస్తున్నదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గోగులమూడి హరికృష్ణ, కుంట ఏడుకొండలు, పిల్లల లీలారాణి, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు గాదే శ్రీనివాసచారి, జిల్లా కమిటీ సభ్యులు లూర్ద్ రాజు, గుర్రం సుభాషిని, గుర్రం రాజేష్, శెట్టిపల్లి రామకృష్ణ, మంగపేట మండల ఉపాధ్యక్షులు గుడిసేవ నాగేశ్వరరావు, ములుగు వెంకటాపూర్ మండల ఉపాధ్యక్షులు పులాల రమేష్,వాజేడు, వెంకటాపురం మండలాలలోని మహిళా సంఘాల ప్రతినిధులు, సామాజిక ఉద్యమకారులు, విద్యావంతులు సుమారుగా 400 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆకర్షించాయి. అనంతరం ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వాజేడు మండల కమిటీని ప్రకటించారు. వెంకటాపురం మండల కమిటీలో స్వల్ప మార్పు చేర్పులు చేసి పూర్తిస్థాయి మండల కమిటీని ప్రకటించారు.

## కూటమి నేతలు కల్తీ రాజకీయాలు మానాలి

ఎలాంటి ఆధారాలు లేకుండా తిరుమల లడ్డూ ప్రసాదంపై కల్తీ ఆరోపణలు చేసిన కూటమి నాయకులు.. ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బ్జడెట్‌లో సూపర్‌సిక్స్ పథకాలకు పంగనామం పెట్టిన కూటమి ప్రభుత్వం.. పథకాలకు నిధులు కేటాయించకుండా గుడ్డి సున్నా చూపించారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై దాడులక పాల్పడి అక్రమ కేసుల పెట్టడమేనా పరిపాలన అంటే? అని ఆమె నిలదీశారు.

## వైసీపీ నేతల్లారా... సిగ్గుపడండి!:

ఈ సందర్భంగా గతంలో జగన్ తిరుమల పర్యటనను మంత్రి గుర్తుచేశారు. హిందూ సంప్రదాయాల ప్రకారం డిక్లరేషన్ ఇవ్వడానికి జగన్ ఎందుకు భయపడ్డారని ప్రశ్నించారు. అంతేకాకుండా, హెరిటేజ్ సంస్థపై అడ్డగోలు ఆరోపణలు చేయడం మానుకోవాలని, దమ్ముంటే కనీసం ఒక్క ఆధారమైనా చూపాలని వైసీపీకి సవాల్ విసిరారు. వ్యవస్థలను భ్రష్టు పట్టించి, హిందూ ధర్మంపై దాడులకు పాల్పడిన ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని అచ్చెన్నాయుడు హెచ్చరించారు. సత్యం గెలిచి తీరుతుందని, తప్పు చేసిన వారు తప్పకుండా శిక్ష అనుభవిస్తారని ఆయన స్పష్టం చేశారు.

## అధికారుల తీరుపై రేవంత్ అసంతృప్తి..

తెలంగాణలో పురపాలక శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లకపోవడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయంలో ఈరోజు నిర్వహించిన పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖపై సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచి ఫీల్డ్‌లో ఉండాలి. పారిశుద్ధ్యం, రోడ్ల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి. రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడిక్కడే అధికారులను సస్పెండ్ చేస్తాను" అని హెచ్చరించారు. నూతనంగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లకు ఒక రోజు శిక్షణ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ సెక్రటరీ మాణిక్ రాజ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి అధికారులకు కీలక సూచనలు చేశారు. నగరంలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ బాగా ఉన్న చోట్ల పీపీపీ విధానంలో స్కైవాక్ బ్రిడ్జిలు నిర్మించాలని చెప్పారు. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అడ్వర్టైజింగ్ బోర్డుల నియంత్రణపై జాగ్రత్తలు తీసుకోవాలని... ప్రభుత్వ కార్యక్రమాలకు 10 శాతం బోర్డులు కేటాయించాలని అన్నారు. అనధికార బోర్డులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అడ్వర్టైజింగ్ బోర్డుల నుంచి సంవత్సరానికి ఒకసారి ఫీజు వసూలు చేయాలని సూచించారు. అన్ని పార్కుల వివరాలు సేకరించాలన్నారు.

## పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి..

పాకిస్థాన్‌లో మరోసారి ఉగ్రవాదులు రెచ్చిపోయారు. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని బాజౌర్ జిల్లాలో భద్రతా సిబ్బంది లక్ష్యంగా జరిగిన ఆత్మాహుతి కారు బాంబు దాడిలో 11 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనను పాక్ సైనిక మీడియా విభాగం ఐఎస్‌పీఆర్ మంగళవారం ధృవీకరించింది. ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుకు సమీపంలోని బాజౌర్‌లో ఫిబ్రవరి 16న ఈ దాడి జరిగింది. పేలుడు పదార్థాలు నింపిన వాహనంతో వచ్చిన ఆత్మాహుతి దళ సభ్యుడు, ఒకప్పటి మత పాఠశాల భవనంలో ఏర్పాటు చేసిన ఫ్రాంటియర్ కార్ప్స్ చెక్‌పోస్ట్‌ను ఢీకొట్టాడు. ఈ దాడిలో చెక్‌పోస్ట్ భవనం పూర్తిగా కుప్పకూలిపోయింది. శిథిలాల కింద నుంచి మృతదేహాలను వెలికితీశారు. ఈ శక్తివంతమైన పేలుడు ధాటికి సమీపంలోని ఒక ఇంట్లో నివసిస్తున్న చిన్నారి కూడా మరణించగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గత కొన్ని నెలలుగా పాకిస్థాన్‌లో ఉగ్రదాడులు, ఆత్మాహుతి దాడులు గణనీయంగా పెరిగాయి. సోమవారం కూడా బన్నూ జిల్లాలోని ఓ పోలీస్ స్టేషన్ సమీపంలో మోటార్‌సైకిల్‌కు అమర్చిన బాంబు పేలి ఇద్దరు పౌరులు (ఒక చిన్నారితో సహా) మరణించగా, 14 మంది గాయపడ్డారు. 2025లో పాకిస్థాన్‌లో భద్రతా పరిస్థితులు తీవ్రంగా క్షీణించాయని తాజా నివేదికలు చెబుతున్నాయి. 2024తో పోలిస్తే గత ఏడాది దాడులు 34% పెరిగి 699కి చేరాయి. ఈ దాడుల్లో మొత్తం 1,034 మంది మరణించగా, 1,366 మంది గాయపడ్డారు. దేశంలో ఉగ్రవాద హింస వరుసగా ఐదో ఏడాది కూడా పెరగడం ఆందోళన కలిగిస్తోంది.

## కోవూరు సమస్యలు పరిష్కరించండి

కోవూరు నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు తోడ్పాటు అందించాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.. సీఎం చంద్రబాబును కోరారు. మంగళవారం అమరావతిలోని సీఎం కార్యాలయంలో వారు సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా కనిగిరి రిజర్వాయర్ పనులను త్వరితగతిన చేపట్టాలని సీఎంను కోరారు. ముదివర్తి – ముదివర్తి పాలెం వరకు కాజ్ వే నిర్మాణ పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గంగపట్నం, పల్లిపాలెం గ్రామంలో ఉప్పుటేరు వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. బుచ్చిరెడ్డిపాలెం ÷ర్ స్టేషన్‌కు కావాల్సిన అదనపు సిబ్బందిని నియమించాలని సీఎంను కోరారు.

## విశాఖలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలికిన గవర్నర్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేటి సాయంత్రం విశాఖపట్నం చేరుకున్నారు. నగరంలోని ఐఎన్ఎస్ డేగా నౌకాదళ విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో వచ్చిన ఆమెకు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సాదరంగా స్వాగతం పలికారు. ఎంపీ శ్రీభరత్, మేయర్ పీలా శ్రీనివాస్, ఉన్నతాధికారులు కూడా రాష్ట్రపతిని ఆహ్వానించిన వారిలో ఉన్నారు. మంగళవారం (ఫిబ్రవరి 18) విశాఖ తీరంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక 'అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష–2026'కు రాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. భారత సాయుధ దళాల సుప్రీం కమాండర్‌గా ఆమె ఈ సమీక్షను పర్యవేక్షిస్తారు. ఈ కార్యక్రమంలో భారత నౌకాదళంతో పాటు పలు విదేశీ యుద్ధనౌకలు కూడా పాల్గొంటాయి. ఈ పర్యటనలో భాగంగా, ఫిబ్రవరి 19న జరిగే 'మిలన్ అంతర్జాతీయ సిటీ పరేడ్', 20న నిర్వహించే 'కాన్‌క్లేవ్ ఆఫ్ చీఫ్స్' కార్యక్రమాల్లో కూడా రాష్ట్రపతి పాల్గొంటారు. ఆమె పర్యటన నేపథ్యంలో విశాఖ నగరంలో పోలీసులు, నౌకాదళ అధికారులు పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ అంతర్జాతీయ ఈవెంట్, భారత నౌకాదళ శక్తిసామర్థ్యాలను ప్రదర్శించడంతో పాటు, మిత్రదేశాలతో సంబంధాలను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

## శివుడి ప్రసాదంగా మాదకద్రవ్యాలు..

ముగ్గురు యువకులను హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలను ఉపేక్షించబోమని, నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించిన కొద్ది గంటల్లోనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే, మహా శివరాత్రి రోజున కొందరు యువకులు శివుడి విగ్రహం ముందు గంజాయిని ఉంచి, దానిని 'ప్రసాదం' అంటూ ఓ వీడియో రీల్ రూపొందించారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వేగంగా వ్యాప్తి చెందడంతో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ ఘటనపై సీపీ సజ్జనార్ తన 'ఎక్స్' ఖాతా ద్వారా స్పందించారు. "లైక్స్ కోసం లోకాన్ని మరిచి, వ్యూస్ కోసం విలువలను వదిలేస్తారా? ఇది కటకటాల వెనుకకు చేర్చే తీవ్రమైన నేరం. ఇలాంటి చర్యలను ఏమాత్రం సహించం" అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. సీపీ పోస్టుతో వెంటనే రంగంలోకి దిగిన చార్మినార్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఫలక్‌నుమా జంగంమెట్‌కు చెందిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారిని తదుపరి విచారణ నిమిత్తం ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. క్షణికానందం కోసం యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, సోషల్ మీడియాను సృజనాత్మకతకు వేదికగా మార్చుకోవాలని సీపీ సజ్జనార్ సూచించారు.

# దివ్యాంగులకు ఉచిత మందుల పంపిణీ

**ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో**

**దివ్యాంగులకు నెలవారి మందుల పంపిణీ**

**దివ్యాంగుల సంక్షేమ సంఘం సేవలు**

**ప్రశంసనీయం: డాక్టర్ గెలివి సహదేవుడు**

**దివ్యాంగుల సేవలు నిరంతరం**

**కొనసాగుతాయి; డాక్టర్ రవి కృష్ణ**

నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 17 ( నంది పత్రిక ) నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం నిర్వహణలో మంగళ వారం జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, ఏ.ఎన్.సీ. ఆగ్రోస్ చైర్మన్ ఆత్మకూరు సుదర్శనం శెట్టి, సతీమణి రుక్మిణమ్మ సౌజన్యంతో 20 మంది దివ్యాంగులకు 16 వేల రూపాయల విలువ చేసే నెలవారి మందులను పంపిణీ చేశారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఆత్మకూరు సుదర్శనం శెట్టి,ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, సూరన సారస్వత సంఘం అధ్యక్షుడు డాక్టర్ సహదేవుడు పాల్గొని ప్రసంగించారు. ఆత్మకూరు సుదర్శనం శెట్టి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమ సంఘం గత 24 సంవత్సరాలుగా దివ్యాంగులకు చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. నంద్యాల లయన్స్ క్లబ్ దివ్యాంగుల సేవలకు నిరంతరం సహకారం అందిస్తున్నారని గుర్తు చేశారు. డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమ సంఘం దివ్యాంగులకు అవసరమైన మందులను కొనుగోలు చేసి గత 20 సంవత్సరాలుగా, ప్రతి నెల పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ దివ్యాంగుల సేవలు నిరంతరం కొనసాగుతాయని, నంద్యాల లయన్స్ క్లబ్, నంద్యాల ఐఎంఏ వైద్యులు,పట్టణ ప్రముఖుల సహకారంతో గత 24 సంవత్సరాలుగా వేలాది దివ్యాంగులకు సహకారం అందించామన్నారు. ఈ సందర్భంగా గత ఐదు దశాబ్దాలు పైగా లయన్స్ క్లబ్ ద్వారా సేవలందిస్తున్న ఆత్మకూరు సుదర్శనం శెట్టి, రుక్మిణమ్మ దంపతులను దివ్యాంగుల సంక్షేమ సంఘం తరఫున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో , జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రమణయ్య,నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్,సభ్యులు మేడం చంద్రశేఖర్,రామయ్య, కార్యాలయ కార్యదర్శులు అలా మధు,వెంకటేశ్వర్లు, సూర్య పాల్గొన్నారు.




# జిల్లాలో ఆహార శుద్ధి యూనిట్ల ఏర్పాటును వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**



కర్నూలు, నంది పత్రిక.... కర్నూలు జిల్లాలో ఆహార శుద్ధి యూనిట్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై ఏపిఎమ్ఐపి, డిఆర్డిఏ, బ్యాంక్ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజస్ ఏర్పాటు లో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో 156 యూనిట్ల ఏర్పాటు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 77 యూనిట్లు గ్రౌండింగ్ అయ్యాయన్నారు. ఇందుకు సంబంధించి బ్యాంకుల్లో పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరితగతిన వెరిఫై చేసి అర్హత మేరకు అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయించాలని కలెక్టర్ ఎల్ డి ఎం ను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులకు యూనిట్ల మంజూరు లో జాప్యం ఉండకూడదన్నారు. గ్రౌండ్ అయిన ప్రతి యూనిట్‌కు సంబంధించి తప్పనిసరిగా ఫోటోలు తీసి సంబంధిత పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఏపీఎంఐపీ, డి ఆర్ డి ఎ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, యూనిట్ల ఏర్పాటులో ఏమైనా సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో ఏ పి ఎమ్ ఐ పి పిడి, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఈ డి శ్రీనివాసులు, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, ఎల్డిఎం రామచంద్రరావు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పూర్ణాహుతి






శ్రీశైలం ఫిబ్రవరి 17(నంది పత్రిక) మహాశివరాత్రి పురస్కరించుకొని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో పదవరోజైన ( 17.02.2026) ఉదయం శ్రీ స్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిగాయి. తరువాత శ్రీ స్వామివారి యాగశాల యందు శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి.రుద్రహోమం, చండీహోమం జరిపించడ్డాయి. తరువాత యాగ పూర్ణాహుతి, వసంతోత్సవం, అవబృథం, త్రిశూలస్నానం, కార్యక్రమాలు జరిపించబడ్డాయి.

పూర్ణాహుతి కార్యక్రమంలో శాస్త్రోక్తంగా నారికేళాలు, పలు సుగంధ ద్రవ్యాలు, ముత్యం, పగడం, నూతన వస్త్రాలు మొదలైన ద్రవ్యాలను హోమగుండంలోకి ఆహుతిగా సమర్పించి యాగ కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగింది. అనంతరం జరిగిన వసంతోత్సవంలో ఆలయ అర్చకులు, వేదపండితులు వసంతాన్ని (పసుపు, సున్నం కలిపిన మంత్ర పూరిత జలం) సమంత్రకంగా భక్తులపై ప్రోక్షించారు. తరువాత జరిగిన అవబృథస్నానంలో చండీశ్వరస్వామికి ఆలయపుష్కరిణి వద్ద ఆగమశాస్త్రోక్తంగా స్నపన కార్యక్రమం నిర్వహించబడింది. చివరగా త్రిశూలస్నాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ పూర్ణాహుతి కార్యక్రమములో జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకస్వాములు, అధ్యాపక (స్థానాచార్యులు) వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

**ధ్వజావరోహణ** ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా ( 17.02.2026) సాయంకాలం ధ్వజావరోహణ కార్యక్రమం జరిపించబడుతుంది. ఈ ధ్వజావరోహణ కార్యక్రమంలో ఉత్సవాల మొదటిరోజున బ్రహ్మోత్సవ ప్రారంభ సూచకంగా ఆలయ ప్రధాన ధ్వజస్తంభంపై ఆవిష్కరింపజేసిన ధ్వజపటం అవరోహణ చేయబడుతుంది.

**సదస్యం నాగవల్లి** మహాశివరాత్రిబ్రహ్మోత్సవాలలో భాగంగానే నిత్య కల్యాణమండపంలో సదస్యం మరియు నాగవల్లి కార్యక్రమాలు జరిపించబడుతాయి. సదస్యం కార్యక్రమంలో వేదపండితులు చతుర్వేద పారాయణలతో, స్తోత్రాలతో శ్రీస్వామిఅమ్మవార్లను స్తుతిస్తారు ఆ తరువాత జరిగే నాగవల్లికార్యక్రమంలో మహాశివరాత్రి రోజున కల్యాణోత్సవం జరిపించబడిన శ్రీ భ్రమరాంబాదేవి వారికి ఆగమశాస్త్రం సంప్రదాయం మేరకు మెట్టెలు,నల్లపూసలు సమర్పించబడుతాయి.

**రేపటితో ముగియనున్న బ్రహ్మోత్సవాలు** ఈ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు రేపటితో ( 17.02.2026) ముగియనున్నాయి. ఈ ఉత్సవాల ముగింపులో భాగంగా రేపు ఉదయం శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడతాయి. తరువాత రేపు సాయంకాలం శ్రీ స్వామివార్లకు అశ్వవాహనసేవ మరియు ఆలయ ఉత్సవం జరిపించబడుతుంది. ఆలయ ఉత్సవం అనంతరం శ్రీస్వామిఅమ్మవార్లకు పుష్పోత్సవం, శయనోత్సవం జరిపించబడతాయి.









# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, ఈ-కేవైసీ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**




కర్నూలు, నంది పత్రిక.... .యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ఈ-కేవైసీ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్ల ను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ నుండి జిల్లాలోని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కు సంబంధించి ఇప్పటివరకు ప్రారంభించని 350 మంది స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు ల సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. అలాగే పూర్ ప్రోగ్రెస్ ఉన్న సిబ్బందికి నోటీస్ లు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆదోని, తుగ్గలి, పత్తికొండ, ఆలూరు తదితర మండలాల్లో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కు సంబంధించి పెండింగ్ శాతం ఎక్కువ ఉందని ఎంపిడిఓ లను వివరణ అడిగారు..మున్సిపాలిటీ లలో కూడా ఎక్కువ పెండింగ్ ఉందని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని, అన్ని మండలాల్లో సర్వే ను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. అలాగే హౌస్ హోల్డ్ ఈకేవైసీ 1.50 లక్షలు పెండింగ్ ఉందని, ఈ అంశంపై కూడా ప్రత్యేక దృష్టి సారించి, త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పి 4 కు సంబంధించి బంగారు కుటుంబాలను వెరిఫై చేసి వివరాలను పి 4 యాప్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.. కంట్రోల్ రూమ్ ద్వారా ఈ అంశాలపై పర్యవేక్షణ చేస్తూ, వేగంగా పూర్తి చేసేలా చూడాలని కలెక్టర్ డిప్యూటీ సీఈవో ను ఆదేశించారు.టెలి కాన్ఫరెన్స్ లో జడ్పీ డిప్యూటీ సీఈవో, ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు.

# 119 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు వాడి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.**

కర్నూలు, నంది పత్రిక.....జిల్లాలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.మంగళవారం నగరంలోని ఇందిరాగాంధీ స్మారక ఉన్నత పాఠశాలలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో మొత్తం 4,400 ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు ఉండగా, సుమారు 6 లక్షల 57 వేల మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. వీరందరికీ ఆల్బెండజోల్ మాత్రలు అందజేసి నులిపురుగుల నివారణ చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.. ఈ కార్యక్రమంపై విస్తృత అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో టామ్-టామ్ ప్రకటనలు, బస్టాండ్‌లు, ప్రధాన కూడళ్లలో విస్తృతంగా ప్రచారం నిర్వహించామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు తీసుకునేలా చేసి వారి ఆరోగ్యాన్ని పరిరక్షించాలని కలెక్టర్ సూచించారు.

**పదవ తరగతి విద్యార్థులు లక్ష్యసాధనపై దృష్టి పెట్టాలి** ప్రతి విద్యార్థి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ప్రత్యేకంగా "వంద రోజుల ప్రణాళిక" రూపొందించినట్లు తెలిపారు. ఈ యాక్షన్ ప్లాన్‌ను సద్వినియోగం చేసుకొని బలహీనంగా ఉన్న సబ్జెక్టు లో పట్టు సాధించాలని విద్యార్థులకు సూచించారు. పదవ తరగతి వరకే చదువు ఆపకుండా, ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ వరకు విద్యను కొనసాగించాలని ప్రోత్సహించారు.

**బాల్య వివాహాలపై అవగాహన విద్యార్థులకు సూచనలు** పదవ తరగతి చదువుతున్న ఆడపిల్లలకు ఇంట్లో వివాహాల కోసం ఒత్తిడి తీసుకువస్తే, ఆ విషయాన్ని ఉపాధ్యాయులకు తెలియజేయాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. తమ కాళ్ల మీద నిలబడిన తరువాతే వివాహం చేసుకోవాలని హితవు పలికారు. విద్య ద్వారా సాధికారత పొందడం ఎంతో ముఖ్యమని, తల్లిదండ్రులు కూడా ఈ విషయాన్ని గమనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డా. భాస్కర్, ఐసిడిఎస్ పి.డి విజయ, కార్పొరేటర్ పద్మలత, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అసుదుల్లా ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



# ఓంకారంలో కాటమరాజు జయంతి వేడుకలు



బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 17: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఓంకార సిద్దేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో మంగళవారం కాటమరాజు జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ గుండుమల్ల తిప్పయ్య స్వామి,కాటమరాజు సాంస్కృతి పరిరక్షణ సమితి ఫౌండర్ చైర్మన్ డాక్టర్ చింతల మోహన్ రావు యాదవ్, జనరల్ సెక్రెటరీ నాగన్న,యాదవ అన్నదాన సత్రం నిర్వాహకులు ఆవుల వెంకటసుబ్బయ్య, చింతల రాజేశ్వరరావు, యామారపు దస్తగిరి, సంజన్న,చిన్న సంజన్న భోజనం ఓబులేసు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంతపూర్ జిల్లా మాజీ చైర్మన్ గుండుమల తిప్పయ్య స్వామికి యాదవ సంఘాల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కాటమరాజు జయంతి ఉత్సవాలు ఫిబ్రవరి 12వ తారీకు నుంచి 22వ తేదీ వరకు జరుగుతూ ఉండగా ఓంకార క్షేత్రంలో కాటమరాజు జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాటమరాజు సంస్కృతి పరిరక్షణ సమితి ఫౌండర్ చింతల మోహన్ రావు మాట్లాడుతూ కాటమరాజు 12వ శతాబ్దానికి చెందిన మహారాజని ఆ రోజుల్లోనే పశుపోషణ అభివృద్ధికై తన మంత్రివర్గంలో ప్రత్యేకమైన కమిటీ కేటాయించి ప్రకృతిని పర్యావరణం, వ్యవసాయం, పరిశుంపదలను కాపాడటానికి కృషి చేశారని అన్నారు. నోరులేని మూగజీవాల కొరకు యుద్ధాలు చేసిన చరిత్రను మనము గతంలో పాఠ్యాంశాలలో చదువుకున్నాం కానీ, ఈరోజు అటువంటి పాఠ్యాంశాలు లేకపోవడం వలన అటువంటి ప్రయత్నాలు చేసిన రాజుల గురించి తెలుసుకో లేకపోవడం వల్ల పశుసంపదను పర్యావరణాన్ని, ప్రకృతి వ్యవసాయం మీద దృష్టి సారించలేక పోతున్నా మని అన్నారు. ఈ రోజుల్లో పండించే పంటల వలన మనుషులు ఆరోగ్యాలు క్షీణించి పోతున్నాయని కాటమరాజు ఆశయాలను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రకృతిని మనం కాపాడితే మానవులను ప్రకృతి కాపాడుతుంది అన్న సిద్ధాంతాలను ఎప్పటికీ మర్చిపోకూడదని గుర్తు చేశారు.ఎన్నో ప్రకృతి విపత్తులు జరుగుతున్న నేపథ్యంలో ఆ ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్క పౌరుడి పైన ఉందని తెలియజేశారు.



# నంద్యాలలో ఘనంగా మునియార్ ఖలీల్ అహ్మద్ పుట్టినరోజు వేడుకలు





## ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్

**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 17 ( నంది పత్రిక )** నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ , నంద్యాల టౌన్ ప్రెసిడెంట్ మునియార్ ఖలీల్ అహ్మద్ పుట్టినరోజు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య ఖలీల్ అహ్మద్ కేక్ కట్ చేసి తన పుట్టినరోజును జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , ఖలీల్ అహ్మద్ కు శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఈరోజు మనందరి ఆత్మీయులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు నంద్యాల టౌన్ ప్రెసిడెంట్ మునియార్ ఖలీల్ అహ్మద్ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని. నంద్యాల పట్టణంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడంలో ఖలీల్ అహ్మద్ అలుపెరగని కృషి చేస్తున్నారని అన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, కార్యకర్తలకు అండగా నిలుస్తూ పార్టీ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని. మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ఆయన మరెన్నో ఉన్నత పదవులు అధిష్టించాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు ఈ సందర్భంగా మునియార్ ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ ఈరోజు నా పుట్టినరోజు సందర్భంగా నాకు శుభాకాంక్షలు తెలియజేయడానికి విచ్చేసిన మా ప్రియతమ యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ కు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ నాయకత్వంలో నంద్యాల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నేను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి నాకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మరియు నంద్యాల టౌన్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు అప్పగించిన మన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు , యువనేత నారా లోకేష్ , మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారికి కు మా నియోజకవర్గ పెద్దలకు ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు. నా పుట్టినరోజును ఒక పండుగలా నిర్వహిస్తున్న పార్టీ కౌన్సిలర్లకు, వార్డు ఇంచార్జిలకు, నా శ్రేయోభిలాషులకు మరియు నా ప్రాణసమానమైన కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని. మీరందరూ చూపిస్తున్న ఈ ప్రేమాభిమానాలే నాకు మరింత ఉత్సాహాన్ని ఇస్తున్నాయని . ప్రజల సమస్యల పరిష్కారానికి, ముఖ్యంగా మైనార్టీల సంక్షేమానికి నా వంతు కృషిని నిరంతరం కొనసాగిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగార్జున, ఉప్పర కార్పోరేషన్ డైరెక్టర్ ఉప్పరి సురేష్ కుమార్, దీపక్ రెడ్డి, గోవిందు నాయుడు, బుగ్గ రాముడు, శేఖర్ రెడ్డి, జైలాన్, అజ్మీర్, మారుతి కుమార్, మా భాష, ఎబినేజర్, మజీద్, అక్బర్, షబ్బీర్, అలీ, జాకీర్ , రామ్ మద్దయ్య , బెండకాయల ఇస్మాయిల్, సుబ్బయ్య, హుస్సేన్, గుల్లి, కరిముల్లా, నాగరత్నమ్మ , పద్మ, జ్యోష్న, నాగరాజు, సంపంగి జయకృష్ణ మరియు కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు , ఖలీల్ అహ్మద్ అనుచరులు పాల్గొన్నారు





# గోర్లగుట్టలో పొలం పిలుస్తుంది కార్యక్రమం.



**బేతంచెర్ల ఫిబ్రవరి 17 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం గోర్లగుట్ట గ్రామంలో ఎంపీవో రేఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంను మంగళవారం నాడు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విఆర్ఎల సంఘం జిల్లా అధ్యక్షులు నందిపల్లె నాగేష్ గోర్లగుట్ట గ్రామ రైతులు చిన్న మద్దిరెడ్డి మహేష్ మదన చంద్రుడు, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# రాయల్ కింగ్స్ గ్రూప్ 7వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగాడ స్నేహ బంధానికి అద్భుత నిదర్శనం!




**వెలుగోడు, ఫిబ్రవరి 17 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణానికి చెందిన 20122013 విద్యా సంవత్సరం టెన్త్ క్లాస్ బ్యాచ్ విద్యార్థులు ఏర్పరచుకున్న "ది.రాయల్ కింగ్స్" గ్రూప్ తమ స్నేహాన్ని మరింత బలపరుస్తూ వరుసగా ఏడవ సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకున్నారు.టెన్త్ క్లాస్ తరువాత మొదటగా అందరూ కలిసి స్నేహాన్ని కొనసాగించాలనే ఉద్దేశంతో రాయల్ కింగ్స్ అనే ప్రత్యేక పేరును ఎంచుకున్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఒకే రోజున అందరూ కలుసుకొని ఆనందాన్ని పంచుకుంటూ స్నేహ బంధాన్ని మరింత బలంగా కొనసాగిస్తున్నారు.ఈ ఏడాది సెవెంత్ అనివర్సరీ సెలబ్రేషన్స్ ను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్ననాటి ఆటలు ఆడి, డాన్సులు చేస్తూ ఆనందంగా గడిపారు. అనంతరం కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలిపారు.అలాగే పట్టణంలో ప్రత్యేకంగా బైక్ ర్యాలీ నిర్వహించి యువతలో ఐక్యత, స్నేహభావాన్ని చాటారు.

**ఈ సందర్భంగా గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ,** "స్నేహం అనేది జీవితాంతం కొనసాగాలి. మా బాల్య స్నేహాన్ని ప్రతి సంవత్సరం ఇలా కలుసుకొని పంచుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. అని అన్నారు.

# మైనారిటీలంటే జగన్ కు చిత్తశుద్ధి లేదు

- **-సొంత జిల్లా లో కడప హజ్ హౌస్ కు ఒక్క పైసా ఇవ్వలేదు**
- **-మైనారిటీల పట్ల జగన్ వ్యవహార శైలిపై అసెంబ్లీలో విరుచుకుపడ్డ మంత్రి ఫరూక్**
- **-అమరావతిలో సకల సౌకర్యాలతో హజ్ హౌస్, ఇస్లామిక్ సెంటర్ ఏర్పాటు**
- **-విజయవాడ నుంచి హజ్ కు వెళ్లే వారందరికీ రూ. లక్ష ఆర్థిక సాయం**
- **-ప్రశ్నోత్తరాల్లో స్పష్టం చేసిన మైనారిటీ మంత్రి ఫరూక్**

**అమరావతి . ఫిబ్రవరి 17. (నంది పత్రిక ):** మైనారిటీలంటే జగన్ కు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విరుచుకుపడ్డారు. సొంత జిల్లా కడపలో హజ్ హౌస్ నిర్మాణానికి టిడిపి ప్రభుత్వ హయాంలో రూ. 25 కోట్లు మంజూరు చేసి,రూ.13 కోట్లతో భవన నిర్మాణం, సౌకర్యాలు ఏర్పాటు చేస్తే.. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ పెండింగ్ పనుల పూర్తికి ఒక పైసా కూడా విదల్చలేదని మంత్రి ఎద్దేవా చేశారు. మంగళవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో హజ్ హౌస్ నిర్మాణం, హజ్ యాత్రికులకు ఏర్పాట్లపై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అడిగిన ప్రశ్నకు మంత్రి ఫరూక్ సమాధానం ఇచ్చారు.

**హైదరాబాద్ హజ్ హౌస్ నిర్మాణం ఇతర రాష్ట్రాలకు ఆదర్శం** ఉమ్మడి ఏపీలో హైదరాబాద్ నడిబొడ్డున ప్రత్యేకంగా జీవో ఇచ్చి, అసెంబ్లీలో పాస్ చేసి పదకొండు అంతస్తులతో



ముంబైలో ఉన్న సెంట్రల్ హజ్ హౌస్ కు ధీటుగా చంద్రబాబు నేతృత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా హజ్ హౌస్ నిర్మించడం, సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్పట్లో హైదరాబాదులో ఎంబార్కేషన్ సెంటర్ ఉండేది కాదని, అప్పటి ప్రధాని వాజ్ పేయి తో మాట్లాడి,ప్రత్యేక అపాయింట్మెంట్ ఇప్పించి, జస్వంత్ సింగ్ ని పిలిపించి కేవలం పది నిమిషాల వ్యవధిలో ఎంబార్కేషన్ సెంటర్ మంజూరు చేయించిన చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధి, మైనారిటీ పట్ల ఉన్న నిబద్ధత ను మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. నిష్ణాతులైన ఆర్కిటెక్ లతో ప్లాన్ రూపొందించి నిర్మించిన హైదరాబాద్ హజ్ హౌస్ ను ఆదర్శంగా తీసుకొని ఇతర రాష్ట్రాల్లో హజ్ హౌస్ ల నిర్మాణాలు ప్రారంభించారన్నారు.

**జగన్ వ్యవహార శైలిపై ధ్వజమెత్తిన మంత్రి**

రాష్ట్రం విడిపోయిన సందర్భంలో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం హజ్ హౌస్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి ఫరూక్ అన్నారు.అందుకు అనుగుణంగానే కడప జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు జిల్లా కేంద్రమైన కడపలో హజ్ హౌస్ నిర్మాణానికి చంద్రబాబు రూ. 25 కోట్లు మంజూరు చేశారన్నారు.రూ.13 కోట్లు ఖర్చు చేసి భవన నిర్మాణం, ఇతర పనులు చేసినప్పటికీ, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ తన సొంత జిల్లాలో హజ్ హౌస్ పెండింగ్ పనుల పూర్తికి ఒక్క రూపాయి కూడా విదల్చలేదని మంత్రి ఎద్దేవా చేశారు. జగన్ ఆ జిల్లా వాసి కాదా..? మైనారిటీలు అంటే ప్రేమ ఉండాలి కదా..? పులివెందులలో కూడా ముస్లిం మైనారిటీలు చాలామంది ఉన్నారు..! కదా..కానీ ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క పని కూడా చేయలేదని మంత్రి ఫరూక్ ఘాటుగా స్పష్టం చేశారు. హజ్ భవనంలో కరోనా పేషెంట్లను తీసుకొచ్చి అందులో పెట్టారే తప్ప ఏ మాత్రం అభివృద్ధి చెయ్యలేదని, దీన్నిబట్టి మైనారిటీల పట్ల జగన్ వైఖరి, ఎంత ప్రేమ ఉందో స్పష్టం అవుతున్నదని మంత్రి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కడప హజ్ హౌస్ ను పూర్తి చేసే బాధ్యత తిరిగి మనమీదే పడిందని, చంద్రబాబు హామీ ఇచ్చారని మంత్రి పేర్కొన్నారు.లి

**అమరావతిలో హజ్ హౌస్, ఇస్లామిక్ సెంటర్** అమరావతిలో హజ్ హౌస్ నిర్మాణం, ఇస్లామిక్ సెంటర్ ఏర్పాటుకు చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో, ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.సి ఆర్ డి ఏ పరిధిలో 10 ఎకరాలు కేటాయించాలని మంత్రి నారాయణ గారిని కోరడం జరిగిందన్నారు. మన రాష్ట్రం- మన ఏంబార్కేషన్ సెంటర్ నుంచే హజ్ కు యాత్రికులు వెళ్లేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ ల నుంచి కాకుండా విజయవాడ గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి హజ్ కు వెళ్లే ప్రతి ఒక్కరికి రూ. లక్ష రాయితీ ఆర్థిక సహకారం ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. 2025 లో 72 మంది యాత్రికులకు రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించామన్నారు. ఈసారి సుమారు 540 మంది విజయవాడ కేంద్రం నుండి బయలుదేరే అవకాశముందని తెలిపారు. కడప హజ్ హౌస్ భవనం లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుని భవనాన్ని వినియోగంలోకి తెస్తామన్నారు. మైనారిటీ ల సంక్షేమానికి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి..

## మండల విద్యాశాఖ అధికారులు చాగలమర్రి మండలము...




**నంది పత్రిక / చాగలమర్రి న్యూస్ ;** చాగలమర్రి మండలంలోని ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్ల ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల విద్యా అధికారులు ఏ శేష శయనా రెడ్డి, న్యామతుల్ల తెలిపారు.మంగళవారం వారు మాట్లాడుతూ..విద్యా హక్కు చట్టం 2026-27 విద్యా సంవత్సరానికి, ఉచిత విద్య హక్కు చట్టం 2009 కింద.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ,వర్గాల పిల్లలకు ప్రైవేట్ బడుల్లో 25 శాతం ఒకటో తరగతిలో ప్రవేశాలకు ఉచిత విద్య అందించనున్నారు.ఈ నెల 20వ తేదీ నుంచి మార్చి 10వ తేదీ వరకు పాఠశాల ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఆదాయం, కుల, నివాస, రేషన్, జనన, ఆధార్ వంటి ధృవ పత్రాలు అందజేయాల్సి ఉంటుందని తెలిపారు.ఆన్లైన్ లాటరీ ద్వారా ఎంపిక ప్రక్రియ ఉంటుందని, ఎంపికైన విద్యార్థులకు ఏ పాఠశాల అన్న విషయం చరవాణికి సందేశం వస్తుందని తెలిపారు. మరింత సమాచారం కోసం టోల్‌ఫ్రీ నంబర్ 1800425899 కు సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పీపుల్స్ హెల్త్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 17. (నంది పత్రిక ):** నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్ లో పీపుల్స్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సొసైటీ నాయకులు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా నాయకులు టి రమేష్ కుమార్, మద్దులు, రామచంద్రుడు, నరసింహ,పి వెంకట లింగం, బాల వెంకట్,మౌలాలితో పాటు మరి కొంతమంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల నుండి పెద ప్రజలందరికీ అన్ని రకాల రోగాలకు ఉచితంగా మందులు పంపిణీ చేయించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయి ప్రజల స్థితి కూడా కార్పొరేట్ హాస్పటల్ లకు వెళ్లే పరిస్థితులలో లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వము ప్రజలందరికీ మెరుగైన వైద్యాన్ని అందించేందుకు కృషి చేయాలని పేద ప్రజలను ఆదుకోవాలని వైద్యమందకుండా చనిపోయిన వారందరూ ఉన్నారని అలాంటి ఘటనలు పునరావడం కాకుండా ప్రభుత్వము వైద్యం పైన ప్రత్యేక కృషి చేయాలని ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తెలుగు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# కెసి కెనాల్ పరిశుభ్రతలో ప్రజల పాత్ర కీలకం

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

**కర్నూలు నంది పత్రిక......** నగర పరిధిలో కెసి కెనాల్‌ను పరిశుభ్రంగా పరిరక్షించడంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఇంజనీరింగ్, జలవనరుల శాఖ అధికారులతో కలిసి కార్ల్ మార్క్స్ నగర్, అశోక్ నగర్, వినాయక ఘాట్ ప్రాంతాల్లో కెసి కెనాల్‌ను పరిశీలించారు.కెనాల్‌లో చెత్తాచెదారం పారవేయకుండా నగరపాలక సంస్థ శానిటేషన్ సిబ్బంది, జలవనరుల శాఖ లస్కర్లు ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. దెబ్బతిన్న ప్రదేశాల్లో రక్షణ వలయానికి తక్షణ మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. కెనాల్‌లోకి డ్రైనేజీ కాలువల నీరు చేరుతున్న ప్రాంతాలను గుర్తించి, వాటి మళ్లింపుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నడిబొడ్డున ప్రవహించే కెనాల్ నగరానికి అందాన్ని చేకూర్చేదిగా ఉండాలని, అయితే పరిసర ప్రాంతాల ప్రజలు చెత్త పారవేయడం వల్ల అపరిశుభ్ర పరిస్థితులు నెలకొనడం ఆవేదనకరమన్నారు. నీటి ప్రవాహం లేని సమయంలో పరిస్థితి మరింత దయనీయంగా తయారై, దోమలు తదితర విషకీటకాలు విస్తరించి ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతాయని తెలిపారు. రక్షణ వలయాలను ధ్వంసం చేసి చెత్త పారవేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. కెనాల్ శుభ్రత, మరమ్మతుల కోసం ప్రజాధనం వ్యయమవుతోందని గుర్తుచేశారు. కెసి కెనాల్‌లో త్వరలో స్వచ్ఛత పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు బాధ్యతతో వ్యవహరించి ఇకపై చెత్తను నగరపాలక వాహనాలకు అప్పగించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో జలవనరుల శాఖ ఎస్ఈ బాలచంద్ర రెడ్డి, నగరపాలక సంస్థ ఎస్ఈ రమణమూర్తి, డిఈఈ ప్రసాద్, ఎంఈ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గెలివి..బద్రిశెట్టి కుటుంబానికి అండగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి.







**న్యాయం ఉంటే నేను ఉన్నంతవరకు ఎవరికి అన్యాయం జరగనివ్వను.**
**అండగా ఉండి,ఎంత దూరమైనా వెళ్ళి అండగా ఉంటా.**
**మున్సిపల్ అధికారుల లీలలు బహిర్గతం.**
**ల్యాండ్ కన్వర్షన్ లేని స్థలానికి విఎల్టీ వేసిన ఘనులు.**
**నాడు మంత్రి ఫరూక్ స్థలానికి మరొకరికి విఎల్టీ వేయడంతో ముగ్గురు అధికారులు సస్పెండ్.**
**గెలివి,బద్రిశెట్టి కుటుంబాలకు చెందిన స్థలం కు మరొకరి పేరుతో విఎల్టీ .**

నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 17 ( నంది పత్రిక ) నంద్యాల మున్సిపల్ అధికారులు మరో ఘన కార్యం సాధించిన విషయం బట్టబయలు అయింది.రాష్ట్ర చరిత్రలో మరో చరిత్ర సృష్టించారు.ఒక స్థలానికి ల్యాండ్ కన్వర్షన్ లేని స్థలానికి విఎల్టీ వేయడంతో గొడవలకు కారణం అయింది.గతంలో పద్మావతి నగర్లో రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ స్థలం కు సంబంధించి మరొకరి స్థలం అని వారికి విఎల్టీ వేయడంతో అధికారుల గుట్టు రట్టు కావడంతో మున్సిపల్ రెవెన్యూ విభాగంలోని ముగ్గురు అధికారులు సస్పెండ్ అయినా విషయం తెలిసిందే.అప్పట్లో ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది.భారీ స్థాయిలో డబ్బులు తీసుకొని విఎల్టీ వేసినట్టు ఆరోపణలు వినిపించాయి.ఈ నేపథ్యంలోనే మరో సారి గెలివి,బద్రిశెట్టి కుటుంబాలకు చెంది 75 సెంట్ల స్థలము కు నకిలీ డాక్యుమెంట్స్ సృష్టించి ఆ స్థలం కొట్టేయడానికి మున్సిపల్ అధికారులతో కుమ్మక్కుఅయి ఆ స్థలం ల్యాండ్ కన్వర్షన్ కాకపోయినా విఎల్టీ ఇవ్వడంతో సంచలనంగా మారిపోయింది.స్థల సమస్య ఉండడంతో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి నీ గెలివి,బద్రిశెట్టి కుటుంబాలు కలవడంతో భూమా అక్కడికి వెళ్లి విచారణ చేస్తే మున్సిపల్ అధికారుల బండారం బయటపడింది.వివరాల్లోకి వెళితే గెలివి,బద్రిశెట్టి కుటుంబాల పెద్దలు 1984 లో చాబోలు రాస్తా లో 75 సెంట్లు కొనుగోలు చేశారు.ఆ స్థలం పై కొందరు కన్నువేశారు.గత ఆరునెలల క్రితం కొందరు వ్యక్తులు ఆ స్తలం మాదే అంటూ దౌర్జన్యంగా కాంపౌండ్ వాల్ పగలగొట్టి వారిపై గొడవకు దిగి దాడి చేశారు.అప్పట్లో పోలీసులు కేసులు నమోదు చేశారు.అప్పటినుంచి సైలెంట్ గా ఉన్నవారు మున్సిపల్ అధికారుల వద్ద ల్యాండ్ కన్వర్షన్ కానీ,ఎలాంటి పత్రాలు కానీ లేకుండా ఆ స్థలానికి విఎల్టీ వేయించుకున్నారు.విఎల్టీ వేయించుకున్నారని గెలివి,బద్రిశెట్టి కుటుంబాలు న్యాయం కోసం మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి నీ కలిశారు.మంగళవారం ఉదయం అవతలి వర్గం మాకు విఎల్టీ ఉందని మరోసారి గోడను పగలగొట్టడంతో భూమా బ్రహ్మానందరెడ్డి రంగప్రవేశం చేసి స్థలం వద్దకు వెళ్లి పరిశీలించారు.పూర్తి విషయాలు కనుగొని అక్కడ నుంచే మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నతో ల్యాండ్ కన్వర్షన్ కానీ స్థలం కు విఎల్టీ ఎలా వేశారని ఫోన్ లో ప్రశ్నించడంతో మున్సిపల్ కమిషనర్ వద్ద నుంచి ఎలాంటి సమాధానం రాలేదు.ఈ సందర్భంగా భూమా బ్రహ్మానందరెడ్డి మీడియా తో మాట్లాడుతూ గెలివి,బద్రిశెట్టి కుటుంబీకులు వారి స్థలం సమస్య నా దృష్టికి తీసుకొచ్చారని అన్నారు.ఈ రోజు ఉదయం గుర్తుతెలియని వ్యక్తులు గోడ పగలగొడుతున్నారనే విషయం తెలుసుకొని ఇక్కడికి వచ్చానన్నారు.పూర్తి విషయాలు తీసుకొని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తో ఫోన్లో ఈ స్థలం కు ల్యాండ్ కన్వర్షన్ లేకుండా విఎల్టీ ఎలా వేసారు అని ప్రశ్నించడంతో అక్కడనుంచి సమాధానం లేదన్నారు. సంబంధం లేని వ్యక్తులుఫేక్ డాక్యుమెంట్స్ సృష్టించి ల్యాండ్ కన్వర్షన్ లేని స్థలానికి మున్సిపల్ అధికారులతో విఎల్టీ సృష్టించుకున్నారని ఉన్నతాధికారులు లోతుగా దర్యాప్తి చేసి తప్పు చేసిన అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నంద్యాలలో కబ్జాలు పెరిగిపోతున్నాయి అని న్యాయం ఉంటే నేను ఉన్నంతవరకు ఎవరికి అన్యాయం జరగనివ్వనని బరోసా ఇచ్చారు.నంద్యాలలో ఎవరైనా సరే అన్ని కరెక్టుగా ఉండే,తప్పు లేకుండా ఉంటే వారి స్థలాలు ఎవరైనా కబ్జాకు ప్రయత్నిస్తే నేను అండగా ఉండి ఎంతవరకైనా ,ఎంతదూరమైనా వెళతానని హామీ ఇచ్చారు.అనంతరం గెలివి రామకృష్ణ,శరత్ మాట్లాడుతూ ఈ స్థలం గెలివి,బద్రిశెట్టి కుటుంబాలు 1984 లో చాబోలు రాస్తా లో 172/1 లో 75 సెంట్ల స్థలము కొనుగోలు చేశామన్నారు.మా స్థలానికి సంబంధించి 100 ఏళ్ల లింక్ డాక్యుమెంట్స్ తో పాటు అర్,ఎస్,అర్ లో మా పేర్లు ఉన్నాయన్నారు.ఆరునెలల క్రితం మా స్థలంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు భారీ గా వచ్చి ఈ స్థలం మాదే అంటూ దౌర్జన్యం చేసి గోడను పదాలగొట్టి మాపై దాడి చేశారన్నారు.అప్పట్లో ఈ సంఘటనపై జిల్లా ఎస్పీ,జిల్లా కలెక్టర్,అడిషనల్ ఎస్పీ దృష్టికి తీసుకొని వెళ్లనున్నారు.ఇప్పుడు ఫేక్ డాక్యుమెంట్సుస్తించుకని విఎల్టీ వేయించుకున్నారని తెలిసి న్యాయం కోసం మేము మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి నీ ఆశ్రైంచమన్నారు.ఈ రోజు ఉదయం కూడా విఎల్టీ ఉందని మా స్థలంలో దౌర్జన్యంగా వచ్చి గోడను కూల్చారన్నారు.ఉన్నత అధికారులు భవిష్యత్తులో మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా పూర్తి విచారణ చేసి సమస్య పరిష్కరించాలని కోరారు.స్థలానికి ల్యాండ్ కన్వర్షన్ లేకుండా విఎల్టీ వేసిన అధికారులపై చర్యలు ఉంటాయో లేవో వేచిచూద్దాం.నంద్యాల మున్సిపల్ అధికారులకు భారీగా డబ్బులు ఇస్తే ఏదైనా చేస్తారు అనేదానికి ఇది కూడా ఒక ఉదాహరణ గా తీసుకోవచ్చు.







# బాలికల పాఠశాలలో 'జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం'



నంది పత్రిక -ప్యాపిలి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్యాపిలి వైద్యాధికారి డాక్టర్ సాయిశ్రీ,రాఘవేంద్ర గౌడ్ విద్యార్థినులకు నులిపురుగుల వల్ల కలిగే అనర్థాలను వివరించారు.వారు మాట్లాడుతూ విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు పోషకాహార లోపం వల్ల కలిగే రక్తహీనత పట్ల అప్రమత్తంగా ఉండాలనిభోజనానికి ముందు, మరుగుదొడ్ల వాడకం తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని ఆకుకూరలు, కూరగాయలను శుభ్రంగా కడిగి, బాగా ఉడికించిన తర్వాతే తీసుకోవాలని చెప్పులు ధరించడం, ఇంటి వద్ద మరుగుదొడ్లు నిర్మించుకుని వాటిని తప్పనిసరిగా వాడటం ద్వారా వ్యాధులను అరికట్టవచ్చు.97.4% లక్ష్యం పూర్తి అనంతరం విద్యార్థినులకు 400 ఎం.జి. ఆల్బండాజోల్ మాత్రలను పంపిణీ చేశారు. వైద్యుల సమక్షంలో విద్యార్థినులు ఈ మాత్రలను నమిలి మింగారు. మండలంలోని 12 సచివాలయాల పరిధిలో గల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు అంగన్‌వాడీ కేంద్రాల్లో మొత్తం 8143 మంది చిన్నారులకు గాను, 7945 మందికి మాత్రలు వేసి 97.4% పురోగతి సాధించినట్లు అధికారులు వెల్లడించారు. ఈరోజు బడికి రాని విద్యార్థులకు ఈ నెల 24 వతేది నిర్వహించే 'మప్ అప్' కార్యక్రమంలో మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరళదేవి, సి.హెచ్.ఓ.లు సుమతీదేవి, సరోజ, మనోహర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, ఏ.ఎన్.ఎం. అరుణభాయ్, ఆశా కార్యకర్తలు నీలమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రక్తహీనత నివారణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 17 : పిల్లలలో రక్తహీనతను నివారించేందుకు గాను జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం బండి ఆత్మకూరు మండలంలోని విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఒకటి నుండి 19 సంవత్సరముల వయసు లోపల పిల్లలందరికీ మాత్రలను పంపిణీ చేశారు. ప్రైవేట్ పాఠశాలలు అంగన్వాడి కేంద్రాలు, ఆదర్శ పాఠశాలతో పాటు జూనియర్ కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులందరికీ మాత్రలను పంపిణీ చేశారు. బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 6,793 మంది పిల్లలు ఉండగా 6,657మందికి మాత్రలను వేశామని, మండలంలో 98 శాతం మంది పిల్లలకు మాత్రలను వేయడం జరిగింది. వైద్యాధికారులు సవిత భావన రెడ్డి, లక్ష్మీదేవి, మునిస్వామి, రవికుమార్, ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. పార్నపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ లీలావతి ఆల్బెండజోల్ పిల్లలకు మాత్రలు వేశారు. నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3846 మంది పిల్లలు ఉండగా వారిలో 3524 మందికి మాత్రలను ఇవ్వడం జరిగిందని వైద్యాధికారి దినేష్ కుమార్ పేర్కొన్నారు. 93.1% పిల్లలకు మాత్రలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ వెంకటరమణ సూపర్వైజర్ విజయలక్ష్మి,రాజేశ్వరి ఎమ్మెల్యే హెచ్ పి స్వర్ణకుమారి, ఆశవర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వజ్రపు ఆలోచనా ధోరణికి ముగ్ధురాలైంది నాణెం

ఒక రైతు నడుస్తూ పట్నం వెళుతున్నాడు. అతని జేబులో ఒక రాయి, ఒక అయిదు రూపాయల నాణెం ఉన్నాయి. నాణెం కొత్తది తళతళమని మెరిసి పోతోంది. అది నల్లగా గరుకుగా ఉన్న రాయిని చూసి చిరాకు పడింది. పైగా రైతు అడుగుల కుదుపుకి రాయి వచ్చి నాణేనికి తగులుతోంది. అయిదు రూపాయల బిళ్ల ఎగతాళిగా రాయితో ఇలా అంది. "నన్ను తాకకు, దూరంగా, మర్యాదగా ఉండు. నేను నీలా విలువ లేని రాయిని కాను. నన్ను డబ్బు అంటారు. నాతో ఆహార పదార్థాలు, వస్తువులు కొనుక్కోవచ్చు. "ధనమూలం ఇదం జగత్" అంటారు తెలుసుగా?' అంటూ గొప్పలు పోయింది. రాయి 'అలాగా' అన్నట్లుగా ప్రశంసగా చూసింది. ఇక నాణెం రెచ్చిపోయి తన గొప్పలు చెప్పుకోవడం ప్రారంభించింది. తను ఇప్పటి వరకు ఎన్ని చేతులు మారిందీ, తనతో కొనుక్కో దగిన వస్తువులెన్ని ఉన్నాయో వినిపించింది. అన్నింటినీ ప్రశాంతంగా వినసాగింది రాయి.ఇంతలో లేత మొక్కజొన్న పొత్తులు నిప్పులపై కాలుస్తున్న కమ్మటి వాసన వచ్చింది. "ఈ రైతు నన్ను ఆ బండి వాడికిచ్చి ఓ కండె కొనుక్కుంటే బాగుండు. వాడి గల్లా పెట్టెలో నా స్నేహితులతో కలిసి పోతాను. మురికిగా ఉన్న నీతోఉండలేకపోతున్నాను'అంది నాణెం బడాయిగా. ' నిజమే ' ఒప్పుకుంది రాయి నిజాయతీగా. కానీ రైతు నడక ఆగకుండా సాగింది. భోజన సమయానికి ఒక చెట్టు కింద ఆగాడు. అక్కడ కూర్చుని తెచ్చుకున్న మూటవిప్పి గోంగూర పచ్చడి నంచుకుంటూ పెరుగన్నం తిన్నాడు. కాసేపు నడుం వాల్చాడు. ఇంతలోనే లేచి ఎవరితోనో మాట్లాడసాగాడు. ఆ




మాటలను బట్టి పట్నం నుంచి పల్లెకు వస్తున్న అతడి మిత్రుడొకడు ఎదురు పడినట్లుగా నాణేనికి, రాయికి అర్థమైంది. "నీ కోసమే పట్నం బయలుదేరాను మిత్రమా! నా తండ్రి చనిపోతూ ఈ రాయిని నా చేతిలో ఉంచి కన్నుమూశాడు. ఇదేపాటి విలువ చేస్తుందో చెప్పగలవా? నువ్వు రత్నాల వ్యాపారివి కదా" అంటూ జేబులో ఉన్న రాయిని తీసి స్నేహితుడికి చూపించాడు. దాన్ని పరీక్షించిన రైతు మిత్రుడు ఆశ్చర్యంలో తలమునకలయ్యాడు. "ఇది ముడి వజ్రం. సానబెడితే ఈ చుట్టుపక్కల వూళ్లన్నీ కొనేయగలవు" అన్నాడు. ఆ మాటల్ని జేబులోంచి వింటున్న నాణెం తెల్లబోయింది. రైతు కళ్లు సంభ్రమంతో మెరిశాయి. వజ్రాన్ని కళ్లకద్దుకుని తిరిగి జేబులో వేసుకున్నాడు. జేబులో చేరిన రాయిని చూసి నాణెం గౌరవంగా దూరం జరిగింది. తన గొప్పలకి సిగ్గుపడి మౌనంగా ఉంది. రాయి నాణేన్ని స్నేహంగా చూస్తూ "మౌనంగా ఉండిపోయావేం మిత్రమా? నువ్వు గలగలా మాట్లాడుతూ ఉంటే ఎంతో బాగుంది" అంది.నాణెం సిగ్గుతో "నీ విలువ తెలియక బడాయి పోయాను. నన్ను క్షమించు. నువ్వు విలువైన వజ్రానివని ముందే నీకు తెలుసా?' అంది తెలుసన్నట్లు తలూపింది రాయి "మరి నేను అన్ని గొప్పలు పోతుంటే నాకు బుద్ధి వచ్చేలా అసలు విషయం చెప్పలేదెందుకు?" అంది నాణెం. ఇదిగో, ఇందుకే. నాకు సహజమై స్నేహం కావాలి. నువ్వు చూడు. ఇప్పుడు ఎలా వినయంగా, బిడియంగా ఉన్నావో? కృత్రిమత్వం నాకు నచ్చదు. నేను ఎవరో తెలిస్తే నువ్వు నీలా ఉండవు. మన నిజమైన విలువ స్నేహంగా, నిజాయతీగా ఉండే మన ప్రవర్తనని బట్టి ఉంటుంది. డబ్బుతో తూచగలిగేది నిజమైన విలువ అనిపించు కోదు" అంది రాయి. వజ్రపు ఆలోచనా ధోరణికి ముగ్ధురాలైంది నాణెం. చేరువగా వచ్చిన నాణేన్ని ఆదరంగా చూసింది రాయి. మళ్లీ మునుపటిలానే ఎడతెగకుండా నాణెం కబుర్లతో హాయిగా సాగిపోయింది ప్రయాణం! అందుకే ఎవరూ కూడా సంపదనుచూసి స్నేహం చేయకండి! మనసు చూసి స్నేహం చేయండి కేవలం నువ్వు మాత్రమే గొప్ప అనుకుంటే నీ కంటే గొప్ప వాళ్ళు కూడా మీ మధ్య సాధారణంగా గడుపుతూ స్నేహం చేస్తూ ఉంటారు వారితో నీ ప్రవర్తన సరిగా ఉండే లా చూసుకోవాలి

సేకరణ : పి.వి. సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)

## హర్యానా నిట్‌లో తెలంగాణ విద్యార్థి మృతి
## ఉరేసుకుని మృతి చెందినట్లు అనుమానం

హర్యానాలోని కురుక్షేత్రలో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో తెలంగాణకు చెందిన ఓ విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మహేశ్వరం మండలం రంగారెడ్డి జిల్లాకు చెందిన అంగోత్ శివ (19) నిట్ కురుక్షేత్రలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం మధ్యాహ్నం హాస్టల్ గదికి వెళ్లిన శివ.. భోజనానికి రాకపోవడంతో తోటి విద్యార్థులు గదికి వెళ్లి చూశారు. ఈ క్రమంలో, శివ.. సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఉన్నట్లు సమాచారం. కళాశాల యాజమాన్యం దీనిని ఆత్మహత్యగా అనుమానిస్తోంది. విద్యార్థి మృతదేహాన్ని నిట్ సివిల్ హాస్పిటల్‌కు తరలించారు. అయితే, శివ మృతిపై కుటుంబ సభ్యులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిట్ కురుక్షేత్ర క్యాంపస్ ముందు కుటుంబ సభ్యులు పడిగాపులు కాస్తున్నారు. కనీసం ఆస్పత్రి లోపలికి కూడా సిబ్బంది అనుమతించని పరిస్థితి. తమ కుమారుడి మృతిపట్ల కాలేజీ యాజమాన్యం సరిగా స్పందించకపోవడంపై శివ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థి మృతిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# శోభాయమానంగా రథోత్సవం

బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 17 : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఓంకార సిద్దేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో అత్యంత శోభాయమానంగా మంగళవారం సాయంత్రం రథోత్సవ కార్యక్రమం జరిగింది. రథోత్సవాన్ని పూలతో ముస్తాబు చేసి శోభాయ మానంగా తీర్చిదిద్దారు. పరమేశ్వరుడు కొలువైన క్షేత్రంలో రథోత్సవం తిరుగుతూ ఉంటే భక్తులు దీవమైన ఘట్టాన్ని దర్శించుకుని ఆధ్యాత్మిక అనుభూతికి లోనయ్యారు. ఉత్సవమూర్తులైన అమ్మవారిని ప్రతిష్టించగానే "హర హర మహాదేవ" "శంభో శంకర" అంటూ భక్తుల నినాదాలతో ఓంకార పుణ్యక్షేత్రం మారుమ్రోగిపోయింది.చిన్న పెద్ద తేడా లేకుండా భక్తిశ్రద్ధలతో రథోత్సవ కార్యక్రమంలో అందరూ పాల్గొన్నారు. వేలాది మంది భక్తజనం గంటల తరబడి వేచి ఉండి రథోత్సవ కార్యక్రమాన్ని తిలకించి అద్భుతమైన అనుభూతికి లోనై భక్తజనం పులకించిపోయింది. రథోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై జగన్మోహన్ బందోబస్తు చర్యలు చేపట్టారు. ఆలయ నిర్వహణ అధికారి నాగప్రసాద్, చైర్మన్ అల్లె చెన్నారెడ్డి, దేవస్థానం మండలి సభ్యులు, పురోహితులు మృగపాని శర్మ, చక్రపాణి శర్మతో పాటు పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని పరమేశ్వరుని కృపకు పాత్రులయ్యారు.



# గ్రామపంచాయతీ బోర్ యదేచ్ఛగా కబ్జా

**అనుమతులు తీసుకోకుండానే భవన నిర్మాణం. బోరింగు కబ్జా చేసినా అనుమతి లేకుండా నిర్మాణం చేపట్టిన ఇన్చార్జి ఈవో మౌనం వెనుక ఉన్న అంతర్యం ఏమిటి.**

**సిరివెళ్ల (నంది పత్రిక) :** సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట మేజర్ గ్రామ పంచాయతీలో గల బస్టాండ్ సమీపంలో నిత్యం ప్రయాణికులకు ప్రజలకు నీటి అవసరాలను దాహాన్ని తీర్చిన గ్రామపంచాయతీ చేతిపంపు యదేచ్ఛగా కబ్జాకు గురైంది ఎటువంటి అనుమతులు తీసుకోకుండానే నిర్మాణం చేపట్టిన భవన యజమాని బోరింగును సైతం తన నిర్మాణం లోపల బోరింగ్ ను కలుపుకొని ఎవరేం చేయలేరన్నట్టు పబ్లిక్ బోరింగును కబ్జా చేసి వాడు కుంటున్నారు. అనుమతులు ఇవ్వకుండా గ్రామపంచాయతీ బోరింగ్ కబ్జాకు గురైనప్పటికి ఇన్చార్జి ఈవో మౌనం వహించడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటని పలు ప్రశ్నలు సందేహాలు గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. నంద్యాల జిల్లాలో ఇటీవల మేజర్ గ్రామ పంచాయతీలలో అనుమతులు తీసుకాకుండా పనులు చేస్తున్న నిర్మాణాలను నిలిపివేస్తూ చట్టబద్ధంగా నిర్మాణం చేపట్టాలని గ్రామపంచాయతీ జిల్లా అధికారులు ఆదేశిస్తుంటే ఎర్రగుంట్ల మేజర్ పంచాయతీ ఇన్చార్జి ఈవో మాత్రం గత నెల రోజుల నుండి ఎటువంటి చర్యలు తీసుకోకుండా మౌనం వహిస్తున్నారని గ్రామస్తులు తెలియజేశారు.



ప్రస్తుతం ఒక బోరువేయాలన్నా బోర్ మెటీరియల్ బిగించాలన్న వేలాది రూపాయలు ఖర్చు అవుతున్న సందర్భంలో కనీస చర్యలు చేపట్టకుండా అత్త సొమ్ము అల్లుడు దానంచేసిట్లు గ్రామపంచాయతీ ప్రాపర్టీని కబ్జా అవుతున్న ఈఓ పట్టించుకోకపోవడం పట్ల ఎలా పోతే నాకెందుకులే అన్నట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఎంపీడీవో డి ఎల్ పి ఓ వంటి అధికారులు స్పందించి కబ్జాకు గురైన గ్రామపంచాయతీ బోరింగు వ్యవహారాన్ని చర్చించి ప్రాపర్టీ యొక్క రెవెన్యూ రికవరీ చేయాలని అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టిన భవనాన్ని వెంటనే నిర్మాణం ఆపి చట్టబద్ధంగా అనుమతులు పొందిన వెంటనే నిర్మాణం చేపట్టేలా తగిన చర్యలు తీసుకోవాలని ఎర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీ ప్రజలు తెలియజేస్తున్నారు.

# రహదారుల పై గుంతల పూడ్చివేత పనులను వేగవంతం చేయాలి

**రోడ్ల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**కర్నూలు, నంది పత్రిక.....** రహదారుల పై గుంతల పూడ్చివేత పనులను వేగవంతం చేయాలని అదే విధంగా రోడ్ల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో రోడ్లకు సంబంధించిన పాట్ హోల్స్ పనుల పురోగతిపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుంతలు లేని రోడ్లు ('పాట్ హోల్ ఫ్రీ రోడ్స్') నిర్మించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. రోడ్ల పరిస్థితి ఎలా ఉందనే దాని మన జిల్లాకు మంచి ర్యాంక్ తీసుకొని రావాలన్నారు. రోడ్ల మీద గుంతలు పూడ్చే పనులలో బడ్జెట్ ను సద్వినియోగం చేసుకొని సకాలంలో పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదనంగా బడ్జెట్ అవసరమైతే అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలన్నారు. ప్రతిపాదనలు సిద్ధం చేసేటప్పుడు, ఏయే రోడ్లు అత్యంత అధ్వాన్నంగా ఉన్నాయో వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రధాన రహదారులపై దృష్టి పెట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మీ పరిధిలో గుంతలు ఉన్న రోడ్డు పొడవు ఎంత ఉంది అందుకు సంబంధించి బడ్జెట్ ఎంత వచ్చింది? సంబంధిత పని ఎప్పటికి పూర్తవుతుంది? (ఇప్పటివరకు ఎంత పూర్తయింది?) అదనంగా బడ్జెట్ అవసరమైతే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారా లేదా? అనే విషయాలను కలెక్టర్ ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని, గూడూరు మున్సిపల్ కమిషనర్ లను, నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ లను ఆరా తీసి అందుకు సంబంధించిన నివేదికలు సిద్ధం చేసి తనకు పంపాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆర్అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, పంచాయతీ రాజ్ ఇంజినీర్ శ్రీనివాసులు, వీడియో కాన్ఫరెన్స్ లో ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగి రెడ్డి, ఆదోని మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్, గూడూరు మున్సిపల్ కమిషనర్, నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.



## వీతప్పనిసరిగా అల్బెండజోల్ టాబ్లెట్ వేసుకోవాలి

**-వైద్యాధికారులు దీపానాగవేణి, జూబేదా, జబీర్**




**కొత్తపల్లి - నంది పత్రిక :** రెండు సంవత్సరాలు దాటిన చిన్నా, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు తప్పకుండా అల్బెండజోల్ టాబ్లెట్ వేసుకోవాలని వైద్యాధికారులు దీపానాగవేణి, జూబేదా, జబీర్ లు అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి, గోకవరం, ఎర్రమఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని అన్ని పాఠశాలలో అల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్బెండజోల్ టాబ్లెట్ అనేది కడుపులో నులిపురుగులు, టేప్ వార్మ్. ఇతర పరాన్నజీవి ఇన్ఫెక్షన్ల చికిత్సకు ఉపయోగించే యాంటీపరాసిటిక్ మందు అన్నారు. పెద్దలలో ప్రేగు ఇన్ఫెక్షన్లు.. మెదడు వ్యాధి, హైడైటీడ్ వ్యాధి వంటి సమస్యలను నయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పీహెచ్సీ పరిధిలో 97 శాతం, గోకవరం పీహెచ్సీ పరిధిలో 99 శాతం, ఎర్రమఠం పీహెచ్సీ పరిధిలో 91 శాతం విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేశామన్నారు. మిగిలిన వారికి కూడా పూర్తిగా వేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.



# సర్వే పక్కాగా నిర్వహించాలి

**- ఎంపీడీఓ మేరీ**





**కొత్తపల్లి - నంది పత్రిక :** గ్రామాల్లో సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను పక్కాగా నిర్వహించాలని ఎంపీడీఓ మేరి సూచించారు. మంగళవారం కొత్తపల్లిలో నిర్వహిస్తున్న సర్వేను తనిఖీ చేశారు. ఇంటింటికి వెళ్లి సర్వే చేసేటప్పుడు వ్యక్తుల వివరాలు ఆన్లైన నందు తప్పులు లేకుండా నిర్వహించాలన్నారు. ఎమైన తప్పులు చేస్తే ప్రభుత్వ పథకాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. కాబట్టి సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించారలన్నారు.

**నాణ్యమైన గుడ్లు ఇవ్వండి..** అంగన్వాడీ సెంటర్ నందు చిన్నారులకు నాణ్యమైన గుడ్లు ఉడికించి ఇవ్వాలని ఎంపీడీఓ మేరి సూచించారు. స్థానిక అంగన్వాడీ సెంటర్ను తనిఖీ చేశారు. ముందుగా రిజిస్టర్లను పరిశీలించారు. గుడ్ల నాణ్యతను పరిశీలించారు. పగిలిన గుడ్లు చిన్నారులకు ఇవ్వకూడదన్నారు. అదేవిధంగా చిన్నారులకు అల్బెండజోల్ మాత్రలు వేసి వాటి అవశ్యకతను వివరించారు.

## పిల్లల ఆరోగ్యం కోసం నులిపురుగులను నిర్మూలిద్దాం.



**రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 17 (నంది పత్రిక):** చిన్న పిల్లలు మరియు కిషోర బాలల కడుపులో చేరిన నులిపురుగుల వలన పిల్లలలో తీవ్రరక్తహీనత పోషకాహార లోపాలు ఏర్పడి, వారి శారీరక మానసిక ఎదుగుదల కుంటుపడుతుందని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అమర్నాథ్ రెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1నుంచి 19 సంవత్సరాలలోపు పిల్లలు,కిశోర బాలలు తరుచు కడుపులో నులిపురుగుల వలన బాధపడుతుంటారని దీని నివారణ కొసం ప్రతి 6నెలకు ఒక సారి ఆల్బెండజోల్ 400 మీ.గ్రా మాత్ర వేసుకోవలసి ఉంటుందని అన్నారు.నులిపురుగుల భారిన పడకుండా ఉండాలంటే పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ తమ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పెరిగిన చేతి గోళ్లను ఎప్పటికప్పుడు చిన్నవిగా కట్ చేసుకోవాలని,ఆహారం తీసుకోవడానికి ముందు మరియు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత శుభ్రంగా చేతులు సబ్బుతో కడుక్కోవాలని, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయారాదన్నారు.బయట తిరిగేటప్పుడు కాళ్లకు చెప్పులు ధరించాలన్నారు. కూరగాయలు పళ్ళను శుభ్రమైన నీటితో కడిగి ఉపయోగించాలన్నారు. తర్వాత ఆలమూరు ప్రాథమికఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలు కళాశాలలలో ఉన్న 3235మంది విద్యార్థులకు గాను3170 మందికి ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రసూల్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఖాతాలో ఇంద్రేశం

జిల్లాలోని ఇంద్రేశం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. మున్సిపల్ చైర్మన్గా కిషంగుల ప్రమీల, వైస్ చైర్మన్గా పటోళ్ల హరీశ్ రెడ్డి ఎన్నికయ్యారు. ఇంద్రేశం పురపాలికలో మొత్తం 18 వార్డులకుగాను అత్యధికంగా 9 వార్డులను బీఆర్ఎస్ గెలుచుకోగా, ఆరు వార్డులు కాంగ్రెస్, రెండు వార్డులు బీజేపీ, ఒకటి ఇండిపెండెంట్ అభ్యర్థి గెలుపొందారు. కానీ, నిన్న జరగాల్సిన చైర్మన్ ఎన్నికను వాయిదా వేశారు. ఇవాళ ఎన్నిక నిర్వహించగా మున్సిపల్ పీఠాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది.

# పురోహితులకు రక్షణ కల్పించండి ఓ అర్చకుల ఆవేదన



**సిరివెళ్ల(నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని రాజానగరం గ్రామంలో సమాజంలో అర్చకత్వాన్ని దైవాన్ని నమ్ముకొని విధులు నిర్వహిస్తున్న పురోహితులకు రక్షణ కల్పించాలని సిరివెళ్ల మండలం రాజనగరం గ్రామానికి చెందిన తంబళ్ల వీరయ్య శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఆళ్లగడ్డమండలం నల్లగట్ల గ్రామంలోని శ్రీ ఈశ్వర వీరభద్ర స్వామి దేవస్థాన ప్రధాన అర్చకులు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఆయనపై జరిగిన దాడిని వివరిస్తూ కన్నీటిపర్యంతమయ్యారు. 45 సంవత్సరాలుగా అర్చక వృత్తిని దైవాన్ని నమ్ముకొని పురోహితునిగా జీవనం సాగిస్తున్నట్లు తెలియజేశారు. గత శివరాత్రి పండుగ రోజు నల్లగట్ల గ్రామంలోని ఈశ్వర వీరభద్ర స్వామి దేవాలయంలో శివునికి పూజలు చేస్తూ హారతి ఇస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు తన పట్ల అన్యాయంగా అమర్యాదగా ప్రవర్తించి పూజలు చేస్తున్న తనను ఆటంకపరిచారని విలపించాడు. 45 సంవత్సరాల అర్చకత్వం 55 సంవత్సరాల వయసుగల తన పట్ల అవమానకరంగా వ్యవహరించి గుడిలో నుండి గెంటివేశారని తెలియజేశారు. 17 సంవత్సరాల వయసుగల చిన్న కుమారుడు ఇటీవల మృతి చెందగా దుఃఖంలో ఉన్న తమ కుటుంబ సభ్యులకు నల్లగట్లలో తనపై జరిగిన దాడి మరింత కృంగదీసినదని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఈవో మరియు ప్రముఖులు తనకు తను చేసే అర్చక వృత్తికి రక్షణ కల్పించి న్యాయం చేయాలని కన్నీటితో విలపించారు. వీరయ్య కుమారుడు తంబళ్ల దుర్గాప్రసాద్ శర్మ మాట్లాడుతూ వృద్ధుడైన తన తండ్రిపై జరుగుతున్న దాడిని తెలుసుకొని అక్కడికి వెళ్లి దాడి సంఘటనను సెల్ఫోన్ ద్వారా వీడియో తీస్తుండగా తనను విచక్షణ రహితంగా కొట్టి గాయపరిచి వెంబడించారని దుర్గాప్రసాద్ విలపించారు. గతంలో తన పెదనాన్నను సైతం చిత్రహింసలకు గురి చేశారని తన తమ్ముడు మృతి చెందిన సంఘటనపై పలు అనుమానాలు ఉన్నాయని దైవాన్ని నమ్ముకొని అర్చక వృత్తి చేస్తున్న తమను వేధించడం పట్ల సమాజం ఎటువైపు వెళుతున్నదని విలపించారు. నల్లగట్ల గ్రామంలో రెండు దేవాలయాలు ఉండేవని ఒక దేవాలయం నిర్మాణానికి సంబంధించి కోర్టులో కేసు నడుస్తున్నదని కేసు వాపస్ తీసుకోవాలని బెదిరించినట్లు తెలియజేశారు. ఒక గుడికి సంబంధించి కూలదోచినవారు ఇంతవరకు నిర్మాణం చేపట్టలేదని కుల ధోసిన వారు ప్రత్యామ్నాయంగా గుడి నిర్మాణం పూర్తి అయిన తరువాత ప్రస్తుతం ఉన్న గుడిపై ఉన్న కోర్టు కేసును వాపస్ తీసుకుంటామని చెప్పినప్పటికీ వినకుండా తమను అవమానకర రీతిలో దాడులు చేయడం దూషించడం అన్యాయమని విలేకరుల ముందు కుటుంబ సభ్యులు విలపించారు. సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ప్రముఖులు తమ అర్చక వృత్తికి తమకు తగిన రక్షణ కల్పించాలని వీడియో మూలకంగా మీడియా ముందు విలపించారు.

# 12న జరిగే.దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని ఆటో ర్యాలీ



**కర్నూలు నంది పత్రిక.......** దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను నేల 12 జరిగే ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మెకి ఆటో కార్మికులు సంపూర్ణంగా మద్దతు తెలియజేయడం జరిగినది మంగళవారం నాడు. రాజ్ విహార్ నుండి సి క్యాంప్ చెక్ పోస్ట్ దాకా ఆటో కార్మికులు ఆటో ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీని ఏఐటీయూసీ నగర అధ్యక్షులు బి వెంకటేష్ సిఐటియు ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ ఐఎఫ్టియు నాయకులు సురేష్. జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా బి వెంకటేష్ ఆర్ ప్రభాకర్ ఈశ్వర్ మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న రైతు కార్మిక సంఘాలు చేస్తున్నటువంటి సమ్మెకు ఆటో కార్మికులం కూడా సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తూ ఈరోజు ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అదేవిధంగా రాష్ట్రంలో చంద్రబాబు అధికారం రాకముందుకు ఆటో కార్మికులకు ఈఎస్ఐ పిఎఫ్ తో. కూడుకున్న.సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని అదేవిధంగా ఎటువంటి షరతులు లేకుండా వాహన మిత్ర అమలు చేస్తామని హామీ ఇచ్చినటువంటి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను తుంగలో తొక్కడం జరిగింది రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సులు ఏర్పాటు చేసి అప్పటినుండి ఆటో కార్మికులకు జీవన ఉపాధి చాలా ఇబ్బంది అయినది. ఆటో కార్మికులు పిల్లలకు చదువులకు డబ్బులు లేక చాలా తీవ్రమైన ఇబ్బందులు పాలవుతున్నారని వారు అన్నారు.ఆటో కార్మికులు . కావున రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులను దృష్టిలో ఉంచుకొని ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డు ద్వారా సొంత గృహాలు ఏర్పాటు చేసి ఆటో కార్మికులకు ఉచిత విద్యను అందించాలని అదేవిధంగా ఆటోనగర్ ఏర్పాటు చేసి చెయ్యాలని. ఆటో కార్మికులకు నెలకు జీవన ఉపాధి కింద ప్రతి ఆటో కార్మికునికి నెలకు 10.000.వేల రూపాయలు ఇచ్చి.రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటువంటి షరతులు లేకుండా వాహన మిత్ర ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వాహన మిత్ర తక్షణమే అమలు చేయాలని జీవో నెంబర్ 21 31ని రద్దు చేయాలని పాత లైసెన్సులను యధావిదంగా ఉండేవిధంగా అమలు చేయాలని దేశవ్యాప్తంగా ఈనెల 12న జరిగే సమ్మెలో ఆటో కార్మికులు కర్నూలు నగరంలో సంపూర్ణంగా ఆటోలు స్వచ్ఛందంగా ఆటోలను. బంద్ చేస్తున్నాము అందుకే సమ్మెను ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలోని ఏఐటీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ఆర్ కృష్ణారెడ్డి రాము. సహాయ కార్యదర్శులు నాగరాజ్. ఈశ్వర్ రెడ్డి అబ్బాస్ రత్నం షేక్షావలి కొండల్ రమణ శీను ఐ ఎఫ్ టివి నాయకులు సురేష్ నాయక్ సిఐటియు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పరివార్ ఇన్ ఫ్రా ప్రాజెక్టులో మోసపోయానని ఓ మహిళ డిఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు



**కర్నూలు నంది పత్రిక...** కర్నూలుకు చెందిన రామలక్ష్మమ్మ 2024 సంవత్సరం లో పరివార్ ఇన్ ఫ్రా ప్రాజెక్టులో 3 లక్షల 50 వేల రూపాయలకు ఓర్వకల్లు సమీపంలో 3 సెంట్ల స్థలం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అగ్రిమెంట్ ప్రకారం నెలకు 3,500 రూపాయలు వంద నెలలు ఇస్తామని యజమాని జాకీర్ బాష వ్రాసి ఇచ్చారని ఆమె తెలిపారు. అగ్రిమెంట్ ప్రకారం కేవలం ఎనిమిది నెలలు మాత్రమే 3,500 చెల్లించారని సంవత్సరం నుంచి డబ్బులు ఇవ్వడం లేదన్నారు. ఈవిషయంపై జాకీర్ ను ఏజెంట్ గోఖరి ను సంప్రదించగా మనీ బ్యాక్ ఇవ్వడం లేదని ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకో మని అసభ్యంగా ప్రవర్తించారని భాదితురాలు తెలిపారు. డిఎస్పీ స్పందించి తనకు న్యాయం చేయాలని కోరారు. తన డబ్బులు3లక్షల 50 వేల రూపాయలు తిరిగి ఇప్పించాలని రామ లక్ష్మమ్మ కోరారు.

## ప్రజల గుండెల్లో చెరగని ముద్ర కేసిఆర్ ది.

**ఉద్యమం, పాలనలో అందరికీ ఆదర్శం కేసిఆర్.**

**కేసముద్రం, ఫిబ్రవరి 17(నంది పత్రిక):** తెలంగాణ రాష్ట్ర సాధనకు కంకణ బద్ధుడై, అలుపెరుగని ఉద్యమంతో తెలంగాణ స్వరాష్ట్ర కాంక్షను తీర్చి, పదేళ్ల పాలనలో దేశంతో పాటు ప్రపంచ గుర్తింపు సాధించడంలో తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తి, పాలన దక్షత ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి మోడెం రవీందర్ గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని కల్వల గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కుదురుపాక ఉపేందర్, సీనియర్ నాయకులు సింగంశెట్టి ఏకాంతం, వేముల విష్ణు, చిరగాని సాయిలు, నల్లమాస శ్రీనివాస్, రాజుల గుట్టయ్య, చీకటి సతీష్, మూరగుండ్ల గాలయ్య, ఎదునూరి నరేష్, మాచర్ల గణేష్, గొట్టం ప్రభాకర్, నర్రా బిక్షం, సంగ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి మానసిక ఒత్తిడిని అదిగమించేలా ప్రేరణ ఇవ్వాలి

## ప్రిన్సిపాల్ డా. ఎస్. లలిత

బనగానపల్లె ఫిబ్రవరి 17నందిపత్రిక ప్రతి విద్యార్థి కి విద్యార్థి దశలో ఏర్పడే మానసిక ఒత్తిడిని అదిగమించేలా అధ్యాపకులు ప్రేరణ ఇవ్వాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. లలిత పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు , ప్రిన్సిపాల్ చాంబర్‌లో విద్యార్థుల మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నియంత్రణ, భద్రతా చర్యలపై అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఎస్. లలిత మాట్లాడుతూ, విద్యార్థుల్లో పరీక్షల ఒత్తిడి, భవిష్యత్తుపై ఆందోళన, ఆర్థిక సమస్యలు, కుటుంబ పరిస్థితుల వల్ల మానసిక ఒత్తిడి పెరుగుతోందని . విద్యార్థులు ధైర్యంగా ముందుకు సాగి ఒత్తిడిని జయించేలా ప్రేరణ ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో సుప్రీంకోర్టు సూచనలు, యూ .జి . సి మార్గదర్శకాల ప్రకారం కళాశాల స్థాయిలో అమలు చేయాల్సిన చర్యలపై చర్చించారు. ముఖ్యంగా కళాశాల ప్రాంగణంలో సైకలాజికల్ కౌన్సెలింగ్ కేంద్రాల ఏర్పాటు, అధ్యాపకులతో మెంటార్‌షిప్ వ్యవస్థ, జీవన నైపుణ్యాలపై సదస్సులువర్క్‌షాపులు, కమ్యూనికేషన్ స్కిల్స్, సమయపాలన, ఒత్తిడిని తట్టుకోవడం, ఆర్థిక అక్షరాస్యత వంటి అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. అదేవిధంగా కెరీర్ కౌన్సెలింగ్, ఇంటర్న్‌షిప్ కార్యక్రమాల పెంపు ద్వారా విద్యార్థులకు భవిష్యత్తు లక్ష్యాలపై స్పష్టత కల్పించాలని పేర్కొన్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలను అంచనా వేసేందుకు తరచూ సర్వేలు నిర్వహించాలని సూచించారు. అలాగే స్టూడెంట్ క్లబ్‌ల ఏర్పాటు ద్వారా సాంస్కృతిక, క్రీడా, సేవా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల మధ్య సామాజిక అనుబంధం, నాయకత్వ లక్షణాలు పెంపొందించాలని తెలిపారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా ర్యాగింగ్ నియంత్రణ, వివక్ష నివారణ, మహిళా భద్రత, విద్యార్థుల ఫిర్యాదుల పరిష్కార కమిటీలు నిరంతరం క్రియాశీలంగా ఉండేలా చూడాలని సూచించారు. విద్యార్థి ఆత్మహత్య లేదా అసహజ మరణ ఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం, సంబంధిత అధికారులకు నివేదికలు పంపడం తప్పనిసరి అని తెలిపారు. అలాగే పెండింగ్ స్కాలర్‌షిప్‌లను నాలుగు నెలల్లోగా క్లియర్ చేయాలని చేయాలనీ ఆదేశాలున్నాయని , స్కాలర్‌షిప్ ఆలస్యం కారణంగా విద్యార్థులను పరీక్షలకు అడ్డుకోవడం లేదా హాస్టల్ నుంచి తొలగించడం వంటి చర్యలు చేయరాదని స్పష్టం చేశారు. చివరగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో మానసిక ఆరోగ్యం కీలకం. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా, ఆనందంగా చదువుకునే వాతావరణాన్ని కళాశాల కల్పిస్తుంది" అని తెలిపారు.




# రుద్రవరం గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి... ఇంచార్జి ఈవో రామకృష్ణ




రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 17 (నంది పత్రిక): రుద్రవరం గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రజల సహకరించాలని ఇన్చార్జి ఈవో రామకృష్ణ తెలిపారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇంచార్జి ఈవో రామకృష్ణ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, ముఖ్యంగా 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులను వ్యాపారులు, ప్రజలు సకాలంలో చెల్లించి సహకరించాలని కోరారు. గత 5 నెలలుగా తాను ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి తాగునీరు, పారిశుధ్యం మరియు వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామని, భవిష్యత్తులో ఈ సేవలను మరింత పటిష్టం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం సిబ్బంది కొరత ఉన్నప్పటికీ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులతో పన్నుల వసూలు ప్రక్రియను కొనసాగిస్తున్నామని, రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఏప్రిల్ 20 నుండి 22 వరకు గ్రామంలో జరగనున్న పెద్దమ్మతల్లి జాతరను పురస్కరించుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా లైటింగ్, పారిశుధ్యం మరియు తాగునీటి వసతులను కట్టుదిట్టంగా ఏర్పాటు చేస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సునీల్ కుమార్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధే లక్ష్యం సహకార బ్యాంకు సందర్శించిన డీసీసీ చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి

పోరుమామిళ్ల ఫిబ్రవరి 17 (నంది పత్రిక ):బద్వేల్ నియోజకవర్గం, పోరుమామిళ్ల మండలంలోని సహకార బ్యాంకును కడప డిస్ట్రిక్ట్ సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ (డీసీసీ బ్యాంక్) చైర్మన్ మంచూర్ సూర్యనారాయణ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 106 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ రైతుల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. రైతులకు సబ్సిడీ లోన్లు అందించడం ద్వారా పశుసంవర్ధక రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని, ముఖ్యంగా ఎద్దులు, గేదెలు, మేకలు వంటి వాటి పెంపకానికి రుణాలు ఇచ్చి రైతులకు లాభం చేకూర్చుతున్నామని చెప్పారు. దీనివల్ల ప్రతి రైతు తన ఆదాయాన్ని పెంచుకునే అవకాశముంటుందని వివరించారు.ప్రస్తుతం 75 సొసైటీలు, 28 బ్రాంచ్‌లు ఉన్నప్పటికీ, కమర్షియల్ బ్యాంకులకు దీటుగా గోల్డ్ లోన్



సదుపాయం అందిస్తున్నామని తెలిపారు. త్వరలో పోరుమామిళ్లలో కూడా తక్కువ వడ్డీతో గోల్డ్ లోన్ సేవలను విస్తరించనున్నట్లు చెప్పారు. రైతులకు తక్కువ ధరలో యూరియా సరఫరా చేయాలనే ఉద్దేశంతో ఇప్పటికే జాయింట్ డైరెక్టర్ (జె.డి), జిల్లా కలెక్టర్‌లను కలిసి చర్చించామని తెలిపారు. ప్రతి మండలానికి 50 నుంచి 100 టన్నుల వరకు ఎరువులు సరఫరా చేయడానికి అధికారులు హామీ ఇచ్చారని వెల్లడించారు. ప్రతి సహకార సొసైటీని పెద్ద ఎరువుల షాపుగా అభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నారు.రైతుల సూచనలు తీసుకొని వారికి అవసరమైన మంచి పనిముట్లు కూడా అందజేస్తామని, వ్యవసాయ పనులు సులభంగా సాగేందుకు సహకార బ్యాంకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. రైతులతో పాటు వ్యాపారస్తులకు కూడా తప్పకుండా రుణాలు అందిస్తామని, కమర్షియల్ బ్యాంకులకు దీటుగా సేవలు అందించడమే తమ లక్ష్యమని అన్నారు. వ్యవసాయ రంగానికి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 10 శాతం బడ్జెట్ కేటాయించడం సంతోషకరమైన విషయమని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సహకార బ్యాంకుల ద్వారా రైతులు అప్పుల భారాన్ని తగ్గించుకొని, స్వావలంబనతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

# 20న శ్రీశ్రీశ్రీ మారెమ్మ సహిత సుంకుల పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట...!

### - వడ్డెమాను లో 19న దేవతా విగ్రహముల ఊరేగింపు

### - జయప్రదం చేయాలని గ్రామ ప్రజలకు పిలుపు



నందికొట్కూరు ఫిబ్రవరి 17(నంది పత్రిక) మండల పరిధిలోని వడ్డెమాను గ్రామంలో ఈనెల 20వ తేదీన శ్రీశ్రీశ్రీ మారెమ్మ సహిత సుంకుల పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ఉదయం 9:50 నిమిషములకు మేషలగ్న శుభ పుష్కరాంశమునందు మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందని గ్రామ పెద్దలు పోచా నాగిరెడ్డి తెలిపారు. 18వ తేదీన సాయంకాల ప్రదోష పూజలు, మండప అవహన పూజలు, వాస్తు ,నవగ్రహ యోగిని మండప దేవత అవాహనము, అగ్ని ప్రతిష్టాపనము, తీర్థ ప్రసాదములు వేద ఆశీర్వచనము( సాయంకాలం జలాధి వాసము ) 19వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు గ్రామంలో దేవతా విగ్రహాలు ఊరేగింపు జరుగుతాయని తెలిపారు. గ్రామ పెద్దలు భక్తులు అందరూ విశేషముగా పాల్గొని మీ యొక్క భక్తిని స్వామి అమ్మవార్ల యందు నిలిపి వారి ఆశీర్వాదం పొందగలరని కోరుతున్నాము.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



బద్వేల్ ఫిబ్రవరి 17 నంది పత్రిక ):బద్వేల్ మండలం, బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ, మండల అభివృద్ధి శాఖ మరియు ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది సంయుక్తంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ జి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ, నులిపురుగులు ఎలా వ్యాప్తి చెందుతాయో వివరించారు. వాటి నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం ఎంతో ముఖ్యమని, అలాగే చేతుల శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాల్సిన అవసరం ఉందని విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం చెన్నకేశంపల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థికి మధ్యాహ్న భోజనం అనంతరం ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు.బద్వేల్ డివిజనల్ ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. మల్లేష్ పాఠశాలలు మరియు అంగనవాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ, చేతుల శుభ్రత పాటింపు, అలాగే ఎటువంటి ప్రతికూల ప్రభావాలు (అడ్వర్స్ ఈవెంట్స్) ఉన్నాయా అనే అంశాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ప్రమీల, మండల వైద్యాధికారులు డాక్టర్ జి. రాజేష్ కుమార్, డాక్టర్ వినయ్ కుమార్, డాక్టర్ శ్రీనివాసులు, మండల పరిపాలనా అధికారి శర్మ, బద్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ నర్సింహారెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, హెల్త్ అసిస్టెంట్ వి. జనార్ధన్ రావు, ఏఎన్ఎం భానుమతి, ఆశా కార్యకర్త సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి

పోరుమామిళ్ల ఫిబ్రవరి 17 (నంది పత్రిక ): పోరుమామిళ్ల మండలం, పోరుమామిళ్ల గ్రామం నడిబొడ్డులో ఉన్న అతి పురాతన శివాలయం శ్రీ బాలా త్రిపురసుందరి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి తన సతీమణి సురేఖ సతితో కలిసి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ దేశాయి శారదమ్మ కూడా పాల్గొన్నారు. వారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, ఎంతో విశిష్టత కలిగిన ఈ శివాలయంలో పూర్వీకుల కాలం నుంచి నిత్య పూజలు, నైవేద్య కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయని తెలిపారు. కార్తీక మాసంలోను, మహా శివరాత్రి పర్వదినాన వేలాది మంది భక్తులు స్వామివారి పూజల్లో పాల్గొని ఆశీస్సులు పొందుతున్నారని చెప్పారు. పండుగ రోజుల్లో దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఆలయం గతంలో సింగల్ రెడ్డి ఓబుల్ రెడ్డి కుటుంబ ఆధ్వర్యంలో కొనసాగుతూ వచ్చిందని, ప్రస్తుతం వారి వారసులుగా కత్తెరగండ్ల సత్యనారాయణ రెడ్డి ధర్మకర్తగా ఆలయ నిర్వహణ బాధ్యతలు చేపడుతున్నారని తెలిపారు. ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ భక్తులకు మరింత సౌకర్యాలు కల్పిస్తున్నదని అన్నారు. భక్తులకు ప్రతిరోజూ నిత్య పూజలు, నైవేద్య కార్యక్రమాలు నిర్వహిస్తూ స్వామివారి సేవలు అందుబాటులో ఉంచుతున్నారని వివరించారు. రాత్రి 10:45 గంటల నుండి తెల్లవారుజామున 2:30 గంటల వరకు నిర్వహించిన లింగోద్భవ కార్యక్రమంలో నాగార్జున రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.





# ప్రతి రైతుకి ఫార్మర్ ఐడి తప్పనిసరి

### - ఏ వో అమ్మిరున్నిసా బేగం

కొత్తపల్లి – నంది పత్రిక : ప్రతి రైతు కి ఒక ఐడి తప్పనిసరి అని, వ్యవసాయశీ సంబందించిన పథకాలు ఫార్మర్ రిజిస్టర్ తో ముడిపడి ఉన్నయని ఏ వో అమ్మిరున్నిసా బేగం తెలిపారు మంగళవారం గువ్వలకుంట గ్రామశీలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఏ వో మాట్లాడుతూ రబీ ఈ–పంట నమోదు పూర్తి అయిన రైతులు వేసిన పంటకి వేలిముద్ర కచ్చితంగా వేయాలి సూచించారు అనంతరం గ్రామం లోని రైతు సేవ కేంద్రం లో రైతులకి ఫార్మర్ ఐడి క్రియేట్ చేయడం జరిగింది. ఏపిఏఐఎంఎస్ యాప్ ని రైతులు వాడడటం వల్లన పంట యొక్క సమగ్ర సస్య రక్షణ ఏ విధంగా నిర్వహించాలి, రైతు సేవ కేంద్రం ద్వారా అందిస్తున్న ప్రభుత్వం పథకాలు గురించి సమాచారం అందిబాటులో ఉంటుందిన్నారుఈ సమావేశంలో రైతు సేవ సిబ్బంది గోవర్ధన్,రైతులు పాల్గొన్నారు.



# మైనార్టీ నాయకుడి మృతికి మాజీ ఎమ్మెల్యే నివాళి

బనగానపల్లె ఫిబ్రవరి 17నందిపత్రిక బనగానపల్లె మండలం హుస్సేనాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ పార్టీ మైనారిటీ నాయకుడు గడ్డం లాలు సాహెబ్ (వయసు 75 సంవత్సరాలు) అనారోగ్యం కారణం తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి మంగళవారం వారి స్వగృహానికి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.కార్యక్రమం లో, అవుకు మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి , ఎర్రగుడి రామ సుబ్బారెడ్డి మాధవరెడ్డి, హనీఫ్ భాష,శివనారాయణ తదితరులు ఆయన వెంట ఉన్నారు



## గంజాయితో మహాశివుడికి అపచారం

శివరాత్రి పర్వదినం వేళ గంజాయి బ్యాచ్ రెచ్చిపోయింది. దేవాలయం వద్ద శివునికి గంజాయిని ప్రసాదంగా సమర్పించబోయారు కొందరు ప్రబుద్ధులు. అంతేకాదు.. దీనిని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆ వీడియో కాస్తా వైరల్‌గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు.. సదరు వ్యక్తుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయాన్ని నేరుగా హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌కి దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంపై సీరియస్‌గా స్పందించిన సీపీ సజ్జనార్.. వీడియోలోని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసు సిబ్బందిని ఆదేశించారు. సీపీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు.. సదరు గంజాయి బ్యాచ్‌ను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని శంషాబాద్ ధర్మగిరి దేవాలయం వద్ద మహా శివునికి గంజాయిని ప్రసాదంగా పెడుతున్నామంటూ కొందరు యువకులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దేవుడికి అందరూ కొబ్బరికాయ కొడితే.. తాము ప్రత్యేకంగా గంజాయి పెడుతున్నామంటూ వీడియోలో వివరించారు.

# అభివృద్ధికి నోచుకోని ముచ్చట్ల మల్లికార్జున స్వామి దేవస్థానం.

### దశాబ్దాలు గడుస్తున్న గాలిగోపురం, రథానికి మరమ్మత్తులు చేయని వైనం శిథిలావస్థకు చేరుకున్న గోపురం, రథం

బేతంచెర్ల ఫిబ్రవరి 17 ( నందిపత్రిక ). బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామ పరిధి హెచ్ కొట్టాల గ్రామ బస్ స్టాప్ నుండి 4 కిలోమీటర్ల దూరంలో వెలసిన పురాతన శైవ క్షేత్రం, ముక్కోటి దేవతలు దివి నుండి భువికి దిగి వచ్చి ముచ్చటగా సంభాషించుకొని తిరుగాడిననేల, సాక్షాత్తు దేవతలు కొలిచిన శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి కొలువైన ముచ్చట్ల దేవస్థానం అభివృద్ధికి నోచుకోవడం లేదు అని భక్తులు మంగళవారం విలేకరులకు తెలిపారు. మహా శివరాత్రి దినోత్సవం సందర్భంగా,అనేక మంది భక్తుల మధ్య స్వామి వారి రథోత్సవ కార్యక్రమం మంగళవారం వైభవంగా జరిగింది. అనంతరం స్వామి వారి భక్తులు మాట్లాడుతూ. 11 వ శతాబ్దం 1176 సంవత్సరాల చరిత్ర కలిగి చాణక్య మహారాజులు నిర్మించిన దేవాలయం , అగస్త్య మహాముని శివలింగం ఏర్పాటు చేశారు అని, ముక్కోటి దేవతలు



ముచ్చటించుకునే క్షేత్రం ఈ ముచ్చట్ల మల్లికార్జున స్వామి దేవాలయం అని వారన్నారు. ఇంత చరిత్ర గల ముచ్చట్లు మల్లికార్జున స్వామి గాలిగోపురానికి ఉన్న బొమ్మలు మరియు స్వామివారి రథం శిథిలావస్థకు చేరుకున్నాయని భక్తులు వాపోయారు. స్వామివారికి 40 ఎకరాలు మాగాని ఉందని, ఆ భూముల నుండి ప్రతి సంవత్సరం దాదాపు 80,000 రూపాయలు ఆదాయం వస్తుందన్నారు. ఏది ఏమైనా సంబంధిత అధికారులు స్పందించి ఇంత చరిత్ర గల ముచ్చట్ల దేవస్థానం ఆలయంలో ఉన్న గాలిగోపురం, రథోత్సవం ను మరమ్మత్తులు చేయించి , దేవస్థానాన్ని అభివృద్ధి బాటలో నడపాలని భక్తులు విన్నవించుకుంటున్నారు.ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు ఈ దేవాలయ అభివృద్ధికి పాటు పడాలని ప్రజలు భక్తులు కోరుకొనుచున్నారు.



# వైశ్యులంటే ఇంత చులకన భావమా..

**నంద్యాల ప్రజలకు ఆదుకుంటే పాపమా..లేదు.**
**పేద, బడుగు బలహీన వర్గాలను ఆర్థికంగా ఆదుకోవడం ఒక శాపమా...**

నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 17 ( నంది పత్రిక ) నంద్యాల వాసి శ్రీ గోళ్ళ రాజేష్ ప్రముఖ పారిశ్రామికవేత్త,సామాజికవేత్త గత నాలుగు నెలలుగా చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి ఓర్వలేక కొంతమంది పెద్దలము,గొప్పవాళ్ళమని చెప్పుకొని తిరిగేవాళ్లు నామీద తప్పుడు ప్రచారాలు చేస్తూ నన్ను మానసికంగా ఇబ్బంది పెడుతున్నారు. అటువంటి పెద్దవాళ్ళను నేను ఎదురుకోలేను ఎందుకు అంటే నేను వాళ్ళంత పెద్ద మనిషిని కాదు వాళ్లకు ఉన్నంత చెడ్డ మనసు నాకు లేదు. ఈ సేవా కార్యక్రమాలను ఏదో రకంగా నిలిపివేయడానికి ప్రేరేపిస్తూ ఉన్నారు. అటువంటి వారికి నేను ఒకటే సమాధానం చెప్ప దలుచుకున్నాను. ఈ సేవా కార్యక్రమాలు ఇలాంటి పెద్ద మనుషులు చేయూతనిచ్చి చేస్తే గర్వంగా ఉంటుంది. అప్పుడు ప్రజల ముందుకు బేషరతుగా నేనే వచ్చి వీళ్ళు పెద్ద మనుషులు వీళ్లు పెద్ద గొప్పవాళ్ళని చెప్పగలను. ఇలాంటి చిల్లర పనులకు సమయం వెచ్చించే బదులు ప్రజలకు ఏదో ఒకటి సేవ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి తప్పుడు ప్రచారాల్లో నా కుటుంబ దాయాదులు కూడా అందరి కంటే ముందు ఉన్నారు అని చెప్పుకోవడానికి సిగ్గుగా ఉంది. వాళ్లకు ఒకటే నా విన్నపం గతంలో ఏదో చేశాను ఇలాంటి తప్పుడు ప్రచారాల కంటే మీరు సేవ చేసి మీరు ముందుకు వచ్చి మాట్లాడండి అప్పుడు నేను కూడా గర్వంగా నా కుటుంబ వంశస్తులు అని చెప్పుకుంటాను. బయట మనుషుల్ని తిట్టే బదులు ఇంట గెలిచి రచ్చ గెలచమన్నారు పెద్దలు. అలాంటి ఇంటికి పేర్లు కూడా నేను వాడడం లేదు దయచేసి ఇది గమనించగలరు. అటువంటి పెద్ద మనుషులకు గాని నాకు గాని ఎటువంటి సంబంధాలు లేవు వాళ్ళు వాళ్ళ పేర్లు గొప్పగా చెప్పుకోవడంలో ఉన్నంత శ్రద్ధ వాళ్ళ వ్యాపారం మీద పెట్టుకుంటే బాగుంటుంది.గతంలో నేను నా స్నేహితులు కోసం తెలిసీ తెలియనీ వయస్సులో కొన్ని తప్పులు చేసింది కూడా వాస్తవమే నా తప్పులుద్దుకొని అన్ని క్లియర్ చేసినా కూడా నా మీద బురదజల్లే కార్యక్రమం జరుగుతుంది. ఇది ప్రజలు గమనించగలరు ఇలాంటి తప్పుడు ప్రచారం చేసే వాళ్లకు తగిన బుద్ధి ప్రజలే సమయం వచ్చినప్పుడు చెప్తారని ఆశ భావం వ్యక్తం చేస్తున్నాను. నంద్యాల ప్రజలకు సేవలు చేస్తూ ఉంటే కొంత మంది పెద్దమనుషలం అనుకునే వారు ప్రజల విశ్వాసం ఏంటో ప్రజలు తిరగబడితే ఎలా ఉంటుందో దాని పరిణామాలు త్వరలో మీరే తెలుసుకుంటారు. నోరు ఉంది కదా అని ఏది పడితే అది కొంతమంది ముందర అవాకులు, చెవాకులు మాట్లాడుతూ ప్రజలను తప్పుడు దోవ పట్టిస్తున్న వెధవలకు తగిన గుణపాఠం త్వరలోనే చెప్తానని మనవి చేస్తున్నాను. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసినంత మాత్రాన నాకు ఎలాంటి బాధ గాని ఏమీ లేదు ఎందుకంటే ఒక సామెత ఉంది ఆకాశం పైన ఉమ్మితే ఆ ఉమ్ము నీ మొహం మీద పడతాదని గమనించగలరు. ఇలాంటి ప్రచారాలు కొంతమంది పార్టీల నాయకులు కూడా చేయడం గమనార్హం. మేము నాయకులం మేము చెప్పింది జరుగుతది అనే భ్రమలో బతుకుతున్న వారికి త్వరలో నోటికి వారికీ సమాధానం కచ్చితంగా ఇస్తాను అని పత్రికా ముఖంగా తెలియజేస్తున్నాను. ఒక గ్రామానికి చెందిన ఒక రెడ్డి గారు ఆయన ఎక్కడో కోల్పోయి నా మీద బురద జల్లాలని వారి వ్యక్తిగత విషయాలను నా మీద రుద్ది నన్ను మానసికంగా మరియు ప్రజలలో ఆదరణ చూసి తట్టుకోలేక నాకు అన్ని కోట్లు బాకీ, ఇన్ని కోట్లు బాకీ అని చెప్పుకొని తిరుగుతున్న ఈ రెడ్డి గారు కూడా బహిరంగంగా ఆయన దగ్గర ఉన్న ఆధారాలను బయటపెట్టితే నేను నిజంగా తప్పు చేస్తే సరిదిద్దగలనని పత్రిక ముఖంగా తెలియజేస్తున్నాను. ఇలాంటి పనికిమాలిన పనులు చిల్లర వేషాలు వేసుకొని తిరిగే వాళ్ళు కూడా నాయకులు అది మన ఖర్మ.నంద్యాల నియోజకవర్గ ప్రజలందరికీ నా ఒక విన్నపం ప్రజలకు సేవ చేస్తున్నది కూడా వ్యాపారంగా చూసే ఇలాంటి పెద్ద నాయకులు,ఇలాంటి పెద్ద మనుషులను ఉన్నంతకాలం సామాజికంగా ఎవరు సమతుల్యం ఉండదు ఇటువంటి వారిని గుర్తించి వారి నాయకత్వాన్ని వారి మనుగడును తిరస్కరించాలని ప్రజలను గుర్తు చేస్తున్నాను. ఇక్కడ ఓ నాయకుడు నాతో మాట్లాడిన మాట ఒకటే ప్రజలకు ఎంత సేవ చేసినా ప్రజలకు వారికి విశ్వాసం ఉండదు అనే ఒక మాట నా మనసుకు ఎంతో ఆవేదన కలిగింది. పత్రిక



ముఖంగా ఇటువంటి వారిని గుర్తించి వారి వారి విలువ నంద్యాల నియోజకవర్గ ప్రజలు తెలీయజేయగలరనీ ప్రజలకు విన్నవిస్తున్నాను. ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎలక్షన్ ప్రజలకు వరం కావాలి గాని ఇలాంటి చెత్తా,చెదారం ఇటువంటి పనిలేని పనులు చేయడం వారిని ప్రజలు ఎవరు నమ్మరు. అటువంటి నాయకుల్ని దూరం పెట్టండి అది మనం భావితరాలకు ఇచ్చే ఒక వరం.ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎలక్షన్ కి మేము డబ్బులు ఇచ్చాము మేము మిమ్మల్ని కొన్నాము మేమేం చెప్తే అది జరగాలని నీ అంత పోకడలకు పోతున్న నాయకులకు ఇది ఒక గుణపాఠం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నేనేం పాలిటిక్స్ చేయడం లేదు నేనేం రాజకీయాలకు రాలేదు అయినా నా మీద ఇటువంటి బురద చల్లడం జరుగుతున్న మూర్ఖులకు ఇది ఒక గుణపాఠంగా ప్రజలు తీరుగాబడితే ఏమవుతుంది అని ప్రజలు ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకులని ప్రజలే నిర్ణయిస్తారు. ఇలాంటి తప్పుడు,ఇటువంటి తప్పుడు ప్రచారం చేసే మనుషులని కచ్చితంగా న్యాయపరంగా వారికి సమాధానం త్వరలోనే ఇస్తాను.

## బాక్సైట్ ఊసెత్తితే గిరిజన ప్రజానీకం తో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ఉద్యమం తప్పదు..

**వైసీపీ గిరిజన విభాగం కార్యదర్శి కాండ్లావత్ శ్రీనివాస్ నాయక్**

బనగానపల్లె ఫిబ్రవరి 17నందిపత్రిక గిరిజన ప్రాంతాల్లో బాక్సైట్ తవ్వకాల ఊసెత్తితే గిరిజనులతో కలిసి సంప్రదాయ బాణాలతో తరిమికొడతామని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాండ్లావత్ శ్రీనివాస్ నాయక్ హెచ్చరించారు. మంగళవారం నాయక్ విలేకరులతో మాట్లాడాతూ 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం బాక్సైట్ సంపదను దోచుకునేందుకు కుట్రపన్నిందని, సీఎం చంద్రబాబు బాక్సైట్ ను దోచుకోవడమే లక్ష్యంగా జీవో నంబర్ 97ను జారీ చేసి, గిరిజనులకు అన్యాయం చేసే చర్యలకు పాల్పడ్డారని చెప్పారు. ఆసమయంలో ప్రతిపక్ష నేత హోదాలో తమ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి బాక్సైట్ వ్యతిరేక పోరాటానికి మద్దతునిచ్చి, చింతపల్లిలో గిరిజనులతో కలిసి ఉద్యమం చేశారని తెలిపారు. 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ విజయం సాధించి, అధికారంలోకి రాగానే గిరిజనులకు ఇచ్చిన మాట మేరకు సీఎం హోదాలో వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి బాక్సైట్ అనుకూల జీవో 97ను రద్దు చేసి గిరిజనుల సంపదకు రక్షకుడిగా మారారని ఆయన గుర్తు చేశారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన సీఎం చంద్రబాబు బాక్సైట్ ను తవ్వుకునే కుట్రలకు పాల్పడడం అన్యాయమన్నారు. అనంతగిరి, అరకులోయ, చింతపల్లి, జీకే వీధి, గుర్తెడు ప్రాంతాల్లోని నిక్షిప్తమైన 615 మిలియన్ టన్నుల బాక్సైట్ సంపదను దోచుకోవడానికి ప్రయత్నిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బాక్సైట్ తవ్వకాలకు అడ్డువస్తున్నారనే ఆపరేషన్ కగారు పేరుతో మావోయిస్టులను అణిచి వేస్తున్నారని, అయితే ఆదివాసీలను మాత్రం అంతం చేయలేరన్నారు. గిరిజన సంపదను దోచుకోడానికి యత్నిస్తే ఆదివాసీలంతా అల్లూరి సీతారామారాజు వలే మహోన్నత పోరాటం చేస్తారని చెప్పారు. కూటమి నేతలకు ఓటుతోనే గిరిజనులమంతా తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. జిల్లాలో ఖనిజాల తవ్వకాలకు చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని నాయక్ డిమాండ్ చేశారు.

## ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



శిరివెళ్ల :(నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని రాజనగరం గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు జాతీయ నులిపురుగుల నివారణ వారోత్సవాలను పురస్కరించుకొని అంగన్వాడి టీచర్ శివ నాగ నందిని మంగళవారం ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 17వ తేదీ మంగళవారం నుండి నులిపురుగుల నివారణ టాబ్లెట్లు ఆల్బెండజోల్ పంపిణీ చేయాలని పిహెచ్సి వైద్యులు సూచనల మేరకు టాబ్లెట్ను పంపిణీ చేయడం జరిగిందన్నారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు ఆల్బెండజోల్ మందులు దోహద పడతాయని అంగన్వాడీ టీచర్ నందిని తెలియజేశారు. నులిపురుగుల నివారణ పై తమ చిన్నారులకు వేపించేందుకు తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రెండు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల లోపు వయసు గల వారికి నులిపురుగుల నివారణ బిళ్ళలుబి ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ పంపిణీ చేస్తున్న విషయం విధితమే. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రలతో రక్తహీనత నివారణ.. డాక్టర్ మౌనిక



జూపాడుబంగ్లా: ఫిబ్రవరి: 17: (నంది పత్రిక) ఆల్బెండ జోల్ మాత్రలు మింగడం ద్వారా విద్యార్థులు శారీరకంగా, మానసికముగా, ఎదుగుతారని, రక్తహీనత నుంచి నివారణ పొందవచ్చు అని డాక్టర్ మౌనిక పిలుపునిచ్చారు. జాతీయ నులి పురుగుల నిర్మూల దినోత్సవం సందర్భంగా మంగళవారం పారుమంచాల పీహెచ్ఎస్ నందు ఆల్బెండ జోల్ మాత్రలను నమిలి మింగించారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహిస్తున్నామన్నారు. పారుమంచాల ప్రాథమిక ఆరోగ్యమునందు జీరో నుండి 19 పిల్లలు 2856 ఉన్నారని,1759 మంది పిల్లలకు ఆల్బెండ జోల్ మాత్రలు మింగించారని డాక్టర్ మౌనిక తెలిపారు. 1-19 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలందరికీ అంగన్వాడీ ,ప్రాథమిక, ఉన్నత పాఠశాల లో ఈ మాత్రలు మింగటం ద్వారా పిల్లలు మానసికముగా శారీరకంగా ఎదుగుతారని, అన్ని రంగాల్లో ముందుండి లక్ష్యాలను చేరుకుంటారన్నారు. ఈ మాత్రలతో రక్తహీనత, నివారించవచ్చని, పోషకాల గ్రాహ్యతను మెరుగుపరుస్తుంది న్నారు. నులి పురుగులు సోకిన, పిల్లలు కిషోర్ బాలలు అనేక ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, రక్తహీనత, ఆకలి మందగించడం, నిరసముగా ఉండటం, ఆందోళనకరముగా ఉండటం, తరచూ కడుపునొప్పి, వాంతులు, విరోచనాలు, అవుతుండటం, బరువు తగ్గడం లక్షణాలు కలిగి ఉంటాయన్నారు. నులి పురుగుల నివారించేందుకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని సూచించారు. మాత్రలను మింగటంతో పిల్లల చదువుపట్ల ఏకాగ్రత చదువుకునే సామర్థ్యం అభివృద్ధి చెందుతుందిన్నారు. పోష ఆహార లోపాలను నివారించవచ్చని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులోని పిల్లలకు ఈనెల 24 తేదీన వెయ్యడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి



నంది పత్రిక -ప్యాపిలి ప్యాపిలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి పై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..ప్యాపిలీ గ్రామానికి చెందిన భవనాసి మధుసూదన్ (35), తండ్రి మద్దిలేటి, వృత్తిరీత్యా ఆటో డ్రైవర్. సోమవారం రాత్రి సుమారు 9:20 గంటల సమయంలో మధుసూదన్ తన ఆటో-ఝా 39 ఔణ 9756 లో గుత్తి వైపు నుండి వచ్చి, ప్యాపిలీ గ్రామంలోకి వెళ్లడానికి వైభవ్ ధాబా సమీపంలో యుటర్న్ తీసుకుంటున్నారు. అదే సమయంలో మహారాష్ట్ర నుండి స్టీల్ లోడ్‌తో తమిళనాడు వైపు వెళ్తున్న లారీ (ఎచీ 34 -చాఖీ 9229) ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో పల్టీ కొట్టడంతో డ్రైవర్ మధుసూదన్ తలకు తీవ్ర రక్తగాయమైంది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108 అంబులెన్సులో బాధితుడిని డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మధుసూదన్ మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు ధృవీకరించాయి. లారీ డ్రైవర్ తమిళనాడులోని ఈరోడ్ జిల్లాకు చెందిన మహేంద్రన్ గా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహానందీశ్వరుడిని దర్శించుకున్న టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్



నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 17 ( నంది పత్రిక ) ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మంగళవారం సందర్శించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఫయాజ్ గారు ముందుగా క్షేత్ర పాలకుడైన మహానందీశ్వరుడిని, కామేశ్వరీ దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని పవిత్ర కోనేరులను పరిశీలించారు. ఈ సందర్భంగా పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ మహానంది అత్యంత శక్తివంతమైన పుణ్యక్షేత్రమని, ఇక్కడికి రావడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆ మహానందీశ్వరుడిని ప్రార్థించానని. ముఖ్యంగా యువత ఆధ్యాత్మిక చింతనతో పాటు క్రమశిక్షణతో సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్, నేరెళ్ల అశోక్, బింగుమళ్ల శ్యాంసుందర్ గుప్తా, వినయ్, గంగిశెట్టి రాజేష్, గంగిశెట్టి మల్లికార్జున, సురేష్, చలం బాబు, వరప్రసాద్, బుగ్గ రాముడు, దీపక్ రెడ్డి , ప్రసాద్ రెడ్డి, మిద్దె ఉసేని , ఉప్పరి సురేష్ కుమార్, నాగరాజు, జయ కృష్ణ , జైలాన్, మహేష్ మరియు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మహానందిలో ఘనంగా ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన

**ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్**





మహానంది నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 17 ( నంది పత్రిక ) ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన "అఖిల భారత ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన" అత్యంత ఉత్సాహంగా రెండవ రోజు సాగింది. శ్రీ కామేశ్వరి దేవి సహిత శ్రీ మహానందీశ్వర స్వామి సన్నిధిలో ఏర్పాటు చేసిన ఈ పోటీలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన పోటీలను ప్రారంభించి, రైతులతో కలిసి ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ మన తెలుగు రాష్ట్రాల గర్వకారణమైన ఒంగోలు జాతి పశువులను సంరక్షించుకోవాలనే ఉద్దేశంతో ఇటువంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఎంతో వ్యయప్రయాసలకోర్చి ఎడ్లను పెంచి, ఈ పోటీలకు తీసుకువచ్చిన రైతు సోదరులను ఆయన అభినందించారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ బలప్రదర్శన నిర్వహించడం భక్తులకు, రైతులకు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసి కెనాల్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, కొట్టాల శివ నాగిరెడ్డి, ప్రేమ్ కుమార్ రెడ్డి, రాజేష్, కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్, నేరెళ్ల అశోక్, బింగుమళ్ల శ్యాంసుందర్ గుప్తా, వినయ్, గంగిశెట్టి రాజేష్, గంగిశెట్టి మల్లికార్జున, సురేష్, చలం బాబు, నాగరాజు కుమార్, వరప్రసాద్, బుగ్గ రాముడు, దీపక్ రెడ్డి , ప్రసాద్ రెడ్డి, మిద్దె ఉసేని , ఉప్పరి సురేష్ కుమార్, నాగరాజు, జయ కృష్ణ , జైలాన్, మహేష్ మరియు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో రైతులు మరియు భక్తులు పాల్గొన్నారు.







## గ్రామ నీటి సమస్యకు స్పందించిన బుట్టా రేణుక



ఎమ్మిగనూరు ఫిబ్రవరి 17,(నంది పత్రిక) ఎమ్మిగనూరు మండల పరిధిలోని మాచుమాన్ దొడ్డి గ్రామంలో గత వారం రోజులుగా మంచినీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితి నెలకొంది. తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.ఈ సమస్యను గ్రామ ప్రజల తరఫున వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాసులు,పోస్ట్ శ్రీనివాసులు, తిరుపతయ్య,రంగన్న,భీమన్న,బాలకృష్ణ, జయరాముడు,నాగరాజు,నాయుడు, వెంకట్, లక్ష్మన్న,రామకృష్ణ,కేశన్న,రామయ్య,బుక్క రామకృష్ణ,చిన్న ఈరన్న,టైలర్ ఈరన్న తదితరులు కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త,మాజీ ఎంపీ శ్రీమతి బుట్టా రేణుక కి వివరించారు.ప్రజల సమస్య తెలిసిన వెంటనే స్పందించిన బుట్టా రేణుక,సేవా భావంతో తక్షణ చర్యలు తీసుకోవాలని బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివనీలకంఠకి తెలియజేయడం జరిగింది. వెంటనే స్పందించిన బుట్టా శివ నీలకంఠ మార్గదర్శకత్వంలో బుట్టా ఫౌండేషన్ వెంటనే స్పందించి ప్రత్యేక మంచినీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసి గ్రామానికి తాగునీటి సరఫరా ప్రారంభించింది.ఈ వేగవంతమైన చర్యతో గ్రామ ప్రజలు ఉపశమనం పొందుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ప్రజా సమస్యల పట్ల అప్రమత్తతతో స్పందిస్తూ అవసరమైన సహాయం అందించడం నిజమైన ప్రజాసేవకుల లక్షణమని గ్రామస్థులు అభిప్రాయపడుతూ,బుట్టా రేణుకకి,బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠకి మరియు ప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

వివాహాది శుభకార్యాల సీజన్ మొదలైన వేళ బంగారం ధరలు స్వల్పంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో చోటుచేసుకున్న పరిణామాల ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు వరుసగా రెండో రోజు కూడా తగ్గుముఖం పట్టాయి. మంగళవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధరపై ఏకంగా రూ.1,530 తగ్గి రూ.1,54,910 వద్ద కొనసాగుతోంది. గడచిన రెండు రోజుల్లో రూ.2,840 మేర ధర తగ్గడం విశేషం. ఇక అభరణాల తయారీలో వినియోగించే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై రూ.1,400 తగ్గి రూ.1,42,000కు చేరింది. బంగారంతో పాటే వెండి ధర కూడా భారీగా పతనమై కేజీ ధర రూ.2,65,000 వద్ద కొనసాగుతోంది.

## సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించండి.

**జీ. వెంకట్రామిరెడ్డి. మున్సిపల్ కమిషనర్.**

నందికొట్కూరు ఫిబ్రవరి 17 ( నంది పత్రిక ) మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఆస్తి మరియు కులాయి పన్నులు నిర్ణయంలో చెల్లించి మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కమిషనర్ వెంకట్రామిరెడ్డి తన కార్యాలయంలో మున్సిపల్ ఉద్యోగులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆస్తి పన్నుల యొక్క అధికారులను పరిశీలించి , ఆస్తిపన్ను లు అసలు వేగవంతం చేయాలని, మున్సిపల్ ఉద్యోగులను బృందాలుగా ఏర్పాటు చేసుకొని ఆస్తి మరియు కుళాయి పన్నులను వసూలు చేయాలని మున్సిపల్ ఆర్వో బాబుకు సూచించారు. ఆస్తి పన్నుల చెల్లింపులో భాగంగా పట్టణానికి చెందిన నంద్యాల రోడ్ లోని షాప్ నెంబర్ 11-360 యజమాని మల్లికార్జున 40,600 చెల్లించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ దినేష్ కుమార్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# తిరుమల లడ్డూ కల్తీపై వైసీపీ దొంగ ఏడుపు

**సిగ్గుపడాల్సింది పోయి ఎదురుదాడి చేస్తున్న వైసీపీ నేతలు**

**లడ్డూ కల్తీ నిజం...అప్పటి టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డే కల్తీ జరిగిందని అంగీకారం**

**హెరిటేజ్‌పై ఆరోపణలు ఆధారాలు ఎక్కడ? కల్తీతో సంబంధం లేని సంస్థను లాగి దృష్టి మళ్లింపు**

**హిందూ సంప్రదాయాలపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదు**

**-నిజం దాగదు, బాధ్యులపై చర్యలు తప్పవని మండలిలో హెచ్చరించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**విజయవాడ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 17 నంది పత్రిక** మంగళవారం శాసనమండలిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వైసీపీ ఎమ్మెల్సీలపై, ఆ పార్టీ నేతలపై ఆగ్రహంతో విరుచుకుపడ్డారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని అప్పటి టీటీడీ చైర్మన్ స్వయంగా ఒప్పుకున్న వాస్తవాన్ని దాచిపెట్టి, సిగ్గుపడాల్సింది పోయి వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై ఎదురు దాడులు చేయడం, సంబంధం లేని హెరిటేజ్ సంస్థపై ఆరోపణలు చేయడం దారుణమని ఆయన మండిపడ్డారు. కల్తీ జరిగిందని ఒప్పుకున్న తర్వాత కూడా బాధ్యత నుంచి తప్పించుకోవడానికి కుట్ర రాజకీయాలు చేయడం వైసీపీ తీరుకు నిదర్శనమన్నారు. మాజీ టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్వయంగా లడ్డూ కల్తీ విషయాన్ని ఒప్పుకున్నారు అనే నిజాన్ని ప్రజలు మరచిపోరన్నారు. అయినా ఈ రోజు అదే వైసీపీ నేతలు దాన్ని మళ్లించేందుకు కొత్త ఆరోపణలు తీసుకురావడం, నిజాలను వక్రీకరించడం అత్యంత ఖండనీయం అని పేర్కొన్నారు. ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయాలనుకోవడం రాజకీయ దిగజారుడుతనం అని విమర్శించారు. హెరిటేజ్ ఇష్యూపై వైసీపీ చేస్తున్న ఆరోపణలకు ఒక్క ఆధారం అయినా చూపించగలరా? అని మంత్రి సూటిగా ప్రశ్నించారు. కల్తీతో ఎలాంటి సంబంధం లేని హెరిటేజ్ సంస్థ పేరును లాగడం ద్వారా అసలు అంశం నుంచి ప్రజల దృష్టిని మళ్లించాలనే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఆధారాల్లేని ఆరోపణలు చేస్తే చట్టపరంగా, నైతికంగా సమాధానం చెప్పాల్సిందే అని హెచ్చరించారు. అదే విధంగా, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తిరుమల శ్రీవారి ఆలయానికి వెళ్లి డిక్లరేషన్ ఎందుకు ఇవ్వడం లేదు? అని మంత్రి ప్రశ్నించారు. హిందూ సంప్రదాయాలపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని, ఎందుకంటే హిందువుల మనోభావాలను దెబ్బతీసింది ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ స్పష్టంగా తెలుసు అని వ్యాఖ్యానించారు. తిరుమల తిరుపతి దేవస్థానాలు వంటి పవిత్ర సంస్థల ప్రతిష్ఠను దెబ్బతీయడానికి వైసీపీ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు ఎప్పటికీ క్షమించరని మంత్రి హెచ్చరించారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని ఒప్పుకున్న వాస్తవం నుంచి తప్పించుకునే ప్రయత్నాలు ఎంత చేసినా నిజం దాగదని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.



# ఫిబ్రవరి 17 నుండి 24వ తేదీ వరకు నులిపురుగులు నివారణ మాత్రల పంపిణీ

**1 నుండి 19 సంవత్సరంలోపు వారందరికీ నులి పురుగుల మాత్రల పంపిణీ**

**జిల్లా వ్యాప్తంగా 3,73,873 మంది పిల్లలకు 4, 08, 012 అల్బెన్డాజోల్ మాత్రలు అందుబాటులో**

**ఆరోగ్య సంరక్షణ దిశగా అడుగులు వేద్దాం.. నులి పురుగులు నిర్మూలిద్దాం...జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

**ఏలూరులో నులిపురుగులు మాత్రల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

**ఏలూరు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి, 17 : నంది పత్రిక** జిల్లాలోని 1 నుండి 19 సంవత్సరాలలోపు వారందరికీ నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక శ్రీమతి ఈదర సుబ్బమ్మదేవి నగరపాలక ఉన్నత పాఠశాల, వెంకటరావుపేట స్పెషల్ నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు మంగళవారం నులి పురుగుల మాత్రలను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ నులి పురుగులు వృద్ధి చెందితే పిల్లలు అనారోగ్యానికి గురవుతారని, ఆహారం, మురుగు చేతుల ద్వారా లార్వా చర్మం లోపలికి చొచ్చుకుపోవడం వల్ల వీటి సంక్రమణ వల్ల అనారోగ్యంకి గురవుతారన్నారు. నులి పురుగులు ఉన్న పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, బలహీనత కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని, అల్బెండో జోల్ మాత్రల తో వీటికి చెక్ పెట్టి ఆరోగ్యం గా ఉండవచ్చునన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ మందు పంపిణి కార్యక్రమంలో భాగంగా పిల్లల్లో అనారోగ్యానికి కారణమయ్యే నులి పురుగుల నివారణకు జిల్లా వ్యాప్తంగా 3,73,873 మంది 1 నుండి 19 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారికి ఈనెల 17 నుండి 24 వ తేదీ వరకు ఆల్బెండజోల్ నులి పురుగు నివారణ మాత్రలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇందుకోసం 4, 08, 012 అల్బెన్డాజోల్ టాబ్లెట్స్ సిద్ధం చేశామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా జిల్లా వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ, ప్రవేటు పాఠశాల, కళాశాల విద్యార్థులకు, అంగన్వాడీ కేంద్రాలకు, ఇతర సంస్థలకు పంపిణీ చేశామన్నారు. ఆహారం తీసుకునే సందర్భాల్లో ఖచ్చితంగా విద్యార్థులు శుభ్రతను తప్పక పాటించాలన్నారు. 1-2 సం.రంల వయస్సు గల వారికి 200 గ్రాముల మోతాదు, 2-19 సం.రం. వయస్సు గల వారికి 400 గ్రాముల మోతాదు వేసుకోవాలన్నారు. మాత్రలను సురక్షితమైన త్రాగునీటితో మాత్రమే వేసుకునేలా చూడాలన్నారు. జిల్లాలోని 2221 అంగన్వాడీ కేంద్రాలలో 70 వేల 625 మంది పిల్లలలకు, 2404 పాఠశాలల్లోని 2,55,207 మంది,184 కళాశాలల్లోని 46,281 విద్యార్థులకు, 1760 మంది చిన్నపిల్లలకు మొత్తం 3 లక్షల 73 వేల 873 మంది పిల్లలకు నులిపురుగులు నివారణ మాత్రలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు నలిపురుగు మాత్రలు వేయించి వారి ఆరోగ్యం పరిరక్షించాలని ఆమె తెలిపారు. నులిపురుగులు వేసిన తరవాత ఏదైనా చిన్నపాటి ఆరోగ్యసమస్యలు ఎదురైతే ఆందోళన చెందకుండా వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లేలా తల్లితండ్రులకు అవగాహన కలిగించాలన్నారు. ఆరోగ్య సంరక్షణ దిశగా అడుగులు వేద్దాం.. నులి పురుగులు నిర్మూలిద్దాం...అని, తల్లితండ్రులందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ వెంకటలక్ష్మమ్మ, =దీూఖ జిల్లా ప్రోగ్రామ్ అధికారి డా: నరేంద్ర కృష్ణ , తహసీల్దార్ గాయత్రి, చీణణ ప్రోగ్రామ్ నోడల్ అధికారి సుబ్రహ్మణ్యం, వైద్యాధికారులు డా: శశాంక్ నరేష్.బొప్పన, ప్రభృతులు పాల్గొన్నారు.



# జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి..



**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 17 నంది పత్రిక** జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా పాలకోడేరు మండలం మోగల్లు గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమం ద్వారా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కొరకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత తీసుకుంటుంది అన్నారు. విద్యార్థులతో మమేకమై వారికి చదువులు గురించి అడిగి తెలుసుకున్నారు. శుభ్రత పాటించడం, చేతులు కడుక్కోవడం, పరిశుభ్రమైన నీరు తాగడం అలవర్చుకోవాలని సూచించారు. మాత్రలు తీసుకునే విధానం వాటి ప్రయోజనాలు గురించి వివరించారు. చిన్నపిల్లల్లో నులిపురుగుల సమస్య సాధారణంగా కనిపిస్తుందని ఇది రక్తహీనత పోషకాహార లోపం చదువులో ఏకాగ్రత తగ్గటం వంటి సమస్యలకు దారితీస్తుందని తెలిపారు. అందువల్ల ఒకటి నుండి 19 సంవత్సరాలు వయసు గల పిల్లలందరూ తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో పాటు పాఠశాలకు వెళ్ళని పిల్లలు కూడా అంగన్వాడి కేంద్రాల ద్వారా ఈ మాత్రలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా బలంగా ఉంటేనే చదువులో రాణించగలరని తెలిపారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండటం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. నులి పురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత అలసట చదువుపై దృష్టి లోపం వంటి సమస్యలు వస్తాయని అందుకే ప్రభుత్వం ప్రతి సంవత్సరం నులి పురుగు నివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా ఈ మాత్రలు వేయించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి (డీ-వార్మింగ్) మాత్రలను స్వయంగా విద్యార్థులకు వేసి కార్యక్రమము ప్రారంభించారు. ఒకటి నుండి 19 సంవత్సరాలు పిల్లలందరూ మాత్రమే తప్పనిసరి వేసుకోవాలి, ఈరోజు రాని వారికి 24వ తేదీన వెయ్యాలి అన్నారు. అనంతరం టెన్త్ క్లాస్ విద్యార్థుల క్లాస్ రూమ్ కి వెళ్లి విద్యార్థులతో జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్‌ను నిర్ణయించే కీలకమైన పదవ తరగతి పరీక్షలను లక్ష్యంగా పెట్టుకుని 100 రోజుల పాటు క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చునని అన్నారు. విద్యార్థులు ప్రతి రోజూ కనీసం నిర్దిష్ట సమయాన్ని పాఠ్యాంశాల పునశ్చరణకు కేటాయించాలని సూచించారు. ముఖ్యంగా గణితం, సైన్స్, ఇంగ్లీష్ వంటి సబ్జెక్టుల్లో బలహీనంగా ఉన్న అంశాలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చెప్పారు. ప్రతి వారం మాక్ టెస్టులు రాసి, తమ లోపాలను సరిదిద్దుకోవాలని సూచించారు. టైమ్ టేబుల్ తయారు చేసుకుని దానిని కచ్చితంగా పాటించడం ద్వారా మంచి మార్కులు సాధించవచ్చని తెలిపారు. అలాగే మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించి, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని విద్యార్థులకు హితవు పలికారు. ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా సరైన నిద్ర, సమతుల్య ఆహారం తీసుకోవాలని చెప్పారు. సందేహాల నివృత్తి కోసం ఉపాధ్యాయులను సంప్రదించడంలో సంకోచించవద్దని ప్రోత్సహించారు. 100 రోజులు మీ జీవితాన్ని మార్చే రోజులుగా మీరు కష్టపడితే ఫలితం తప్పక వస్తుంది అన్నారు. రాష్ట్ర స్థాయిలో జిల్లాకు మెరుగైన ఫలితాలు సాధించి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి విద్యార్థులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, జిల్లా వైద్య శాఖ అధికారి జి.గీతాబాయి, మండల విద్యాశాఖ అధికారి పి.వి.ఎస్. నాగరాజు, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జై.సాయి ప్రసాద్, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



**పోరుమామిళ్ల ఫిబ్రవరి 17 (నంది పత్రిక ):**జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని, రాష్ట్రీయ కిశోర స్వస్థ కార్యక్రమం (ఆర్‌కేఎస్‌కే) ఆధ్వర్యంలో టేకూరపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నులిపురుగుల వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఇవి ప్రధానంగా మూడు రకాలని కుంకి పురుగులు, ఏలిక పాములు, నులిపురుగులు అని తెలిపారు. వీటి నివారణ కోసం 0 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి 400 మిల్లీగ్రాముల ఆల్బెండజోల్ మాత్రలను అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలు, హై స్కూలులు, కళాశాలలలో పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.పిల్లలు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, భోజనం తీసుకునే ముందు చేతులు సబ్బుతో కడుక్కోవాలని, బహిరంగ మలవిసర్జన చేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ నియమాలు పాటించకపోతే శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయి తగ్గి రక్తహీనతకు గురికావడం, చదువుపై శ్రద్ధ లోపించడం, నిరాశకు లోనవడం వంటి సమస్యలు తలెత్తుతాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మేరీ ఎలీషా, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామల్ రాజ్, అడోలసెంట్ హెల్త్ కౌన్సిలర్ ఓ. అనిల్ కుమార్, సామాజిక ఆరోగ్య కేంద్రం పోరుమామిళ్ల సిబ్బంది సి. హెచ్. ప్రియాంక, ఏఎన్ఎం అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి చెత్తతో ఎరువు తయారీపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్ ఫిబ్రవరి 17 (నంది పత్రిక ):**స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా బద్వేల్ పట్టణాన్ని సున్నా వ్యర్థాల నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో, మెప్మా ఆధ్వర్యంలో "నా పచ్చ బుట్ట" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారి సహకారంతో 96 ఇంటి ఎరువు తయారీ బుట్టలను ఉచితంగా పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంటిలో తడి చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువుగా మార్చాలని సూచించారు. దీనివల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు వ్యర్థాల నుంచి సంపద లక్ష్యం సాధ్యమవుతుందని తెలిపారు. ఇంటి చెత్తను ఇంటి వద్దే ఎరువుగా మార్చడం వల్ల చెత్త సమస్య తగ్గుతుందని, అదే సమయంలో ఆదాయ అవకాశాలు కూడా కలుగుతాయని పేర్కొన్నారు. ఈ విధానం అమలులోకి వస్తే పట్టణంలో శుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, పట్టణ మిషన్ మేనేజర్ కళ్యాణ్ బాబు, శానిటేషన్ కార్యదర్శులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# పొట్టేళ్ల పందాలను ప్రారంభించిన సర్పంచ్ రవి యాదవ్



**నందికొట్కూరు ఫిబ్రవరి 17( నంది పత్రిక)** మండల పరిధిలోని బిజినవేముల గ్రామంలో శ్రీశ్రీ కాశి చంద్రమౌళీశ్వర స్వామి తిరుణాల మహోత్సవంలో మంగళవారం దేవాలయ కమిటీ మరియు సర్పంచ్ రవి యాదవ్ ఆధ్వర్యంలో పొట్టేళ్ల పందాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవి యాదవ్ రిబ్బన్ కట్ చేసి పొట్టేళ్ల పందాలను ప్రారంభించారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి కార్తీక్ సమక్షంలో గెలుపొందిన విజేతలకు సర్పంచ్ రవి యాదవ్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. తిరుణాల మహోత్సవ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలకు ప్రథమ బహుమతి 4000, పొట్టేల పందాలకు ప్రథమ బహుమతి 10000 లను ఇచ్చిన దాత సర్పంచ్ రవి యాదవ్ ను దేవాలయ కమిటీ నిర్వాహకులు మరియు దేవాలయ కార్య నిర్వహణ అధికారి తదితరులు ఆయనను అభినందించారు.

## గెలివి,భద్రిశెట్టి కుటుంబాలకు న్యాయం చేయండి:-సిపిఎం

**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 17 ( నంది పత్రిక )** గెలివి,భద్రి శెట్టి కుటుంబాలకు న్యాయం చేయాలని నంద్యాలలో భూకబ్జాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, కూటమి ప్రభుత్వహాయంలో ఆర్యవైశ్యులకు సరైన న్యాయం జరగడం లేదని, ప్రతి రెండు నెలలకు,మూడు నెలలకు ఒకసారి ఎవరిపైనో,ఒకరి పైన కచ్చితంగా దాడులు, గొడవలు జరుగుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకునే పరిస్థితిలో లేరని,వారి వైపు న్యాయం ఉన్న అవతల వాళ్ళ దౌర్జన్యాలకు, గుండాయిజానికి బలవుతున్నారని, నంద్యాలలో వేరొకరి స్థలం ఆక్రమించుకునెందుకు ఈ స్థలం మాదే అంటూ ,మున్సిపాలిటీ నుంచి ఫేక్ డాక్యుమెంట్స్ తెప్పించుకుని, వీఎల్టి వేయించుకుని గోడలు కూల్చేందుకు పిలిపించుకుని ఎవరైనా అడ్డం వస్తే దాడులకు పాల్పడడం జరుగుతుందని ఇటువంటి వాటికి అడ్డుకట్ట వేయకుంటే నంద్యాల పట్టణం ప్రశాంత వాతావరణంలో కోల్పోయే అవకాశం ఉందని వెంటనే నంద్యాల ఎమ్మెల్యే రాష్ట్ర న్యాయశాఖ & మైనార్టీ శాఖ మంత్రివర్యులు ఫరూక్ గారు, జిల్లా కలెక్టర్ గారు, జిల్లా ఎస్పీ గారు స్పందించి ఇలాంటి ఆగడాలకు చెక్ చెప్పేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని లేకుంటే బాధితుల పక్షాన సిపిఎం పార్టీ అండగా ఉంటుందని, పోరాటం చేసేందుకు సిద్ధమవుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు,సీనియర్ నాయకులు తోట. మద్దులు,సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా.నరసింహ, కే మహమ్మద్ గౌస్,పి వెంకట లింగం, డి మౌలాలీ లు అన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలలో ఫేక్ డాక్యుమెంట్లు ఎవరు ఇస్తున్నారో సంబంధం లేని వ్యక్తులకు మున్సిపల్ అధికారులు ల్యాండ్ కన్వర్షన్ లేకుండా ఏ విధంగా సహకరిస్తున్నారో ఎంత అవినీతికి పాల్పడి వి ఎల్టీ ఎలా ఇస్తున్నారో వాటిపైన విచారణ చేయించాలని, రోజురోజుకు నంద్యాల మున్సిపాలిటీలో అవినీతి పెరిగిపోతుందని అడ్డుకట్ట వేసేందుకు చొరవ చూపించాలని, అధికారులకు డబ్బులు మిట్టచెప్పితే నంద్యాలను కూడా అమ్మేసే పరిస్థితుల్లో ఉన్నారని సొంత స్థలల హక్కుదారులు ఎవరికి చెప్పుకోలేక పోవడంతో రోజురోజుకు బుక్ కబ్జాదారుడు పెట్రేగిపోతున్నారని వీటిని అడ్డుకట్ట వేయకుండా ఉంటే నంద్యాల లో గొడవలు ఉద్రిక్తతలు అల్లర్లు ఎక్కువయ్యే ప్రమాదం ఉందని, లాండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని,పరిష్కారం చేసేందుకు ఇటువంటి దారుణాలకు పాల్పడుతున్న వారి పైన అధికారులు నిఘా వేసి ఎప్పటికప్పుడు సమస్యను పరిష్కారం చేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.గెలివి, భద్రిశెట్టి కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలని, మరొక ఘటన పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను సిపిఎం పార్టీగా కోరుతున్నామని తెలిపారు

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు.



కేసముద్రం, ఫిబ్రవరి 17(నంది పత్రిక): కేసముద్రం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను మంగళవారం బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ మండల కార్యాలయంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో, కేసముద్రం మున్సిపాలిటీ అంబేడ్కర్ సెంటర్ లో పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శి నర్సింగం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కేసీఆర్ కు, పార్టీ నాయకులు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, మాజీ ఎంపిపి ఓలం చంద్రమోహన్, మాజీ మండల అధ్యక్షులు జాటోతు హరీష్ నాయక్, మోడెం రవీందర్ గౌడ్, నూతన కౌనిలర్ లు దూడపాక కృష్ణ, ఘనపారపు రమేష్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, కూన భద్రాద్రి, బానోత్ దేవేందర్, నల్ల కిరణ్, శోభన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లకు అభినందనల వెల్లువ.





కేసముద్రం, ఫిబ్రవరి 17(నంది పత్రిక):కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్మన్ గా ఎన్నికైన డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ లను మంగళవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మండల సీనియర్ నాయకులు బండారు దయాకర్, తౌర్య తండా మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మహమూద్ పట్నం గ్రామ పార్టీ అధ్యక్షుడు మిట్టగడుపుల యాకుబ్, భూక్యరామ్ తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్, వెంకన్న, మహేందర్, కాట్రపల్లి గ్రామ ఉప సర్పంచ్ చాగంటి యాదగిరి, వార్డు సభ్యులు జల్లే మహేష్, పుట్ట ధనమ్మ, కాలేపాక కలమ్మ, కాలేపాక కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.





# ఎంపీపీఎస్ ధర్మారం తండాలో పీఎం పోషణ్ సోషల్ ఆడిట్.



కేసముద్రం, ఫిబ్రవరి 17(నంది పత్రిక): కేసముద్రం మండలం లోని ధర్మారం తండా ప్రాథమిక పాఠశాలలో పీఎం పోషణ్ సోషల్ ఆడిట్ టీం సెస్ సీనియర్ పరిశోధకులు బి.సంపత్ పర్యవేక్షణలో మంగళవారం పాఠశాలను సందర్శించారు. సందర్శనలో భాగంగా పాఠశాలలోని మధ్యాహ్న భోజన రికార్డులను తనిఖీ చేయడంతో పాటు విద్యార్థులకు మధ్యాహ్న భోజన పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పరిశీలకులు సీహెచ్ శ్రీనివాస్, కె.యేసుబాబు, శృతి మహేష్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్యక్రమం అమలు తీరు, రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.వెంకటేశ్వర్లు, ఉపాధ్యా యులు విజయ్ కుమార్, సీహెచ్ అనూష తదితరులు పాల్గొన్నారు.

# సందరి ఈశ్వర్ కు నివాళులర్పించిన మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్ లు.







కేసముద్రం, ఫిబ్రవరి 17(నంది పత్రిక):కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డుకి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ సందరి ఈశ్వర్ గుండెపోటుతో మృతి చెందగా వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ రావు పరామర్శించారు. 11వ వార్డు కౌన్సిలర్ ఆగే రాము, 1వ వార్డు సభ్యులు జాటోత్ సుజాత హరి నాయక్ తదితరులు నివాళులర్పించారు. వారితో పాటు మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్ యాదవ్, ఎండి రషీద్ ఖాన్, అల్లం నిరంజన్, తోట అఖిల్, ముజ్జు షేక్, ఎండి నయీం, పిల్లి రమేష్, భుక్య అరుణ్, జల్లెంపల్లి శ్రీను, ఎండి సమీర్, కాట్రేవుల హరి కృష్ణ, ఎండి రియాజ్ ఎండి నోరొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టి నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్. వనందాస్ లక్ష్మీనారాయణ గౌడ్.. శివలింగల శ్రీనివాస్ గౌడ్





నంది పత్రిక. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి అన్నా గారి 74 వ జన్మదిన సందర్భంగా ప్రతాప్ సింగారం ఆయన నివాసంలో కలిసి శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాంలో దుర్గ ప్రసాద్ గౌడ్,దుర్గం శ్రీనాథ్ గౌడ్, బోమాక్ శ్రీను,చెంచాల నర్సింగ్ రావు,నరేష్ గౌడ్,నర్సింహా రెడ్డి ఇతర మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు.



కేసముద్రం, ఫిబ్రవరి 17(నంది పత్రిక):గ్రామ పంచాయతి వార్డ్ సభ్యులకు 5 రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమం మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని రైతువేదికలో ప్రారంభించారు. మండలం లోని అర్పనపల్లి, భవానీగడ్డ తండా, భూక్యరాం తండా, క్యాంపు తాండ, చంద్రుతండ, ఇంటికన్నె, కల్వల, కాట్రపల్లి, కోరుకొండపల్లె, మహమూద్ పట్నం, సప్పిడిగుట్ట తండ, తౌర్య తండా, ఉప్పరపల్లి, వెంకటగిరి గ్రామాల నుండి పాల్గొన్న నూతన వార్డు సభ్యులకు గ్రామ అభివృద్ధికి సంబందించిన 19 అంశాలపై శిక్షణ కల్పించారు. ఎంపీడీఓ క్రాంతి మాట్లాడుతూ తెలంగాణ పంచాయతీ చట్టం 2018లో పొందుపరిచిన వివిధ ముఖ్యంశాలలో గ్రామ పంచాయతీ విధులు, బాధ్యతలు, పారిశుద్ధత, చెట్లను పెంచడం, వృక్ష సంపద, వీధి దీపాల పర్యవేక్షణ, మరుగుదొడ్ల నిర్మాణంలో చేపట్టే చర్యలు, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల విధులు, బాధ్యతలు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కో ఆర్డినేటర్, మండల పంచాయతీ అధికారి హరీష్, ట్రైనర్ లు రమణ మూర్తి, నాగార్జున, శ్రీను, రాజకుమార్, వెంకటేష్, వివిధ గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కేసముద్రం మున్సిపాలిటీలో మారని క్రైస్తవుల దీనస్థితి.

### ప్రత్యేక స్థలము లేక శవాన్ని నీటి గుంతలోనే పూడ్చిన దయనీయ పరిస్థితి.



కేసముద్రం, ఫిబ్రవరి 17 (నంది పత్రిక):కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో క్రైస్తవుల దీనస్థితి రోజుకింత దయనీయంగా మారుతుంది. ఎంతో గొప్పగా కేసముద్రం అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఎన్నో ఏళ్లుగా క్రైస్తవుల సామాజిక అవసరాలు మాత్రం తీరడం లేదు. మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన సందిరి ఈశ్వర్ సోమవారం రాత్రి చనిపోయాడు. అతనిని మంగళవారం సమాధి చేయడం కొరకు పెద్దాయి చెరువు వద్దకు తీసుకొచ్చారు. క్రైస్తవులకు సమాధుల కొరకు ప్రత్యేక స్థలం లేనందున, పెద్దాయి చెరువు మత్తడి వద్ద త్రోవ పక్కన ఉన్న కొంచెం ఖాళీ స్థలంలో సమాధి చేయడం కొరకు గోయి తీశారు. ఇంటి వద్ద నుంచి శవమును సమాధి చేయడం కొరకు తీసుకొని వచ్చేసరికి సమాధి నిండా నీళ్లు వచ్చాయి. గత్యంతరం లేక వేరే చోట స్థలం లేనందున ఆ నీటిలోనే సమాధి చేశారు. ఈ దయనీయమైన పరిస్థితిని చూసి అక్కడికి వచ్చిన వార్డు కౌన్సిలర్, బంధువులు, మిత్రులు, ప్రతి ఒక్కరు కన్నీటి పర్యంతమయ్యారు. కేసముద్రం మండల కేంద్రంలో సమాధుల స్థలం కొరకు క్రైస్తవులు, మండలానికి వచ్చిన ప్రతి ఎమ్మార్వోకు, స్థానిక నాయకులకు, జిల్లా కలెక్టర్ కు, ప్రతి ఎమ్మెల్యేకు, చెప్పుకుంటూ వస్తున్నాకానీ ఇంతవరకు క్రైస్తవ స్మశాన వాటిక కొరకు స్థలంను కేటాయించి ఇవ్వకపోవడం చాలా దురదృష్టకరం. గతంలో కూడా ఇలానే చాలా సార్లు జరిగినవి. ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు నాయకుల దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకుపోయినా క్రైస్తవుల దీనస్థితిని అర్థం చేసుకొని సమస్యను పరిష్కరించిన వారు ఒక్కరు లేరు. ఇప్పటికైనా స్థానిక తహశీల్దార్, కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీ కార్యవర్గం, క్రైస్తవుల దీనస్థితిని సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు చేరవేసి రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని క్రైస్తవుల స్మశాన వాటిక కొరకు కేటాయించేలా చూడాలని, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ చొరవ తీసుకొని త్వరగా కేసముద్రం మునిసిపాలిటీ కేంద్రంలో క్రైస్తవుల సమస్యలను పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పిల్లి కుమారస్వామి అన్నారు.

# బిఆర్ఎస్ విజయంతో శబరిమలలో మొక్కు చెల్లింపు.



కేసముద్రం, ఫిబ్రవరి 17(నంది పత్రిక):కేసముద్రం మున్సిపాలిటీలోని అమీనాపురంలో గ్రామానికి చెందిన 5, 6వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధిస్తే అయితే శబరిమల వస్తాయని ముక్కుకున్న అయ్యప్ప భక్తుడు రావుల అనిల్ శబరిమలలో తన మొక్కును తీర్చుకున్నాడు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు 5, 6వ వార్డు కౌన్సిలర్లుగా విజయం సాధించారు.

# వృద్ధాశ్రమంలో ఎస్డిపిఐ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం




వెలుగోడు, ఫిబ్రవరి 17 (నంది పత్రిక):వెలుగోడు పట్టణంలోని వృద్ధాశ్రమంలో ఎస్డిపిఐ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్డిపిఐ జాతీయ అధ్యక్షులు ఎం.కె. ఫైజీ కి బెయిల్ ఇవ్వడం, ఆ ఆనందాన్ని పంచుకునే ఉద్దేశ్యంతో ఈ సేవా కార్యక్రమాలు ప్రారంభించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలోని అన్ని వర్గాలకు సేవ చేయడం ఎస్డిపిఐ ప్రధాన లక్ష్యమని, ముఖ్యంగా వృద్ధులను ఆదుకోవడం వృద్ధులకు భోజనం అందించి వారి ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం అసెంబ్లీ అధ్యక్షులు ఆరిఫ్ హుస్సేన్ , వైస్ ప్రెసిడెంట్ హాఫిజ్ షఫీ , కార్యదర్శి తౌసిఫ్ , కోశాధికారి మోయిన్ , కమిటీ సభ్యులు ఇమ్రాన్, మునీర్, ఫయాజ్, ఇంతియాజ్ , నాయకులు ఫాజులుల్లా, అమాన్ తదితరులు పాల్గొన్నారు




# ఆస్తి, నీటి పన్ను కలెక్షన్ లలో మరింత పురోగతి తీసుకొని రావాలి.

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి




కర్నూలు, నంది పత్రిక......ఆస్తి, నీటి పన్ను కలెక్షన్ లలో మరింత పురోగతి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని, గూడూరు మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు..కలెక్టరేట్ లో కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని, గూడూరు మున్సిపల్ పరిధిలో చేపడుతున్న పురోగతి పనుల పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్తి పన్ను, నీటి పన్ను కలెక్షన్ లలో పురోగతి తీసుకొని రావడంతో పాటు ట్రేడ్ లైసెన్స్ లో కూడా మరింత పురోగతి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.. భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడంలో పురోగతి తీసుకొని రావడంతో పాటు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. అదే విధంగా పెండింగ్ లో ఉన్న లే అవుట్ పర్మిషన్ లను కూడా త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. సమావేశంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, ఆదోని మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్, గూడూరు మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి, ఇంటర్ మీడియట్ విద్యార్థులు కష్టపడి చదివి పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలి.

### వసతి గృహాలలోని విద్యార్థిని, విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే ఫోన్ ద్వారా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.



భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 17 నంది పత్రిక మార్చి నెలలో జరగనున్న పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థుల పబ్లిక్ పరీక్షలు సందర్భంగా జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, వసతి గృహాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి నెలలో పదవ తరగతి పరీక్షలు జరగనున్న దృష్ట్యా విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. కొంతమంది విద్యార్థులకు పరీక్షలు అంటే భయపడతారని ఇటువంటి వారిని గుర్తించి మనోధైర్యం కల్పించి పరీక్షలకు సన్నద్ధం చేయాలని వసతి గృహ అధికారులకు సూచించారు. సబ్జెక్టుపై పట్టు సాధించి ఉన్నత చదువులు కొనసాగిస్తే ఉన్నత స్థితికి చేరుకోవచ్చు అన్నారు. భీమవరంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో వుంటూ చదువుకున్న ముగ్గురు కళాశాల విద్యార్థినిలు ఇటీవల జరిగిన క్యాంపస్ ప్లేస్మెంట్ లో ఉద్యోగాలు సాధించారన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు సాధించాలన్నారు. వసతి గృహాలలో ఉండే విద్యార్థిని విద్యార్థులకు ఏమైనా విద్యాపరంగా సమస్యలు ఉంటే ఫోన్ ద్వారా తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చు అన్నారు. వసతి గృహాలలో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. సంక్షేమ వసతి గృహాలలో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులు మధ్యలో డ్రాప్ అవుట్స్ కాకుండా చూడాలన్నారు. సంక్షేమ వసతి గృహాలలో ప్రవేశాలు నూరు శాతం ఉండేవిధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థుల విద్య, ఆరోగ్యం అంశాలపై దృష్టి పెట్టి బాధ్యతాయుతంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.వి.అరుణ కుమారి, బిసి సంక్షేమ శాఖ అధికారి ఏ.వి సూరిబాబు, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పుష్ప రాణి, జిల్లాలోని వసతి గృహాల అధికారులు, వార్డెన్లు, వసతి గృహాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు..



# ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణపై అధికారులతో కలెక్టర్ సమీక్ష



కేసముద్రం, ఫిబ్రవరి 17(నంది పత్రిక):ఫిబ్రవరి 25 నుండి మార్చి 16 వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సజావుగా జరిగే విధంగా అన్ని శాఖల వారు సహకరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ తో కలిసి అన్ని శాఖల వారితో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 18 సెంటర్లలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగునని, మొదటి సంవత్సరం విద్యార్థులు 4158, రెండవ సంవత్సరం విద్యార్థులు 4129, మొత్తం 8287 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. పరీక్షలు జరిగే సమయంలో పోలీస్ బందోబస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ అధికారి, ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ ఉంటారని, విద్యార్థులకు సీసీ కెమెరా నిఘాలో పరీక్షలు నిర్వహించబడునన్నారు. విద్యార్థులు కళాశాల లాగిన్ లో హాల్ టికెట్లను తీసుకొని వచ్చుని, హాల్ టికెట్లపై ప్రిన్సిపల్ సంతకం లేకుండా హాజరు కావచ్చుని తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పోలీస్, విద్యుత్, వైద్య, రెవిన్యూ, పోస్టల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్లో ప్రతినెల మూడో శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ డే

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.



భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 17 నంది పత్రిక జిల్లాలోని విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ డే గా ప్రతి నెలలో మూడవ శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి నాగరాణి తెలిపారు. కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ఉదయము గం.10-00ల నుండి నిర్వహించడం జరుగుతుందని, పశ్చిమగోదావరి జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు ఈ గ్రీవెన్స్ డే కి హాజరై వారి సమస్యల పరిష్కారానికి సద్వినియోగం చేసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు.

## ఓంకారం హుండీ లెక్కింపు



బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 17: మండల పరిధిలో ఉన్న ఓంకార పుణ్యక్షేత్రానికి సంబంధించిన హుండీని మంగళవారం రాత్రి లెక్కించారు. తాత్కాలిక హుండీని తెరచి లెక్కించగా 86 వేల 587 రూపాయల ఆదాయం వచ్చినది. శాశ్వత హుండీలను తెరచి లెక్కించగా ఒక లక్ష 25 వేల ఎనభై ఏడు రూపాయలు ఆదాయము లభించింది. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఫెస్టివల్ ఆఫీసర్ జనార్ధన, దేవస్థానం చైర్మన్ అల్లె చెన్నారెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్, అర్చకులు చక్రపాణి శర్మ, సేవా కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ



కర్నూలు నంది పత్రిక.....విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ అందజేశారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డిని వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల సమస్యలను జీవో నెంబర్ 272 గురించి కూటమి ప్రభుత్వం దృష్టికి అసెంబ్లీ వేదికగా తీసుకెళ్లాలని పాణ్యం ఎమ్మెల్యే చరితమ్మ ని కోరిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ మరియు 37 వ వార్డు ఇన్చార్జి సుతారు రాఘవేంద్ర ,సిద్దయ్య ఆచారి, సోమయ్య ఆచారి, తిమ్మయ్య ఆచారి, శేఖర్ ఆచారి, ప్రవీణ్ ఆచారి, చరణ్ ఆచారి, తదితర విశ్వబ్రాహ్మణ సంఘీయులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## మేకలపై చిరుత దాడి

గుడిబండ మండలంలోని చిగతుర్పి గ్రామంలో లింగప్పకు చెందిన రెండు మేకలు చిరుతదాడిలో మృతిచెందాయి. బాధితుడు లింగప్ప ఇంటివద్ద కట్టేసిన మేకలపై ఆదివారం రాత్రి చిరుత దాడి చేసి చంపింది. దీంతో రూ.20వేలు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. ఫారెస్ట్ అధికారులు గ్రామానికి చేరుకుని మేకల కళేబరాలను పరిశీలించారు. అనంతరం పశు వైద్యాధికారులతో పోస్ట్మార్టం నిర్వహించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# భయపెడుతున్న దోమలు.



వెలుగోడు, జనవరి 19 (నంది పత్రిక):వెలుగోడు పట్టణంలో గత 15 రోజులుగా దోమలు తీవ్రంగా విజృంభిస్తున్నాయి. పొద్దుగూగగానే ప్రజలపై దోమల దాడితో తీవ్ర ఇబ్బందులు పడుకున్నామని వాపోయారు.దోమ కాటుతో ప్రజలు దురదలు, దద్దుర్లతో బాధపడుతూ నానా తంటాలు పడుతున్నారు. దోమల భయంతో ఇళ్ల నుంచి బయటకు రావడానికి కూడా ప్రజలు వెనుకాడుతున్న పరిస్థితి. దోమలను నియంత్రించడంలో పంచాయతీ శాఖ అధికారులు సరైన చర్యలు చేపట్టడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఫాగింగ్ పనులు చేపట్టాలని పట్టణ ప్రజలు అధికారులను కోరుతున్నారు

# జిల్లాలోని గనుల నిర్వహణపై దృష్టి సారించాలి..!!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 17 నంది పత్రిక : జిల్లా ఆర్థిక అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న గనుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మైనింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్రంలోని వివిధ రకాల ఖనిజ వనరుల లభ్యత, గనుల నిర్వహణ సంబందిత అంశాలపై.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సంబందిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్టేట్ లెవెల్ కో ఆర్డినేషన్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జిల్లా అటవీ శాఖ అధికారి వినీత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్.. ప్రస్తుతం జిల్లాలో నిర్వహణలో ఉన్న ప్రధాన ఖనిజ నిక్షేపాలు, గనుల స్థితి గురించి రాష్ట్ర సీఎస్ వారికి వివరించారు. సిఎస్ వీసీ ముగిసిన అనంతరం సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు జిల్లాలో జిల్లాలో ఖనిజ వనరులు, మైన్స్ నిర్వహణ బ్లాకుల్లో జరిగిన, జరుగుతున్న అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో అపారమైన ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని, వాటిని జిల్లా ఆర్థిక వనరుగా సద్వినియోగం చేసుకోవడంలో ప్రత్యేక దృష్టి సారించాల్సిన బాధ్యత మైనింగ్ అధికారులపై ఉందన్నారు. జిల్లాలోని ప్రధాన ఖనిజ వనరు అయిన.. యురేనియం బ్లాక్స్ లోని తుమ్మలపల్లె (1 & 2), కనంపల్లి లతో పాటు ఇనుప ఖనిజం బ్లాక్ లోని మిన్నయ్యగారిపల్లె (జూ) మైన్స్ కు సంబంధించి విస్తరణలో భాగంగా.. రెవెన్యూ మరియు అటవీ భూముల రికార్డుల మధ్య వ్యత్యాసం గురించి మాట్లాడుతూ.. రెవెన్యూ, అటవీ భూమి రికార్డుల ప్రకారం మైన్స్ కేటాయింపు స్థలాలు యొక్క విస్తీర్ణం చట్టబద్ధంగా కొనసాగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ విషయంలో రెవెన్యూ, అటవీ శాఖల సమన్వయం, సహకారంతో ఆవశ్యకమైన భూ రికార్డు ధృవపత్రాల జారీకి చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మైన్స్ డిడి సుబ్రమణ్యం, మైన్స్ విజిలెన్స్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, పరిశ్రమల శాఖ జీఎం చాంద్ బాషా, రాయల్టీ ఇన్స్పెక్టర్ లు ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# క్యాంప్లాన్ పౌడర్ లో పురుగులు

### బినందికొట్కూరు అపోలో ఫార్మసీ లో నాసిరకం కంప్లాన్ పౌడర్ విక్రయాలు



నందికొట్కూరు ఫిబ్రవరి 17 ( నంది పత్రిక )పట్టణం లోని రబ్బాని కాంప్లెక్స్ నందుగల అపోలో ఫార్మసీలో చిన్నపిల్లల పోషకాహార కోసం నందికొట్కూరు పట్టణం అల్లూరు రోడ్డు నివాసి రాఘవేంద్ర అనే వ్యక్తి కాంప్లాన్ పౌడర్ను సోమవారం సాయంత్రం 7 గంటల సమయంలో కొనుగోలు చేయడం జరిగింది. మంగళవారం సాయంత్రం సంబంధిత ప్యాక్ ను ఓపెన్ చేయగా అందులోనుండి పురుగులు రావడం గమనించారు. సంబంధిత ప్యాకును అతని బావ చంద్ర మౌళి తీసుకువెళ్లి అపోలో ఫార్మసీ నందు సిబ్బంది దృష్టికి తీసుకెల్లగా విషయాన్ని ఇష్యూ చేయొద్దని , వేరేది తీసుకెల్లండని నిర్లక్ష్యంగా ఉచిత సలహా ఇచ్చారు. చిన్నపిల్లల ప్రాణాలతో చెలగాట మాడటం తగదని, ఇలాంటివి పునరావృతం కాకుండా తయారీదారుల పైన, డిస్ట్రిబ్యూటర్, రిటైల్ ఔట్లెట్ల పైన తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత బాధితులు కోరుతున్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలిబిరఘురాంమూర్తి , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్న పిల్లల పోషకాహార పౌడర్లో పురుగులు రావడం శోచనీయం. ఇలాంటి నాసిరకం ఉత్పత్తులను ప్రముఖ మెడికల్ రిటైల్ అవుట్ లెట్లో విక్రయించడం దారుణం. పసికందుల ప్రాణాలతో చెలగాటమాడే ఇలాంటి నాసిరక ఉత్పత్తిదారులు, విక్రయిదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.



# జగన్ అక్రమాస్తుల కేసు ఐఎఎస్ శ్రీలక్ష్మికి దక్కని ఊరట

వైసిపి అధినేత వైఎస్.జగన్ అక్రమస్తుల కేసులో ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. జగన్ అక్రమాస్తుల కేసులో తన పేరును తొలగించాలని కోర్టులో దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సమర్థిస్తూ సుప్రీం కోర్టు ఈ పిటిషన్ రిజెక్ట్ చేసింది. ఓబులాపురం గనుల కేసులో నిబంధనలకు అనుగుణంగా వెళ్లానని ఐఎఎస్ శ్రీలక్ష్మి సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. అయితే శ్రీలక్ష్మి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడ్డారని, ఆమె మరిది భారీగా అక్రమాస్తులు సంపాదించారని ధర్మాసనానికి సిబిఐ వెల్లడించింది. ఆమె లంచం కూడా డిమాండ్ చేసినట్టు సాక్ష్యాలు వాంగ్మూలం ఇచ్చారని సుప్రీం ధర్మాసనానికి సిబిఐ అధికారులు తెలిపారు. విచారణ అనంతరం శ్రీలక్ష్మి దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్ను కోర్టు కొట్టివేసింది.

## జిల్లా సమాచార శాఖలో పదోన్నతిపై రెండు పోస్టులు భర్తీ....





భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 17 నంది పత్రిక సహాయ కార్య నిర్వాహక సమాచార ఇంజనీర్ (ఎఇఐఈ), డివిజనల్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (డివిజనల్ పీఆర్వో) పోస్టులను పదోన్నతిపై భర్తీ చేస్తూ సమాచార శాఖ రాష్ట్ర డైరెక్టర్ విశ్వనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. వి.వరప్రసాద్ ఇప్పటికే భీమవరం డిపిఆర్ఓ కార్యాలయంలో సహాయ సమాచార ఇంజనీరింగ్ (ఎఐఈ) గా పనిచేస్తున్నారు. వీరికి ఎఇఐఈ గా పదోన్నతి కల్పిస్తూ భీమవరం డిపిఆర్ఓ కార్యాలయంలోనే పోస్టింగ్ ఇవ్వడం జరిగింది. అలాగే విజయవాడ ప్రెస్ అకాడమీ నందు లైబ్రేరియన్ గా పనిచేస్తున్న వి.శేఖర్ కు డివిజనల్ పీఆర్వో గా పదోన్నతి కల్పిస్తూ భీమవరం డిపిఆర్ఓ కార్యాలయానికి బదిలీ చేయడం జరిగినదని డిపిఆర్ఓ టి.నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా వీరు ఇరువురికి డిపిఆర్ఓ కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# ఆది జాంభవ అరుంధతి సేవాసమితి ఆధ్వర్యంలో చలివేంద్రం విజయవంతం



నంది పత్రిక.. ఫిబ్రవరి 17. కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవస్థానం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా విచ్చేయు భక్తులకొరకు ఆదిజాంబవ అరుంధతి సేవసమితి అధ్యక్షులు మొరుగు ముత్యాలు ఫౌండర్ జనరల్ సెక్రెటరీ బక్కని నర్సింగ్ రావు గారి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ మరియు మంచి నీటీ (చలివేంద్రం) పంపిణీ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు అలాగే అధ్యక్షులు ఫౌండర్ సెక్రటరీ గార్లు మాట్లాడుతూ అతితొందరలో పూర్తిస్తాయిలో అన్నదానం, మజ్జిగ లాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులకు సేవచేయడానికి ముందువరుసలో ఉంటామని తెలియజేసారు ఈసేవా కార్యక్రమాన్ని ముందుండి నడిపిన కొమ్ముసుదర్శన్ తుడుం శ్రీనివాస్ బక్కని కుమార్ మాజీ ఎంపీపీ రామారం సుజాత బుడిగే జగన్ మంకి రాజు కంచెమిది సంతోష్ చొక్కాపురం శ్రీరాములు చినింగిని మల్లేష్ మంచాల రాజలింగం రామారం రమేష్, చినింగిని మల్లేష్, తుడుం యాదగిరి సైదులు మహారాజ్ కొమ్ము రవి బండారి నర్సింగ్ రావ్ గుడ్డేల రాము మళగల్ల శివ కుమార్ బి. మధు బోడ వెంకటేష్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు అలాగే మీడియా ప్రతినిధులకు సీనియర్ నాయకులకు పేరు పేరునా ధన్యవాదములు తెలియజేసారు.

## ఎడెల్లి కృష్ణ కుటుంబానికి బియ్యం అందజేత.



కేసముద్రం, ఫిబ్రవరి 17(నంది పత్రిక):కల్వల గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన ఎడెల్లి కృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వారి కుటుంబాన్ని పరామర్శించి కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి సహకారంతో గ్రామ సర్పంచ్ ఏర్పుల సుజాత రామచంద్ర కృష్ణ కుటుంబానికి 75 కేజీల బియ్యాన్ని మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డు బిక్షం, కందిపాటి శ్యామ్, దాసరి వీరస్వామి, జల్లె లచ్చయ్య, చుక్క ప్రభాకర్, జల్లే హరీష్, మూరగుండ్ల ఉపేందర్, కందిపాటి ఉపేందర్, మూరగుండ్ల ఎల్లయ్య, చిదురాల శ్రీను, కందిపాటి విజేందర్, బొడ్డు ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాట్రపల్లిలో బాధిత కుటుంబాలకు చిలువేరు పరామర్శ.

### ఇరు కుటుంబాలకు నగదుతో పాటు 1 క్వింటా బియ్యం అందజేత సమ్మిగౌడ్ సేవలు పట్ల అభినందనలు తెలిపిన గ్రామస్తులు.





కేసముద్రం, ఫిబ్రవరి 17(నంది పత్రిక):కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన యూత్ సభ్యులు జినుకల శ్రవణ్ తాత జినుకుల సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. అదే గ్రామానికి చెందిన నడిగడ్డ వెంకటయ్య గుండెపోటుతో మరణించగా ఇరు కుటుంబాలను మంగళవారం గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం జినుకుల సోమయ్య కుటుంబానికి రూ.25 వందలు ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యం, వెంకటయ్య కుటుంబానికి రూ.2వేల ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు దస్రు నాయక్ మాట్లాడుతూ గ్రామంలో ఏ కుటుంబం ఆపదలో ఉన్న విషయం తెలియజేయగానే వెంటనే స్పందించి వారికి ఆర్థిక సహాయం చేస్తూ అండగా నిలుస్తున్నందుకు సమ్మయ్య గౌడ్ కి కాట్రపల్లి గ్రామం తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి వ్యక్తి ప్రజలకు అందుబాటులో ఉండి తాను చేస్తున్న సేవలు మరువలేనివని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎదరబోయిన సూరయ్య, కొండపల్లి రాకేష్ రెడ్డి, యాకాంబరం, పుట్ట ప్రభాకర్ గౌడ్, చీకటి ప్రశాంత్ గౌడ్, మహేష్, సురేష్, రాజేష్, శ్రావణ్, వెంకన్న, యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రత్యూష కేసులో సిద్దార్థరెడ్డికి చుక్కెదురు

సినీ నటి ప్రత్యూష మృతి కేసులో నిందితుడు సిద్దార్థ రెడ్డికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. నాలుగు వారాల్లో పోలీసుల ఎదుట లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు విధించిన రెండేళ్ల శిక్షను సుప్రీం ధర్మాసనం సమర్థించింది. పోస్టుమార్టంను అన్ ప్రొఫెషనల్గా నిర్వహించారని ఉన్నతన్యాయస్థానం వ్యాఖ్యానించింది. కాగా, 2002 ఫిబ్రవరి 23న నటి ప్రత్యూష, ఆమె ప్రియుడు సిద్దార్థ రెడ్డి కలిసి పురుగుల మందు కలిపిన కూల్ డ్రింక్ తాగడం తీవ్ర కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ప్రత్యూష మరుసటి రోజు మరణించగా.. సిద్దార్థ రెడ్డి చికిత్స తర్వాత కోలుకున్నాడు. ఇది ఆత్మహత్యాయత్నమా లేక ఆత్మహత్యకు ప్రేరేపించడమా అనే దానిపై వివాదం చెలరేగింది. ఇది హత్యే అని ప్రత్యూష తల్లి సరోజినీ దేవి ఆరోపించారు. సీబీఐ దర్యాప్తు తర్వాత సిద్దార్థ రెడ్డిపై సెక్షన్ 306 కింద కేసు నమోదు అయ్యింది.

# కుటుంబ సమగ్ర సమాచార సర్వే త్వరగా పూర్తి చేయండి.



## పన్నుల వసూళ్లను వేగవంతం చేయండి.

## కమిషనర్ ఎన్. మౌర్య.

**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 16 నంది పత్రిక** ప్రభుత్వం నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర సమాచార సర్వేని త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలో కుటుంబ సమగ్ర సమాచార సర్వే, పన్నుల వసూళ్లు, ఎల్.ఆర్.ఎస్., బిపిఎస్ దరఖాస్తుల పరిష్కారం, నక్ష(రీసర్వే), పారిశుద్ధ్యం, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై అన్ని విభాగాల అధికారులు, ఆన్లైన్ ద్వారా స్వర్ణ వార్డు కార్యదర్శులతో మంగళవారం కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర సమాచార సర్వేను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి కుటుంబంలోని వారి యొక్క ఆర్థిక, సామాజిక, విద్య తదితర స్థితిగతులను సమగ్రంగా తెలుసుకోవాలని తెలిపారు. నక్ష (రీసర్వే) పనులను గడువు లోపు పూర్తి చేసేలా అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుని పూర్తి చేయాలని తెలిపారు. నగరంలో ఆస్తి పన్ను, నీటి పన్ను తదితర పన్నులను త్వరగా వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. బి.పిఎస్, ఎల్.ఆర్.ఎస్., దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని తెలిపారు. ఈ దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన వినతులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వర్ణ వార్డు కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సూచించారు. కాలువల్లో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించి, పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని తెలిపారు. నగరంలో ఎక్కడా చెత్త కుప్పలు లేకుండా తొలగించాలని పారిశుధ్య విభాగం అధికారులను ఆదేశించారు. కుటుంబ సమగ్ర సమాచార సర్వేకి వచ్చే మా స్వర్ణ వార్డు కార్యదర్శులకు సమాచారం అందించి సహకరించాలని, పన్నులు సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ ప్రజలను కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఫైర్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, సర్వేయర్ కోటేశ్వరరావు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు,ఏసీపి లు, తదితరులు పాల్గొన్నారు.



# హత్యకేసులో ముగ్గురు ముద్దాయిలు అరెస్ట్

## డీఎస్పీకే ప్రమోద్



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 17, నంది పత్రిక** ఆళ్లగడ్డ నియోజకవర్గం సిరివెళ్ళ మండలం వనికెందిన్నే గ్రామంలో చిటికెల వెంకటేశ్వర్లు హత్యకేసులో ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి ముప్పై వేలు నగదును స్వాధీనం చేసుకొని, వారిని రిమాండ్ కు పంపినట్లు ఆళ్లగడ్డ డి ఎస్ పి ప్రమోద్ తెలిపారు. మంగళవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ముద్దాయిలను కనబరిచి ఆయన మాట్లాడుతూ వణికెందిన్నె గ్రామానికి చెందిన చిటికెల దస్తగిరి(50) చిటికెల పెద్ద పక్కిరయ్య (56) చిటికెల రాముడు(44)లు తమ చిన్నాన్న అయిన మృతుడు చిటికెల వెంకటేశ్వర్లు ఆస్తి తమకు దక్కదేమో అనే ఉద్దేశంతో రాత్రి సమయంలో మద్యం సేవించి చిటికెల వెంకటేశ్వర్లును రోకలి బండతో కొట్టి హత్య చేశారు. ఈ నెల13వ తేదీ శుక్రవారం తెల్లవారు జామున గుర్తుతెలియని వ్యక్తులు వెంకటేశ్వర్లును హత్యచేసినట్లు ఆ గ్రామ విఆర్ఓ పిర్యాదు మేరకు సిరివెళ్ళ పోలీస్ స్టేషన్లో కేసునమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో భాగంగా శిరివెళ్ల సి ఐ రాము ఫింగర్ ప్రింట్స్, డాగ్ స్కాడ్ సిబ్బందిని పిలిపించి వారి ద్వారా నేరస్థలంలో ఆధారాలు సేకరించి, సాంకేతిక ఆధారాల సహాయంతో ముద్దాయిలను పట్టుకోవడానికి పోలీస్ సిబ్బందినీ రెండు బృందాలుగా ఏర్పాటుచేసి విచారణ చేపట్టారు. అందుకు ముద్దాయిలు భయపడి 17వ తేదీ మంగళవారం గోవిందపల్లి విఆర్ఓ ద్వారా ముగ్గురు ముద్దాయిలు శిరివెళ్ల సి ఐ రాము వద్ద లొంగిపోవడం జరిగిందన్నారు. ముద్దాయిలు ముగ్గురు స్వంత అన్నదమ్ములు మృతుడు చిటికెల వెంకటేశ్వర్లు వీరికి చిన్నాన్న వరుస అవుతాడనీ తెలిపారు. హత్య కేసును అనతికాలంలోనే ఛేదించిన సి ఐ రాము, హెడ్ కానిస్టేబుల్ నాగేంద్ర, సిబ్బందిని ఆయన అభినందించారు.

# శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో యుక్తి ఇన్నోవేషన్ డ్రైవ్





**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 17 . (నంది పత్రిక ):**నంద్యాలలోని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్) విభాగం, "నిపుణుల మార్గదర్శకత్వం ద్వారా యుక్తి కోసం ఆలోచనలను మార్గదర్శకత్వం" అనే థీమ్తో ఇన్నోవేషన్ షోకేస్ 2026ను నిర్వహించింది, యుక్తి 2.0 ఇన్నోవేషన్ రిపోజిటరీలో చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడంతో పాటు విద్యార్థులలో ఆవిష్కరణ, సృజనాత్మకత మరియు నిర్మాణాత్మక ఆలోచనల అభివృద్ధిని ప్రోత్సహించడం ఈ కార్యక్రమంలో ప్రధాన లక్ష్యం; ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలలోని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు, ముఖ్యంగా, మొత్తం 240 మంది సభ్యులు యుక్తి పోర్టల్‌లో విజయవంతంగా నమోదు చేసుకున్నారు, ఇది సంస్థ యొక్క ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో మరియు పరిశోధన, అభివృద్ధి మరియు వ్యవస్థాపక కార్యకలాపాలపై విద్యార్థుల పెరుగుతున్న ఆసక్తిని ప్రదర్శించడంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది; అధ్యక్షుడు డాక్టర్ జి. సౌమ్య ప్రారంభోపన్యాసంతో కార్యక్రమం ప్రారంభమైంది, సమకాలీన సామాజిక మరియు సాంకేతిక సవాళ్లను ఎదుర్కోవడానికి విద్యార్థులలో వినూత్న ఆలోచన, పరిశోధన ధోరణి మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. తరువాత ఆమె విద్యార్థులు యుక్తి వంటి వేదికలను ఉపయోగించి జాతీయ స్థాయిలో తమ ఆలోచనలను ప్రదర్శించాలని, వారి విద్యా జ్ఞానాన్ని ఆచరణాత్మక పరిష్కారాలుగా మార్చుకోవాలని ప్రోత్సహించారు; స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ యొక్క స్పోక్ చేసిన అంతర్దృష్టి ప్రసంగంతో సెషన్ మరింత ఊపందుకుంది. షర్మిల, జాతీయ ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొనడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు, ఆలోచన సమర్పణలో ఉన్న విధానాలను వివరించారు, యుక్తి రిపోజిటరీకి తోడ్పడటం వల్ల కలిగే ప్రయోజనాలను హైలైట్ చేశారు మరియు పోటీ వేదికలలో తమ వినూత్న భావనలను నమ్మకంగా ప్రదర్శించడానికి విద్యార్థులను ప్రేరేపించారు.ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, పి. లావణ్య, యుక్తి పోర్టల్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ, డాక్యుమెంటేషన్ అవసరాలు, మూల్యాంకన ప్రమాణాలు మరియు ఆలోచనలను మెరుగుపరచడం మరియు అప్‌లోడ్ చేయడంలో ఉన్న క్రమబద్ధమైన దశల గురించి వివరణాత్మక మార్గదర్శకత్వాన్ని అందించారు, విద్యార్థులు ఆలోచన సమర్పణ యొక్క సాంకేతిక మరియు విధానపరమైన అంశాలను స్పష్టంగా అర్థం చేసుకున్నారని నిర్ధారించుకున్నారు. వివిధ విభాగాల నుండి వచ్చిన అన్ని అధ్యాపక రాయబారులు మార్గదర్శకత్వంలో చురుకైన పాత్ర పోషించారు. ప్రదర్శనలో భాగంగా, విద్యార్థులు తమ నూతన భావనలను చురుకుగా ప్రదర్శించారు. ఉద్భవిస్తున్న సాంకేతికతలు, స్థిరమైన అభివృద్ధి, సామాజిక ఆవిష్కరణలు, డిజిటల్ పరిష్కారాలు, పర్యావరణ పరిరక్షణ మరియు కమ్యూనిటీ-ఆధారిత సమస్య పరిష్కార విధానాలు వంటి విభిన్న డొమైన్‌లను కవర్ చేస్తూ, ప్రతి ప్రజెంటేషన్‌ను అధ్యాపక సభ్యులు మరియు మార్గదర్శకులు జాగ్రత్తగా సమీక్షించారు. వారు నిర్మాణాత్మక అభిప్రాయం, మెరుగుదల కోసం సూచనలు మరియు సాంకేతిక ఇన్‌పుట్‌లను అందించారు. స్పష్టత, సాధ్యాసాధ్యాలను మెరుగుపరచడానికి, సెషన్ యొక్క ఇంటరాక్టివ్ స్వభావం విద్యార్థులను అర్థవంతమైన చర్చలలో పాల్గొనడానికి, వారి ప్రాజెక్ట్ లక్ష్యాలను మెరుగుపరచడానికి, నిపుణుల సూచనలను పొందుపరచడానికి మరియు సమర్పణకు ముందు వారి ప్రతిపాదనలను బలోపేతం చేయడానికి ప్రోత్సహించింది. ఫలితంగా ఉత్పాదక ఆలోచనల మార్పిడి మరియు సహకార అభ్యాసం జరిగింది. ప్రజెంటేషన్లు మరియు మార్గదర్శక సెషన్‌ల తర్వాత, కొన్ని వినూత్న ఆలోచనలు మరింత సమీక్ష మరియు మూల్యాంకనం కోసం యుక్తి పోర్టల్‌కు విజయవంతంగా అప్‌లోడ్ చేయబడ్డాయి, ఇది ఈవెంట్ యొక్క ఆచరణాత్మక ఫలితాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమం యుక్తి ఇన్నోవేషన్ రిపోజిటరీ గురించి అవగాహన పెంచడమే కాకుండా విద్యార్థులలో ఆవిష్కరణ, జట్టుకృషి, పరిశోధన ధోరణి మరియు వ్యవస్థాపక మనస్తత్వం యొక్క సంస్కృతిని కూడా పెంపొందించింది. ఇన్నోవేషన్ షోకేస్ 2026 అనేది క్యాంపస్‌లోని ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేసిన, సాంప్రదాయ విద్యావేత్తలకు మించి ఆలోచించమని విద్యార్థులను ప్రోత్సహించిన, ఆలోచనల ధ్రువీకరణ మరియు అభివృద్ధికి నిపుణుల మార్గదర్శకత్వాన్ని అందించిన మరియు అర్థవంతమైన పరిశోధన, ఆవిష్కరణ మరియు సామాజిక సహకారం వైపు విద్యార్థులను మార్గనిర్దేశం చేయడంలో సంస్థ యొక్క ఇన్నోవేషన్ కౌన్సిల్ పాత్రను బలోపేతం చేసిన స్ఫూర్తిదాయకమైన మరియు ప్రభావవంతమైన చొరవ అని నిరూపించబడింది.



# ఇంచర్ల గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17( నంది పత్రిక )** ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు కలిసి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేసీఆర్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ చేసిన త్యాగాలు, నాయకత్వం చిరస్మరణీయమని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఆయన పాత్ర విశిష్టమని కొనియాడారు. తెలంగాణ కోసం పోరాడి సాధించిన మహా నేత ఎల్లకాలం ఆయురారోగ్యాలతో ఉండి మరెన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందిపాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు, సంక్షేమ పథకాలకు మారుపేరు కేసీఆర్ అని రైతుబంధు మిషన్ భగీరథ మిషన్ కాకతీయ కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ ఆసరా పెన్షన్ లు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రారంభించారు అని వారు అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూప్రజా సేవ చేయాలని కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కర్కా సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పూజరి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ సోనివేని కుమార్ స్వామి, మాజీ వార్డు మెంబర్ శానబోయిన రాంబాబు, బరిగల పల్లి గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన వీరబోయిన రాజేందర్, రమేష్ రెడ్డి , చిక్కుల దేవేందర్, నాగేందర్, పొడిశెట్టి రవీందర్ మాజీ వార్డ్ నెంబర్, బాలేని దేవేందర్, గుల్ల జగన్ ముదిరాజ్, బి ఆర్ ఎస్ కార్యకర్తలు నాయకులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు

# ములుగు జిల్లా వ్యాప్తంగా గుప్పు మంటున్న గుడుంబా

### కమిషన్ ల దందకు అలవాటు పడిన ఎక్సైజ్ అధికారులు

### ఎక్సైజ్ అధికారులు నిద్రమత్తు వీడి గ్రామాలలో మత్తును తరిమేయండి

### గుడుంబా స్థావరాలపై దాడి చేసి యువకుల ఆరోగ్యాన్ని కాపాడండి





**ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17( నంది పత్రిక )** ములుగు జిల్లా పరిధిలోని అనేక గ్రామాలలో అక్రమ మద్యం (గుడుంబా) తయారీ మరియు విక్రయం బహిరంగంగా జరుగుతున్నప్పటికీ, సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో గుడుంబా తయారీ కేంద్రాలు రోజు రోజుకీ పెరుగుతూ ఉండటం వల్ల ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోంది. ముఖ్యంగా యువత గుడుంబాకు బానిసలవుతూ కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోతున్నాయి. పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, అధికారులు కేవలం చూపు చర్యలకే పరిమితమవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గుడుంబా తయారీకి ఉపయోగిస్తున్న రసాయనాల వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. గతంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో గుడుంబా కారణంగా విషప్రయోగ ఘటనలు చోటుచేసుకున్నాయి. అయినప్పటికీ, ములుగు జిల్లాలో పరిస్థితి అదుపులోకి రాకపోవడం బాధాకరం. ప్రభుత్వం తక్షణమే స్పందించి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక దళాలను ఏర్పాటు చేసి గుడుంబా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై కూడా విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లా ప్రజల ఆరోగ్యం మరియు భవిష్యత్తు దృష్ట్యా అక్రమ మద్యం నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు అవసరమని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నారు.

# రుద్రవరంలో 2 వ రోజు పూజలు అందుకుంటున్న అహోబిలేశుడు.



**రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి (17 నంది పత్రిక):** రుద్రవరం మండల కేంద్రంలో అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పారువేట ఉత్సవాలు రెండో రోజైన మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవంలో భాగంగా సుందరంగా ముస్తాబు చేసిన తెరుపులపై ఆసీనుడైన స్వామి వారు సత్యనారాయణ స్వామి దేవస్థానం, బొరుగుల పేట, శివాలయం వీధి, మరియు మెయిన్ బజార్ గుండా ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామ పురవీధుల్లో స్వామి వారికి భక్తులు మంగళ హారతులు పట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించడంతో రుద్రవరంలో ఆధ్యాత్మిక పండగ వాతావరణం నెలకొంది. భక్తుల గోవింద నామస్మరణతో వీధులన్నీ మారుమోగగా, ఇదే సందర్భంలో సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమంఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు 'పీఎం రాహత్' పథకం మహా వరం బద్వేల్ ఏ ఎం సి చైర్మన్ సుప్రజ



**బద్వేల్ ఫిబ్రవరి 17 (నంది పత్రిక ):**రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకునేందుకు గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి ప్రభుత్వం 'పీఎం రాహత్' పథకం ద్వారా కీలక ముందడుగు వేసింది. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి ఉచితంగా అత్యవసర వైద్యసేవలు అందించి ప్రాణాలను కాపాడే ఉద్దేశంతో ఈ మానవతా నిర్ణయం తీసుకున్నట్లు బద్వేల్ ఏ ఎం సి చైర్మన్ సుప్రజ తెలిపారు.ఈ పథకం ద్వారా ప్రమాద బాధితులకు తక్షణ సహాయం అందడంతో పాటు, ఆర్థిక భారం లేకుండా మెరుగైన చికిత్స పొందే అవకాశం కలుగుతుందన్నారు.

**పథకం ముఖ్య ప్రయోజనాలు:**

ప్రమాదం జరిగిన వెంటనే సువర్ణ గంటలో (గోల్డెన్ అవర్) అత్యవసర చికిత్స అందజేత

ఏ రకమైన రోడ్డు ప్రమాదమైనా రూ. 1.50 లక్షల వరకు ఉచిత చికిత్స

ప్రమాదం జరిగిన రోజు నుంచి ఏడు రోజుల వరకు ఉచిత వైద్యం

112కు ఫోన్ చేస్తే ప్రమాదస్థలానికి అంబులెన్స్ సౌకర్యం ఈ పథకం ద్వారా ప్రతి రోడ్డు ప్రమాద బాధితుడికి తక్షణమే ప్రాణరక్షణ చికిత్స అందడం దేశవ్యాప్తంగా అమలవుతున్న ఒక మానవతా చర్యగా నిలుస్తుందని సుప్రజ పేర్కొన్నారు.

# షోడశ గుణాభిరాముడు శ్రీరాముడు

## డాక్టర్ దోనేపూడి నరేశ్ బాబు

## జూలేపల్లిలో ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాలు

**గోస్పాడు. ఫిబ్రవరి 17 . (నంది పత్రిక ):**శ్రీరాముడు మర్యాద పురుషోత్తముడని, సకల గుణాభిరాముడైన శ్రీరాముడి నుండి ఈనాటి సమాజం నేర్చుకోవలసిన ఎన్నో విషయాలు ఉన్నాయని, రామాయణంలో శ్రీరాముడు 16 గుణాలతో శోభిల్లుతున్న లోకోత్తరమైన నాయకుడి చరిత్రను ఈనాటి సమాజం అధ్యయనం చేయవలసిన అవసరం ఎంతో ఉన్నదని తెలుగు పండితులు డాక్టర్ దోనెపూడి నరేశ్ బాబు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గోస్పాడు మండలం, జూలేపల్లి గ్రామంలోని శ్రీ సాయిబాబా మందిరం నందు ధార్మిక కార్యక్రమాలలో భాగంగా మొదటి రోజు శ్రీమద్రామాయణంలోని లోకోత్తర నాయకుడైన శ్రీరామచంద్రుడి యొక్క చరిత్రను భక్తులకు వివరించారు. ధార్మిక వ్యాప్తి కోసం తిరుమల తిరుపతి దేవస్థానములు ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ఉందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నున్న సుబ్బరాయుడు, కె కృష్ణమూర్తి, రెడ్డి మధు, అడపా వెంకటసుబ్బయ్య, కె శివ, మంజుల రాముడుతోపాటు స్థానిక భక్త సమాజాల సభ్యులు పాల్గొన్నారు.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com